


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:60:- మంగళవారం 14 అక్టోబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు16:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణ : గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్



## అమరావతి అభివృద్ధి ఆరంభం

- రైతుల ఇబ్బందులు పోగొట్టి రెట్టింపు గౌరవం వచ్చేలా చేస్తాం
- రాజధాని ఏర్పాటుకు దారి చూపింది అమరావతి రైతులే
- రైతు సమస్యల పరిష్కారబాధ్యతను పెమ్మసాని, నారాయణ, శ్రావణ్ కుమార్‌లకు అప్పజెప్పిన ముఖ్యమంత్రి

అమరావతి, **(మనసులో మాట), అక్టోబర్13:** రాజధాని అభివృద్ధి యాత్ర ఆరంభమైందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జీం7 విధానంలో నిర్మించిన సీఆర్డీఏ భవనాన్ని సోమవారం ఉదయం 9.55 గంటలకు సీఎం చంద్రబాబు రాజధానికి భూములు ఇచ్చిన రైతులతో కలిసి ప్రారంభించారు. సీఆర్డీయే, ఏడీసీఎల్‌తో పాటు మున్సిపల్ శాఖకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే చోట నుంచి కార్యకలాపాలు నిర్వహించేలా ప్రభుత్వం భవన నిర్మాణాలు చేపట్టింది. ఈ కార్యాలయంలో ప్రారంభం అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. రాజధాని ఎక్కడ పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారు. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టింది. రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని అమరావతిలో ఏర్పాటు



చేశాం. రాజధాని నిర్మాణానికి భూమి కావాలి... ప్రణాళికలకు అనుగుణంగా రాజధాని నిర్మించగలరా అని అనుమానపడ్డారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించాం. భూమి కోసం ఎదురుచూస్తున్న సమయంలో అమరావతి రైతులు నాకు దారి చూపారు. రాజధాని నిర్మాణానికి భూ సమీకరణ అనే కొత్త విధానాన్ని

మిగతా 2

## యుద్ధం ముగిసింది

- కాల్పుల విరమణ ఒప్పందం విషయంలో విజయం సాధించామన్న ట్రంప్
- థ్యాంక్యూ వెరీమచ్ బీబీ, గొప్ప పని చేశావంటూ నెతన్యాహుకు ప్రశంస
- అమెరికాలో ఉన్న స్వర్ణయుగం



గాజా**(మనసులో మాట), అక్టోబర్13:** శాంతి ఒప్పందంలో భాగంగా తమ వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయిల్ పౌరులందరినీ హమాస్ సోమవారం రెడ్‌క్రాస్‌కు అప్పగిం చింది. వారంతా ఇజ్రాయిల్ చేరుకు న్నారు. హమాస్ వద్ద ఇక బందీలె వ్వరూ లేరని ఇజ్రాయిల్ రక్షణ దళం (ఐడీఎఫ్) కూడా ధృవీకరించింది. బందీలందరూ బాగానే ఉన్నారని రెడ్‌క్రాస్ తెలిపింది. బందీల విడుదలకు సంబంధించిన చిత్రాలను ఇజ్రాయిల్ రక్షణ దళం విడుదల చేసింది. హమాస్ తొలి విడతగా ఏడుగురిని, రెండో విడతగా 13 మందిని%ౌ%మొత్తం 20 మంది బందీలను విడిచిపెట్టింది. హమాస్ వద్ద 48 మంది ఇజ్రాయిల్ పౌరులు బందీలుగా ఉండగా, వారిలో 28 మంది ఇప్పటికే మరణించారు. శాంతి ప్రణాళికలో భాగంగా వారి మృతదేహాలను కూడా

మిగతా 2

## ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

ఆవిష్కరణల ఆధారిత ఆర్థిక వృద్ధిపై పరిశోధనలకు పురస్కారం



న్యూఢిలీ**(మనసులో మాట), అక్టోబర్13:** 'ఆవిష్కరణల ఆధారిత ఆర్థిక వృద్ధిపై' పరిశోధ్‌నలకు గానూ ఈ ఏడాది ముగ్గురు ఆర్థిక వేత్తలు జోయల్ మోకిర్, ఫిలిప్ అగియన్, పీటర్ హెూవిట్‌లకు ఆర్థిక శాస్త్రంలో నోబెల్ పురస్కారం లభిం చింది. వీరిలో

మిగతా 2

## వైద్య కళాశాలలతో హాస్టళ్ల అనుసంధానం



- విద్యార్థులు, ఉద్యోగులు, సిబ్బందికి వర్తింపు
- అత్యవసర ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా 60 కోట్లు కేటాయింపు
- వైద్య సేవలు, తనిఖీలకు ప్రత్యేక యాప్‌లు సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, **(మనసులో మాట), అక్టోబర్13:** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది ముఖ గుర్తింపునకు ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ గృహాలు, విద్యా సంస్థ లపై సోమవారం ఐసీసీసీలో రేవంత్ రెడ్డి సోమవారం

మిగతా 2

## సిఐఐ సమ్మిట్‌కు రండి



ప్రధాని మోడీకి
సిఎం చంద్రబాబు ఆహ్వానం

**న్యూఢిల్లీ (మనసులో మాట), అక్టోబర్13:** విశాఖపట్నంలో జరిగే సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు రావాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు. సోమవారం నాడిక్కడ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సిఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఇరువురి మధ్య దాదాపు 40 నిమిషాల పాటు జరిగిన భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులతో పాటు రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. అలాగే రాష్ట్రంలోని కూటమి

మిగతా 2

## సుప్రీంకోర్టులో రాహుల్‌కు షాక్..

పిల్ విచారణకు నిరాకరణ



2

## మొదటి రోజు 10 నామినేషన్లు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ప్రారంభమైన నామినేషన్లు
21 వరకు నామినేషన్లు
ట్రిపుల్ ఆర్ రైతుల వందలాది నామినేషన్లు?




2

## 2030 నాటికి 50 పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధి

పర్యాకట శాఖ మంత్రి కందుల దుర్గేష్
పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల కల్పన కోసం
ఉదయ్ పూర్ లో రెండు రోజుల పాటు జరుగనున్న సమావేశాలు

**అమరావతి,(మనసులో మాట), అక్టోబర్13:** దేశంలో పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ 2025-26 ప్రకటనల అమలుపై రాష్ట్ర విజన్‌ను సమర్పించేందుకు అక్టోబర్ 14, 15 తేదీల్లో రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్‌లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన జరుగనున్న జాతీయ మిషన్ లో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, ఎండీ ఆమ్రపాలి కాట పాల్గొననున్నారు. దేశంలో ప్రపంచ వ్యాప్తంగా పోటీపడగల 50 పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధి, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల కల్పన కోసం ఉద్దేశించిన జాతీయ మిషన్ పై చర్చించేందుకు ఏపీ ప్రభుత్వం తరపున ప్రతినిధిగా మంత్రి కందుల దుర్గేష్ బృందం హాజరుకానుంది. ఈ సందర్భంగా జాతీయ మిషన్ క్రింద ఆంధ్రప్రదేశ్ తరపున పర్యాటక ప్రతిపాదనలను మంత్రి దుర్గేష్ వివరించనున్నారు. ఈ చారిత్రాత్మక

మిగతా 2





## రాష్ట్రంలో పలు జిల్లాలకు భారీ వర్ష సూచన

విశాఖపట్నం,**(మనసులో మాట), అక్టోబర్13:** నైరుతి రుతుపవనాలు రాబోయే రెండు లేదా మూడు రోజుల్లో మహారాష్ట్ర, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఈశాన్య రాష్ట్రాల నుంచి పూర్తిగా వెనుదిరిగేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు భారత వాతావరణ విభాగం తెలిపింది. కొన్నేళ్ల మాదిరిగా రాష్ట్రం నుంచి నైరుతి నిష్క్రమణ, ఈశాన్య

మిగతా 2

DR.K. ATCHUTA RAO
MANAGING DIRECTOR

KANCHARLA MEDIA GROUP
BEYOND MEDIA, INTO HEARTS

సంబంధిత ఉద్యోగాలు

- మార్కెటింగ్ టీమ్ లీడర్స్
- మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్
- జిల్లా బ్యూరోలు
- స్టాఫ్ రిపోర్టర్లు
- స్ట్రింగర్స్/రూరల్ రిపోర్టర్స్
- సర్క్యులేషన్ ఇంచార్జ్ లు
- డిటిపి ఆపరేటర్స్
- సబ్ ఎడిటర్స్
- డెస్క్ ఇంచార్జ్ లు
- యాడ్ డిజైనర్స్
- కంటెంట్ రైటర్స్
- యాంకర్స్/ న్యూస్ ప్రెజెంటర్స్
- ప్రోగ్రామ్ మేనేజర్ లు
- వీడియో ఎడిటర్స్
- వీడియో గ్రాఫర్స్
- అకౌంటెంట్
- రిసెప్షనిస్ట్
- ఆఫీసు బాయ్స్

విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాలకు, ఆ జిల్లాలలోని మండలాలకు

- అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత - కొత్తవారికి అవకాశం
- స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును
- జీతం : రూ.10, 000/- నుండి 40, 000/- లు వరకు ( టిఏ & డిఏ లు అదనం)
- ప్రతీ ఏటా జీతం పెరుగుదల..
- ప్రతీ ఒక్కరికీ ప్రమాద బీమా మరియు ఆరోగ్య బీమా సౌకర్యం

Head Office : Plot No. 149/12, Ushodaya Junction, Beside Ushodaya Function Hall, Visakhapatnam - 530 017
Marketing Office : Leela Sundarayya Nagar, TIC Point , Land Mark: Hindi College, Sector - 3, Arilova Main Road, Visakhapatnam -530040 Contact : 8125715809 / 0891-4540746
Branches : HYDERABAD, VIJAYAWADA, TIRUPATHI
Email : marketing.kancharlamedia@gmail.com / admin@kancharlatv.com

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# యుద్ధం ముగిసింది

**మొదటి పేజీ తరువాయి**

హమాస్ అప్పగిస్తుంది. ఖతార్, ఈజిప్ట్, టర్కీ దేశాల మధ్యవర్తిత్వంతో హమాస్, ఇజ్రాయిల్ మధ్య గత వారం శాంతి ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ఒప్పందంలో భాగంగా ఇజ్రాయిల్ కూడా విడతల వారీగా తన వద్ద నిర్బంధంలో ఉన్న రెండు వేల మంది పాలస్తీనియన్లను విడుదల చేస్తోంది. బస్సుల్లో రమల్లా చేరుకున్న వారికి కుటుంబ సభ్యులు భావోద్వేగంతో స్వాగతం పలికారు.

ఖైదీల బంధువులను చెదరగొట్టిన ఇజ్రాయిల్ సైన్యం

ఖైదీల విడుదల కోసం ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లోని ఓఫర్ జైలు సమీపంలో ఎదురు చూస్తున్న పాలస్తీనా బంధువులు, పాత్రికేయులపై ఇజ్రాయిల్ దళాలు భాష్ప వాయుగోళాలు, రబ్బర్ బులెట్లు, పొగ బాంబులు ప్రయో గించి చెదరగొట్టాయని అసోసియేటెడ్ ప్రెస్ తెలిపింది. ఖైదీలకు మద్దతు తెలిపితే అరెస్ట్ తప్పదని అంతకుముందు ఇజ్రాయిల్ సైన్యం హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు వంద మందికి పైగా పాలస్తీనా రాజకీయ ఖైదీలకు ప్రవాస శిక్ష విధించాలని ఇజ్రాయిల్ నిర్ణయించింది. అంటే ఇజ్రాయిల్ అనుమతిస్తే తప్ప వారు పాలస్తీనాకు చేరుకొని తమ బంధువులను కలుసుకునే అవకాశం ఉండదు. వారందరూ ఇకపై ప్రవాస జీవితం గడపాల్సిందే. కాల్పుల విరమణ అమలులోకి వచ్చిన తర్వాత కూడా గాజాలో హమాస్, ఇజ్రాయిల్ దళాల మధ్య ఘర్షణలు జరిగాయి.

**బందీల కుటుంబ సభ్యులతో ట్రంప్, నెతన్యాహూ భేటీ**

ఈజిప్ట్ శాంతి సదస్సుకు వెళుతూ మధ్యలో ఇజ్రాయిల్‌లో సుమారు నాలుగు గంటల పాటు గడిపిన ట్రంప్ ఆ దేశ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూతో కలిసి పార్లమెంటు భవనంలోనే%ఆ% హమాస్ విడుదల చేసిన బందీల కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. బందీల విడుదల అనంతరం ట్రంప్‌కు నెతన్యాహూ బంగారు పావురాన్ని బహుకరించారు. పార్లమెంటులోని నెతన్యాహూ కార్యాలయంలో ఇరువురు నేతలు కొద్ది సేపు భేటీ అయ్యారు. శాంతి స్థాపనకు కట్టుబడి ఉన్నానని ఈ సందర్భంగా నెతన్యాహూ తెలిపారు. ట్రంప్ పర్యటనను పురస్కరించుకొని జెరుసలేం, టెల్ అవీవ్ నగరాలలో అనేక స్వాగత బోర్డులు ఏర్పాటు చేశారు. వాటిలో ట్రంప్‌ను ఒకప్పటి పర్షియన్ రాజు సైరస్‌తో పోల్చారు. గాజా నుంచి బందీల విడుదల, యుద్ధానికి ముగింపు పలకడానికి ట్రంప్ చేసిన కృషికి గుర్తుగా ఆయనకు ఇజ్రాయిల్, ఈజిప్ట్ ప్రభుత్వాలు అత్యున్నత పౌర పురస్కారాలను అందజేశాయి.

**ఇరాన్‌కు ట్రంప్ స్నేహహస్తం**

ఇజ్రాయిల్ పార్లమెంటును ఉద్దేశించి ట్రంప్ ప్రసంగిస్తూ ఇరాన్‌తో స్నేహ సహకారాలకు తాము ఎప్పుడూ సిద్ధమేనని చెప్పారు. ఇజ్రాయిల్ పార్లమెంటులో ట్రంప్‌కు స్టాండింగ్ ఒవేషన్ లభించింది. గాజా శాంతి ఒప్పందం తరహాలో అణ్వస్త్రాలు కలిగిన ఇరాన్‌తో ఒప్పందానికి రాలేమని ఆయన వ్యాఖ్యానించారు. ఇరాన్‌తో అణు ఒప్పందం కుదుర్చుకుంటే మంచిదేనని తెలిపారు. శాంతి ప్రణాళిక గురించి మాట్లాడుతూ ఈ పని చాలా కాలం క్రితమే జరిగి ఉండాల్సిందని అన్నారు. అయితే ఒబామా, ఆ తర్వాత బైడెన్ కారణంగా ఆ పని జరగలేదని నిందించారు. వీరిద్దరికీ ఇజ్రాయిల్ పొడ గిట్టదని ఆరోపించారు. ఇరాన్‌తో ఒమాబా కుదుర్చుకున్న అణు ఒప్పందం మధ్యప్రాచ్యాన్ని అతలాకుతలం చేసిందని మండిపడ్డారు. ఆయుధాల కోసం నెతన్యాహూ తన కు అనేక పర్యాయాలు ఫోన్ చేశారని, వాటితో ఇజ్రా యిల్ బలమైన, శక్తివంతమైన దేశంగా ఎదిగిందని, అదే ఇప్పుడు శాంతి ఒప్పందానికి దారి తీసిందని చెప్పుకొచ్చారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ అసాధ్యాన్ని సుసాధ్యం చేశామని, మన బందీలను ఇంటికి చేర్చామని ఆయన తెలిపారు. ఇది పట్టుదలకు, దౌత్యానికి విజయమని అభివర్ణించారు. గాజా యుద్ధానికి ముగింపు దిశగా బందీల విడుదల ముఖ్యమైన అడుగు అని చెప్పారు. 'ఆకాశం నిర్మలంగా ఉంది. తుపాకులు మూగబోయాయి. పవిత్ర భూమి సంతోషిస్తోంది' అని ట్రంప్ చెప్పారు.

**ట్రంప్‌ను పొగడ్తలతో ముంచెత్తిన నెతన్యాహూ**

హమాస్‌పై ప్రారంభించిన దాడులను నెతన్యాహూ ప్రస్తావిస్తూ 'ఈ విజయాల వెనుక భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. ఈ హీరోల కారణంగానే మన దేశం మనుగడ సాధిస్తుంది. అభివృద్ధి చెందుతుంది. శాంతి నెలకొంటుంది' అని కొనియాడారు. 'మనిద్దరం కలిసి శాంతిని సాధిద్దాం. పలు ఒప్పందాల ద్వారా గతంలోనూ శాంతిని సాధించాం. మరోసారి ఆ పని చేస్తాం' అని ట్రంప్‌ను ఉద్దేశించి అన్నారు. ఇజ్రాయిలీల కుటుంబాల కోసం సమగ్ర బందీల విడుదల ఒప్పందాన్ని కుదిర్చిన ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైన తర్వాత అన్నీ మారిపోయాయని చెప్పారు. దశలవారీగా జరిగిన చర్చల ప్రక్రియలో ప్రతి సందర్భం లోనూ అమెరికా అధ్యక్షుని పాత్ర ఉన్నదని ప్రశంసించారు. అక్టోబర్ ఏడో తేదీని గుర్తుంచుకుంటా మన్నారు. ఇజ్రాయిల్ శక్తి, పట్టుదల శత్రువులకు అర్థమైందని నెతన్యాహూ చెప్పుకొచ్చారు. ట్రంప్‌నకు త్వరలోనే నోబెల్ శాంతి బహుమతి లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచాన్ని ఇంత వేగంగా, నిర్ణయాత్మకంగా కదిలించిన వ్యక్తిని తాను ఎన్నడూ చూడలేదంటూ పొగడ్తలతో ముంచెత్తారు. కాగా, ఇజ్రాయిల్‌లో బంధీలుగా ఉన్న పాలస్తీనియన్‌లను విడుదల చేశారు.

**ఊరట కలిగింది : గుటెరస్**

మాస్ వద్ద బందీలుగా ఉన్న వారందరూ విడుదలై స్వేచ్ఛా వాయువులు పీల్చడం తనకు ఊరట కలిగించిందని ఐరాస సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ చెప్పారు. హమాస్ బందీల మృతదేహాలను కూడా అప్పగించాలని ఆయన సూచించారు. ఇచ్చిన హామీలను గౌరవించాలని అన్ని పక్షాలకూ విజ్ఞప్తి చేశారు. యుద్ధాన్ని ముగించేందుకు, ప్రజల కష్టాలు తొలగించేందుకు జరిగే అన్ని ప్రయత్నాలకూ ఐరాస మద్దతు ఇస్తుందని గుటెరస్ తెలిపారు.

**యుద్ధ శాంతికి ఆఖరి అవకాశం : ఈజిప్టు అధ్యక్షుడి ప్రకటన**

ట్రంప్ ప్రతిపాదనకు యుద్ధ శాంతికి ఇదే ఆఖరి అవకాశమని ఈజిప్టు అధ్యక్షుడు అబ్దేల్ ఫట్టా ఎల్-సిసీ స్పష్టం చేశారు.గాజాపై శాంతి శిఖరాగ్ర సమావేశం సోమవారం ఈజిప్టులోని షర్మ్ ఎల్-షేక్‌లో జరిగింది. 20కి పైగా దేశాల అధ్యక్షులు, అధికారులు తరలివచ్చారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇజ్రాయిల్ నుంచి ఈజిప్టుకు చేరుకున్నారు. . ట్రంప్ దార్శనికత విజయమని చెప్పారు. ట్రంప్‌కు దేశ అత్యున్నత పౌర గౌరవం అయిన ఆర్డర్ ఆఫ్ ది నైల్‌ను కూడా ఈజిప్టు అధ్యక్షుడు ప్రదానం చేశారు. గాజాలో రెండేండ్లకు పైగా ఇజ్రాయిల్-హమాస్ యుద్ధాన్ని ముగించడానికి జరిగిన శిఖరాగ్ర సమావేశంలో ఫోటోలకు పోజులిచ్చారు.

# ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

**మొదటి పేజీ తరువాయి**

జోయల్ మోకిర్‌కు బహుమతిలో సగం మొత్తం చెందుతుంది. సాంకేతిక పురోగతి ద్వారా సుస్థిర వృద్ధిని సాధించేందుకు ముందస్తుగా అవసరమైన వాటిని గుర్తించ డానికి ఆయన కృషి చేశారు. మిగిలిన సగం మొత్తాన్ని అగియన్, హొవిట్ పంచుకుంటారు. సుస్థిరమైన అభివృద్ధి లేదా పురోగతి అనేది సరికొత్త సాధారణ స్థాయికి మారేందుకు గల కారణాలు వెల్లడించడానికి చారిత్రక వనరులను ఒక మార్గంగా మోకిర్ ఉపయోగించారు. ఈ సుస్థిర వృద్ధి వెనుక గల మెకానిజంను అగియన్, పీటర్ హొవిట్ కూడా అధ్యయనం చేశారు. 1992లో వారు సృజనాత్మక విధ్వంసం అని పిలిచే ఒక గణిత నమూనాను రూపొందించారు. ఈ మేరకు వారు ఒక వ్యాసం కూడా రాశారు. ఇక్కడ సృజనాత్మక విధ్వంసం అంటే కొత్తదైన, మెరుగైన ఉత్పత్తి మార్కెట్‌లోకి ప్రవేశిస్తే, కంపెనీలు పాత ఉత్పత్తులను తక్కువ మొత్తాలకు విక్రయించడమని వారు పేర్కొన్నారు. 'సృజనాత్మకమైన విధ్వంసం ద్వారా సుస్థిర వృద్ధి సిద్ధాంతాన్ని రూపొందించినందుకు' గానూ వీరికి ఈ పురస్కారం ఇస్తున్నట్లు నోబెల్ కమిటీ ఒక ప్రకటన విడుదల చేసింది.వీరిలో జోయెల్ మోకిర్ నెదర్లాండ్స్‌లో జన్మించారు. అమెరికాలోని నార్త్ వెస్ట్రన్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా వున్నారు. ఫ్రాన్స్‌లోని ఒక ఉన్నత విద్యా, పరిశోధన సంస్థ అయిన కాలేజ్ డి ఫ్రాన్స్‌లో, పారిస్‌లోని ఐఎన్ఎస్ఇఎడి, యుకెలోని లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్‌లలో ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు. పీటర్ హొవిట్ అమెరికాలోని బ్రౌన్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా ఉన్నారు.

# సిఐఐ సమ్మిట్‌కు రండి

**మొదటి పేజీ తరువాయి**

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానికి సిఎం వివరించారు. ఈ నెల 16న కర్నూలులో తలపెట్టిన సూపర్ జిఎస్‌టి-సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి మోడీని ఆహ్వానించారు. అలాగే నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు రావాలని ఆహ్వానించారు. మోడీని కలుసుకోవడం గౌరవంగా ఉందని, ప్రభుత్వాధినేతగా ప్రజా సేవలో 25 ఏళ్లు గడిచిన సందర్భంగా ఆయనకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున అభినందనలు తెలియజేస్తున్నానని సిఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు మోడీతో భేటీ అనంతరం చంద్రబాబు ఎక్స్‌లో ట్వీట్ చేశారు. పరివర్తన కలిగించే, ప్రజలను కేంద్రీకరించిన తదుపరి తరం జిఎస్‌టి సంస్కరణల వెనుక ఆయన నాయకత్వాన్ని ప్రశంసిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చేపట్టిన చొరవ పట్ల ప్రజల ఉత్సాహాన్ని, ప్రశంసలతో కూడిన కార్యక్రమాన్ని కర్నూలులో నిర్వస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. అలాగే నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సు-2025కు అధ్యక్ష వహించాలని ప్రధాని మోడీని ఆహ్వానించినట్లు తెలిపారు. సిఎం చంద్రబాబు వెంట కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు తదితరులు ఉన్నారు.

నేడు గూగుల్‌తో ఎంఒయు

నేడు గూగుల్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకోనుంది. ఈ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పాల్గననున్నారు. కాగా, చారిత్రాత్మక గూగుల్ ఎఐ హబ్‌కు అవగాహన ఒప్పందం జరగనుంది. చంద్రబాబు బ్రాండింగ్, లోకేష్ కృషితో అతిపెద్ద పెట్టుబడి రాష్ట్రానికి రానుందని, గూగుల్ రాకతో విశాఖపట్నం ఎఐ సిటీగా రూపాంతరం చెందనుందని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. మంత్రి లోకేష్ అమెరికా పర్యటనలోనే సంస్థ ప్రతినిధులతో తొలి చర్చలు జరిగినట్లు తెలిపింది. ఈ ఒప్పందంతో రాష్ట్రానికి భారీ ఆదాయంతోపాటు యువతకు 1.88 లక్షల ఉద్యోగావకాశాలు వస్తాయని తెలిపింది.

# రాష్ట్రంలో పలు జిల్లాలకు భారీ వర్ష సూచన

**మొదటి పేజీ తరువాయి**

రుతుపవనాల ఆగమనం ఏకకాలంలో జరుగుతుందని ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ అంచనా వేస్తోంది. ఈ నెలాఖరు వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురవొచ్చని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. కోస్తాంధ్ర పరిసరాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో గురువారం వరకు పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసేందుకు అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం ఏలూరు, ఎన్టీఆర్, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. అత్యధికంగా శ్రీకాకుళం జిల్లా కళింగపట్నంలో 13 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. సోమవారం పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా సాయంత్రం 6 గంటల వరకు ఏలూరు జిల్లా లింగపాలెంలో 7.4 సెం.మీ. వర్షపాతం నమోదైంది.

# సుప్రీంకోర్టులో రాహుల్‌కు షాక్..

%న్యూఢిల్లీ: లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఓట్లచోరీ వ్యాఖ్యలపై సెట్ విచారణ కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలయ్యాయి. బెంగళూరు సెంట్రల్, ఇతర నియోజకవర్గాలలో రాహుల్ గాంధీ చేసిన ఓటర్ల జాబితా తారుమారు ఆరోపణలపై కోర్టు పర్యవేక్షణలో రిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తు కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు సోమవారం కొట్టివేసింది. అంతేకాకుండా రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవదని ధర్మాసనం పేర్కొంది.ప్రత్యామ్నాయ మార్గాలు వెతుకబోవాలని జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం సూచించింది. సముచితమని భావిస్తే, భారత ఎన్నికల సంఘం వద్ద ఈ అంశాన్ని లేవనెత్తే స్వేచ్ఛ పిటిషనర్‌కు ఉందని న్యాయమూర్తులు సూర్యకాంత్, జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. తాము పిటిషనర్ న్యాయవాది వాదనలు విన్నామని, ప్రజా ప్రయోజనం కోసం దాఖలు చేయబడిన ఈ పిటిషన్‌ను స్వీకరించడానికి నిరకరిస్తున్నామన్నారు. అలా సలహా ఇస్తే పిటిషనర్ ఈసీఐ(ముందు విచారణ కొనసాగించవచ్చని బెంచ్ ఉత్తర్వులో పేర్కొంది. పిఐఎల్ పిటిషనర్ తరపున హాజరైన న్యాయవాది రోహిత్ పాండే వాదిస్తూ, ఈసీఐ ముందు ప్రాతినిథ్యం వహించినప్పటికీ ఎటువంటి చర్య తీసుకోలేదన్నారు. కానీ ధర్మాసనం ఈ విజ్ఞప్తితో సంతృప్తి చెందలేదు. చట్టం ప్రకారం తగిన పరిష్కారాలను పొందాలని పాండేను కోరింది. స్వతంత్ర ఆడిట్ నిర్వహించడానికి ఆదేశాలు జారీ చేసే వరకు భారత ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాల సవరణ లేదా తుది నిర్ణయం నిలిపివేయాలని పాండే సుప్రీంకోర్టును కోరారు. ప్రజా ధృవీకరణ, పరిశీలనను సులభతరం చేయడానికి అందుబాటులో ఉన్న, యంత్రాలు చదవగలిగే, ఓసీఆర్-కంప్లైంట్ ఫార్మాట్లలో ఓటర్ల జాబితాను ప్రచురించాలని ఈసీఐకి ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మొదటి రోజు 10 నామినేషన్లు




హైదరాబాద్, : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఎన్నికల సంఘం సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. తొలిరోజే 10 నామినేషన్లు దాఖలయ్యాయి. షేక్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. ఈ నెల 21 వరకు అభ్యర్థుల నుంచి నామినేష న్లు స్వీకరించనున్నారు. 22న స్క్రూటినీ, 24 వరకు ఉపసంహరణకు గడువు ఉంది. నవంబర్ 11న పోలింగ్, 14న కౌంటింగ్ చేయనున్నారు.

సెలవు రోజులు మినహా మిగిలిన పని దినాల్లో నా మినేషన్ల స్వీకరణ ఉంటుంది. కార్యాలయంలో నేరుగా లేదా డిజిటల్ విధానంలో నామినేషన్లు దాఖలు చేసే అవకాశం కల్పించారు. కాగా తొలి రోజే 10 మంది అభ్యర్థులు 11 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. నామినేషన్లు చేసిన వారిలో రెండు రిజిస్టర్ పార్టీల అభ్యర్థులు ఉండగా, 8 మంది స్వతంత్ర అభ్యర్థులున్నారు.తెలంగాణ పునర్‌నిర్మాణ సమితి తరఫున పూస శ్రీనివాస్, నవతరం పార్టీ నుంచి అర్వపల్లి శ్రీనివాసరావు నామినేషన్లు దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులు సిలివేరు శ్రీకాంత్, పెసరకాయల పరీక్షిత్‌రెడ్డి, చలిక చంద్రశేఖర్, సపవత్ సుమాన్, వేము ల విక్రమ్‌రెడ్డి, ఇబ్రహీంఖాన్‌తో పాటు మ రో ఇద్దరు నామినేషన్లు దాఖలు చేశారు.

**ట్రిపుల్ ఆర్ రైతుల నామినేషన్లు?**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నామినేషన్ల పోటు ఉండేలా కనిపిస్తోంది. రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) బాధితులు భారీగా నా మినేషన్లు వేయడానికి సిద్ధమవుతున్నారు. దాదాపు 300 మంది వరకు నామినేషన్లు వేసి, సర్కార్‌కు నిరసన తెలపాలనే అభిప్రాయంతో ఉన్నారు. పెద్దోళ్లకు అనుకూలంగా ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్లు మార్చడం, పేదలకు ఇబ్బంది పెట్టే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని రైతులు ఆరోపిస్తున్నారు. భూమికి భూమి ఇవ్వాలని రైతులు డిమాం డ్ చేస్తున్నారు. అలాగే ఎస్సీ వర్గీకకరణను నిరసిస్తూ మాల సామాజిక వర్గానికి చెందిన నాయకులు దాదాపు 200 మంది నామినేషన్లు వేయనున్నట్లు మందాల భాస్కర్ తెలిపారు.

# అమరావతి అభివృద్ధి ఆరంభం

**మొదటి పేజీ తరువాయి**

తెచ్చాం. సమీకరణ విధానాన్ని విజయవంతం చేసిన చరిత్ర అమరావతి రైతులదే. ప్రపంచంలో ఎక్కడా ల్యాండ్ పూలింగ్ విధానం లేదు...మనమే ఈ విధానాన్ని తెచ్చాం... సక్సెస్ చేశాం. అమరావతి పనుల రీ-స్టార్ట్ తర్వాత మొదటిగా సీఆర్డీఏ బిల్డింగ్ ప్రారంభమైంది.. నాకు సంతోషంగా ఉంది. సీఆర్డీఏ భవన ప్రారంభం రాజధాని అభివృద్ధి యాత్రకు ఆరంభం."అని ముఖ్యమంత్రి వివరించారు.

**రాజధాని పోరాటంలో జోలె పట్టాను**

"రాజధాని కోసం అమరావతి మహిళా రైతులు రోడ్డెక్కి పోరాడారు...గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారు. రైతుల ఉద్యమానికి మద్ధతుగా నేను కూడా జోలె పట్టాను...ఉద్యమానికి అండగా నిలిచాను. కష్టాలు మరిచిపోవద్దు... రైతులు చేసిన త్యాగాల ఫలితాలను రైతులే అనుభవించాలి.. నేను దానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాను. ఫేజ్-1లో ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చారు. భూములిచ్చినందుకు గత పాలకులు మిమ్మల్ని నానా హింసలు పెట్టారు. రాజధాని ఎడారి అన్నారు... వేశ్యల రాజధాని అన్నారు. ఎంతో అపహాస్యం చేశారు. రైతులకు రెట్టింపు గౌరవం దక్కేలా... రెట్టింపు ఫలాలు అనుభవించేలా చేస్తాం. అమరావతి ఓ మునిసిపాలిటీగా మిగిలిపోకూడదంటే అందుకు తగ్గ మౌలిక సదుపాయాలు అవసరం. అమరావతి పరిపాలనకు కేంద్ర బిందువుగా ఉంటుంది. రైతులు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటే అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. ఇంటికో పారిశ్రామికవేత్త విధానం అమరావతి నుంచే ప్రారంభం కావాలి. అమరావతి అభివృద్ధికి ఆటంకాలు లేవు. అమరావతిని క్వాంటం వ్యాలీ చేస్తున్నాం... విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. ఒకప్పుడు ఐటీ.. ఇప్పుడు క్వాంటం, డేటా సెంటర్, ఏఐ వంటి టెక్నో రంగాలదే హవా. అమరావతి రైతుల అభివృద్ధికి అండగా ఉంటాం... చేయూతనిస్తాం. రాజధాని అమరావతి పునాదులు చాలా బలంగా ఉన్నాయి. దేశంలోని పవిత్ర దేవాలయాలు, మసీదులు, చర్చీల నుంచి మట్టి, జలాలు తెచ్చి శంకుస్థాపన చేశాం. రాజధాని అభివృద్ధి కోసం ప్రతి రోజూ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తాను. అమరావతి రైతులను మరిచేదే లేదు. త్వరలో భూములిచ్చిన రైతులతో ప్రత్యేకంగా సమావేశం అవుతా. అందరం కలిసి రాజధానిని అభివృద్ధి చేసుకుందాం." అని సీఎం చెప్పారు.

**రాజధాని రైతుల సమస్యల పరిష్కార బాధ్యత ఆ ముగ్గురిదే**

"రాజధాని రైతులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూస్తాం. రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం. రాజధాని రైతుల సమస్యలు పరిష్కరించే బాధ్యతను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తీసుకోవాలి. రైతులతో నిరంతరం మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యతను ఈ ముగ్గురు తీసుకుంటారు. అప్పటికీ ఇంకా పరిష్కారం కాని సమస్యలేమైనా మొదలు పెట్టే నాటికి అక్కడ ఎకరం రూ.లక్ష ఉండేది...ఇప్పుడు రూ.177 కోట్లకు చేరింది. అమరావతి ప్రాజెక్టు సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో నిర్మిస్తున్నాం... విమర్శలు చేసే వారంతా ఈ విషయాన్ని గమనించాలి. ఒకసారి జరిగిన తప్పుకు రైతులతో పాటు రాష్ట్రం ఎంత నష్టపోయిందో అందరికీ తెలుసు. మళ్లీ అలాంటి తప్పులు జరగకూడదు. కూటమి ప్రభుత్వం శాశ్వతంగా ఉండాలి. పవన్ కళ్యాణ్, బీజేపీలతో కలిసి ముందుకెళ్తున్నాం. విశాఖ కూడా అద్భుతంగా అభివృద్ధి అవుతోంది. దేశానికి వచ్చిన అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖకు వస్తోంది. నా ఆలోచన ఎప్పుడూ ప్రజల కోసమే... వారి భవిష్యత్ కోసమే' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ నరేంద్ర, కొలికపూడి శ్రీనివాసరావు, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# వైద్య కళాశాలలతో హాస్టళ్ల అనుసంధానం

**మొదటి పేజీ తరువాయి**

సమీక్ష నిర్వహించా రు. ఈ సందర్భంగా హాస్టళ్లలో అత్యవసర పనులకు సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.60 కోట్లు కేటాయించారుఈ నిధులను హాస్టళ్లలో డైట్ ఛార్జీలు , తాత్కాలిక సిబ్బంది జీతాల విడుదల, హాస్టళ్లలో మోటార్ల మరమ్మతులు, ఇత ర అత్యవసర పనులకు వాటిని వినియోగించుకునే వెసులుబాటు కలి గించింది. హాస్టళ్లకు కేటాయించిన చెక్కులను సీఎం రేవంత్‌రెడ్డి ఆయా శాఖల సీనియర్ అధికారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ.. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతను తెలుసుకునేందుకు యాప్ ను ఉపయోగించాలని సూచించారుపోషకాలతో కూడిన నాణ్యమైన ఆహా రం అందేలా చర్యలు తీసుకోవాలని, దాంతో వారికి లభించే కేలరీలను తెలుసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే యూనిఫాం, పుస్తకాలు సకాలంలో అందేలా సీనియర్ అధికారులు చూసుకోవాలని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులు నిర్ధరించాలని సూచించారు. హాస్టళ్లలో ఉన్న సౌకర్యాలు, ఇతర వసతులు, వాటి నిర్వహణకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు డాష్‌బోర్డ్‌లో నమోదు చేయాలని ఆదేశించారుహాస్టళ్లలోని విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అందుకు ప్రతి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులను హాస్టళ్లతో అనుసంధానించాలని సూచించారు. హాస్టళ్లలో వైద్య శిబిరాలు నిర్వహించి, అత్యవసర సమయాల్లో వైద్యులు విద్యార్థులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు తరచుగా హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా చూడాలని సూచించారుహాస్టళ్ల నిర్వహణకు అయ్యే నెలవారీ ఖర్చులు, బకాయిల చెల్లింపునకు సంబంధించి నిధుల కేటాయింపునకు ప్రణాళికను రూపొందించి సమర్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి.. సీఎస్ రామకృష్ణారావు, సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్‌లను ఆదేశించారు. హాస్టళ్ల కోసం కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి నిధులను సమీకరించాలని ఎడ్ టెక్‌ను ఉపయోగించుకోవాలని సీఎం సూచించారుహాస్టల్ విద్యార్థులకు అందించే సేవలను సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలని, ఉద్దేశపూర్వకంగా చేసే తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలని సూచించారు. వీటన్నింటికీ అవసరమైన యాప్‌లను రూపొందించాలని ఆదేశించారు. సమీక్షలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# 2030 నాటికి 50 పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి**

సమావేశంలో జాతీయ మిషన్ లక్ష్యాల సాధనకు చేయనున్న కృషి, ప్రైవేట్ పెట్టుబడులు, స్థానిక ఆర్థిక వృద్ధికి అందించే ప్రోత్సాహం, యువతకు ఉపాధి కల్పన, రాష్ట్ర పర్యాటక శాఖలో అవలంభిస్తున్న విధానాలు, పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లకు అందిస్తున్న ప్రోత్సాహకాలు తదితర అంశాలపై కూటమి ప్రభుత్వం తీసుకోనున్న చర్యలను వెల్లడించనున్నారు. అంతేకాదు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం, పర్యాటకులకు అద్భుత అనుభవాలను కల్పించే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం పని చేస్తున్న తీరుపై ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. 2030 నాటికి ఆసియాలోనే అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానాలలో ఏపీని ఒకటిగా నిలిపేందుకు తీసుకోనున్న చర్యలను సమావేశంలో వివరించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో ఎంపిక చేసిన ప్రధాన పర్యాటక గమ్యస్థానాలను రాష్ట్రాల భాగస్వామ్యంతో 'ఛాలెంజ్ మోడ్' లో కేంద్రం అభివృద్ధి చేయనుంది. పర్యాటక సౌకర్యాలు, పరిశుభ్రత, మార్కెటింగ్ ప్రయత్నాలతో సహా సమర్థవంతమైన గమ్యస్థాన నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలు అందించనుంది. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన భూమిని రాష్ట్రాలు అందించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ సహకారం, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఇప్పటికే దాదాపు రూ.12,000 కోట్ల పర్యాటక పెట్టుబడులు ఆకర్షించామని, రెండు రోజుల ఉదయ్ పూర్ సమావేశం అనంతరం కేంద్రం ఆమోదంతో మరో రెండు, మూడు పర్యాటక ప్రాజెక్టులు ఏపీకి వచ్చే అవకాశం ఉందని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో పాటు అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులు, అధికారులు పాల్గొననున్నారు

# ఆర్మీకి 'వింటర్' సవాల్.. సరిహద్దుల్లో కీలక మార్గాల మూసివేత

పాకిస్థాన్ (మనసులో మాట), అక్టోబర్13: ఉగ్ర చొంబాట్ల కట్టడికి భారత సైన్యం కీలక చర్యలు తీసుకొనేందుకు సిద్ధమైంది. శీతాకాలం రాబోతున్న నేపథ్యంలో పాకిస్థాన్ సరిహద్దుల్లోని నియంత్రణ రేఖ వెంబడి భద్రతను మరింత పెంచుతోంది. ఇందులోభాగంగా కీలక మార్గాలు మూసివేసింది. అదనపు బలగాలను మోహరిం చినట్లు తెలుస్తోంది. పహల్గాం దాడిని దృష్టిలోపెట్టుకొని సరిహద్దుల్లో భద్రతను పునరుద్ధరిస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనం వెల్లడించింది. సాధారణంగా కశ్మీర్ లోయలో శీతాకాల సమయంలో మంచు దట్టంగా కురుస్తుంది. ఆ సమయంలో కొన్ని కీలక మార్గాల్లో భద్రత పర్యవేక్షణ కష్టంగా మారు తుంది. ఎత్తైన ప్రాంతాల్లో నిఘాకు సవాళ్లు ఎదురవుతాయి. దీన్ని అవకాశంగా తీసుకొని చలికాలానికి ముందు ఉగ్ర చొరబాట్ల ఘటనలు పెరుగుతాయి. వీటిని నియంత్రించేందుకే సరిహద్దుల్లో ఆర్మీ భద్రతను కట్టుదిట్టం చేస్తోందినియంత్రణ రేఖ వెంబడి కంచెను మరింత పటిష్టం చేయడంతో పాటు ఈ ప్రాంతంలో అదనపు దళాలను మోహరిస్తోంది. ఇక సరిహద్దులను ఆనుకొని ఉండే కొన్ని కీలక మార్గాలను మూసివేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక, థర్మల్ ఇమేజర్లు, అధునాతన కెమెరాలు, చిన్న చిన్న డ్రోన్లతో చొరబాటు యత్నాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్నట్లు ఆర్మీ



విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.గతంలో ఉగ్రవాదులు దేశంలోకి చొరబడి రద్దీ ప్రాంతాలకు దూరంగా ఒక రహస్య ప్రాంతంలో దాక్కొన్న సందర్భాలున్నాయి. కానీ, ఇటీవల ఉగ్రవాదులు తమ పంథా మారుస్తున్నారు. రద్దీ ప్రదేశాలకు దగ్గరగా రెండు, ఇక, భద్రతా సిబ్బంది నిఘాహద్దుల వద్దే పట్టుకోవాలని ఆర్మీ భావిస్తోంది.

# కోల్డ్‌రిఫ్‌తో మరణాలు.. కంపెనీ మూసివేత

: 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల మధ్యప్రదేశ్‌లో 20 మందికి పైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. కోల్డ్‌రిఫ్ దగ్గు మందు తయారీ సంస్థ శ్రేసన్ ఫార్మా అనుమతులు రద్దు చేసినట్లు సోమవారం తమిళనాడు ప్రభుత్వం వెల్లడించింది. అలాగే కంపెనీ మూసివేతకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపింది. రాష్ట్రంలోని ఇతర ఔషధ తయారీ సంస్థల్లో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించినట్లు పేర్కొంది. ఈ దగ్గు మందును తమిళనాడు లోని కాంచీపురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారుచేసింది. మరణాల నేపథ్యంలో ఈ కంపెనీలో తనిఖీ చేయగా.. సిరప్‌లో 48.6 శాతం అత్యంత విషపూరితమైన డైఇథిలిన్ గ్లైకాల్ ఉందని తేలినట్లు అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. సరైన తయారీ పద్ధతులు అవలంబించడం లేదని, 300కు పైగా ఉల్లంఘనలను రికార్డు చేసినట్లు చెప్పారు. ప్రత్యేక దర్యాప్తు బృందం ఇప్పటికే కంపెనీ యజమాని జి.రంగనాథన్‌ను అరెస్టు చేసింది. అలాగే ఈరోజు ఉదయం ఫార్మా సంస్థకు చెందిన పలు ప్రాంగణాల్లో ఈడీ తనిఖీలు నిర్వహించిందిదగ్గుమందు మరణాలకు తమిళనాడు అధికారుల నిర్లక్ష్యమే కారణమని దర్యాప్తులో భాగంగా కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ (సీడీఎస్‌సీఓ) గుర్తించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్న సంగతి తెలిసిందే. రాష్ట్ర ఔషధ నియంత్రణ సంస్థ నిబంధనలను



విస్మరించిందని, కేంద్రం చేసిన సిఫార్సులకు అనుగుణంగా చర్యలు తీసుకోవడంలో విఫలమైందని పేర్కొన్నాయి. దగ్గుమందు తయారీ విషయంలో సరైన పర్యవేక్షణ లేదని, సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో విషపూరితమైన సిరప్ మార్కెట్లోకి ప్రవేశించిందని, ఆ నిర్లక్ష్యం పిల్లల మరణాలకు దారితీసిందని తెలిపాయి.

# ఐపీఎస్ బలవన్మరణం తీవ్రమైన అంశం

చండీగఢ్,(మనసులో మాట), అక్టోబర్13: సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య తీవ్రమైన అంశమని పంజాబ్ గవర్నర్, చండీగఢ్ పరిపాలకుడు గులాబ్‌చంద్ కటారియా వ్యాఖ్యానించారు. ఎవరూ దీన్ని గమనిస్తే ఈ అంశం తీవ్రత అర్థమవుతుందన్నారు. ప్రజాగ్రహాన్ని తగ్గించేలా పోలీసులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. "ఐపీఎస్ అధికారి ఆత్మహత్య కేసులో దాదాపు 15 మంది పోలీసు ఉన్నతాధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు కావడం చూస్తేనే కేసు తీవ్రత అర్థమవుతోంది. హరియాణా ప్రభుత్వం ఇప్పటికే ఎస్పీని బదిలీ చేసింది. డీజీపీని అరెస్టు చేయాలని డిమాండ్ వస్తోంది. ఆ స్థాయి అధికారిని అరెస్టు చేసేముందు అన్ని రకాలుగా నిజాలు తెలుసుకుని ముందుకు వెళ్లాలి" అని చెప్పారు. కుటుంబానికి రక్షణ కల్పించండి: భార్య అమ్నీత్ పూరన్ కుమార్ బలవన్మరణానికి ఉన్నతాధికారుల వేధింపులే కారణమని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన భార్య, ఐఏఎస్ అధికారిణి అమ్నీత్



కుమార్.. ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీకి లేఖ రాశారు. 8 పేజీల సూసైడ్ నోట్ లభించినా ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని పేర్కొన్నారు. తన భర్త మరణానికి కారణమైనవారి నుంచి బెదిరింపులు వస్తున్నాయని ఆందోళనవ్యక్తం చేశారు. అటాప్సీ యేదీ నిర్వహించేందుకు పూరన్ కుటుంబం అంగీకరించడంలేదని హరియాణా మంత్రి క్రిషన్ కుమార్ బేదీ అభిప్రాయం వ్యక్తంచేశారు. పోస్ట్‌మార్టం నిర్వహించకు పోవడం వల్ల మృతదేహాన్ని గుర్తించడానికి రావాలని పూరన్ భార్యను చండీగఢ్ పోలీసులు కోరారు. ఆమె అభ్యంతరం మేరకు ఎఫ్ఐఆర్‌లో కొన్ని అదనపు అభియోగాలను చేర్చారు. హరియాణా డీజీపీని 48 గంటల్లోగా తొలగించాలని 31 మంది సభ్యుల ఆందోళనకారుల బృందం అల్టిమేటం ఇచ్చింది.

# పాలస్తీనా సంతోషిస్తుంటే.. భగ్గుమంటోన్న పాకిస్థాన్

గాజా,,(మనసులో మాట), అక్టోబర్13: మరణాలు, ట్రంప్ శాంతి ప్రణాళికను నిరసిస్తూ ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా తెహ్రీక్-ఇ-లబ్బైక్ పాకిస్థాన్ కార్యకర్తలు చేస్తోన్న ఆందోళనలతో పాకిస్థాన్ భగ్గుమంటోంది గతవారం మొదలైన ఉద్రిక్తతలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసుల ప్రయత్నం చేయడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. దాంతో ఒక అధికారి సహా పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలతో లాహోర్‌లో రోజువారీ కార్యకలాపాలు నిలిచిపోయాయి. గాజా యుద్ధం ముగింపుపై పాలస్తీనా ప్రజలు హర్షం వ్యక్తంచేస్తుంటే.. పాక్ హింసాత్మకంగా మారడం గమనార్హంపాలస్తీనా ప్రజలకు మద్దతుగా టీఎల్‌పీ లాహోర్, ఇతర ప్రాంతాల్లో కొంతకాలంగా నిరసనలు చేపడుతోంది. ట్రంప్ శాంతి ప్రణాళిక ప్రకటించిన తర్వాత ఇస్లామాబాద్‌లోని అమెరికా ఎంబసీ ముట్టడి కి ప్లాన్ చేసింది వారిని అడ్డుకునేందుకు పోలీసులు చేస్తోన్న ప్రయత్నాలు



హింసాత్మకంగా మారుతున్నాయి. పంజాబ్ పోలీస్ చీఫ్ ఉస్మాన్ అన్వర్ మాట్లాడుతూ.. అధికారులపై ఆందోళనకారులు కాల్పులు జరిపారని వెల్లడించారు. దాంతో ఒక పోలీసు అధికారి సహా ఐదుగురు మరణించారు. తమ మద్దతుదారులు అనేకమంది మరణించారని, గాయపడ్డారని టీఎల్‌పీ చెప్తోంది.పోలీసులు నిరసనకారులపై జరిపిన కాల్పుల్లో టీఎల్‌పీ చీఫ్ సాద్ రిజ్వీ గాయపడినట్లు తెలుస్తోంది. కాల్పులకు ముందు ఆయన విడుదల చేసిన వీడియోలో ఫైరింగ్ చేయొద్దని పోలీసులను కోరినట్లు కనిపిస్తోంది. చర్చలకు తాము సిద్ధమని అభ్యర్థించారు. ఈ వీడియోలో తుపాకీ పేలుళ్ల శబ్దం వినిపించింది. మరొక వీడియోలో.. పలు వాహనాలు మంటల్లో దగ్ధమవుతున్నాయి. ఆందోళనకారులు ఇస్లామాబాద్ వైపుగా వెళ్లకుండా రోడ్లపై షిప్పింగ్ కంటైనర్లను అడ్డుగా పెట్టారు. వాటిని తొలగించడంతో తాజాగా మరోమారు ఘర్షణలు చెలరేగాయి టీఎల్‌పీ ప్రదర్శనలపై నెట్టింట భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గాజాలో యుద్ధం ముగుస్తోన్న సమయంలో ఈ పార్టీ నిరసనకు దిగడమేంటని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఈ సమయంలో వేడుకలు చేసుకోవాల్సిందిపోయి, హింసకు దిగడమేంటో అర్థం కావడం లేదని పాక్ మంత్రి తలాల్ చౌధరీ ఆశ్చర్యం వ్యక్తంచేశారు ఇక నిరసన ప్రారంభం కావడానికి ముందు రోజున దిగ్బంధించి ప్రభుత్వం అతిగా స్పందించిందని కొందరు విమర్శించారు.

# పాక్-అఫ్గాన్ యుద్ధం సంగతి చూస్తా.. ట్రంప్ వ్యాఖ్య

అమెరికా,(మనసులో మాట), అక్టోబర్13:: ప్రపంచంలో ఏమూల సైనిక ఘర్షణ జరిగినా ట్రంప్ అప్రమత్తమైపోతున్నారు. ఏడు యుద్ధాలను ఆపినట్లు వెల్లడించిన ఆయన తాజాగా ఎనిమిదో యుద్ధం ఆపబోతున్నట్లు వెల్లడించారు. గాజా ఒప్పందం కోసం పశ్చిమాసియాకు పయనమైన వేళ ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. "నేను ఆపిన ఎనిమిదో యుద్ధం (గాజాలో) అవుతుంది. పాకిస్థాన్-అఫ్గానిస్థాన్‌ల మధ్య కూడా యుద్ధం జరుగుతోందని విన్నాను. నేను తిరిగి వచ్చేవరకు ఆగాలను. నేను యుద్ధాలను ఆపడంలో నిపుణుడిని" అని ట్రంప్ పేర్కొన్నారు. టారిఫ్‌లను ఆయుధంగా వాడి తాను సంక్షోభాలను పరిష్కరించానని పునరుద్ఘాటించారు. దీనికి భారత్-పాక్ సైనిక ఘర్షణను ఆయన ఉదాహరణగా చూపారు. ఇరుదేశాలపై 100 నుంచి 150, 200శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించడంతో 24 గంటల్లో యుద్ధం ఆగిపోయిందన్నారు. టారిఫ్‌లు లేకపోతే తాను ఎప్పటికీ సమస్యను పరిష్కరించలేకపోయేవాడినని వెల్లడించారు. రష్యా రాజీకి రాకపోతే తోమహాక్ రంగంలోకి ..ఉక్రెయిన్-రష్యా యుద్ధ పరిష్కారానికి కఠిన నిర్ణయాలు తీసుకోనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. మాస్కో రాజీకి రాకపోతే.. తాను కీవ్‌కు తోమహాక్ క్షిపణులను అందజేస్తానని హెచ్చరించారు. అది పుతిన్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతుందని ఆయన వివరించారు. అదే సరైన చర్య అని అభివర్ణించారు. ఆదివారం ఉదయం ట్రంప్ ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీతో మాట్లాడిన తర్వాత ఈ వ్యాఖ్యలు వెలువడటం గమనార్హం. తమ మధ్య తోమహాక్‌పై సంభాషణ జరిగినట్లు ట్రంప్ పేర్కొన్నారు.మరోవైపు ఈ క్షిపణులను



ఇస్తానడంపై రష్యా అధినేత పుతిన్ స్పందించారు. వాటిని ఉక్రెయిన్‌కు సరఫరా చేస్తే గనక మాస్కో-వాషింగ్టన్ సంబంధాలు తీవ్రంగా దెబ్బతింటాయని హెచ్చరించారు. తాజాగా క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ.. ఉద్రిక్తతలు నాటకీయంగా పెరిగిపోతాయని అభిప్రాయపడ్డారు. "ఒక దీర్ఘశ్రేణి క్షిపణి రష్యా పైకి దూసుకొస్తుంటే.. దానిలో అణ్వాస్త్రం కూడా ఉండొచ్చని మేము భావిస్తాం. అప్పుడు మేము(రష్యా) ఎలా ప్రతిస్పందించాలో సైనిక నిపుణులే అర్థం చేసుకోవాలి" అని పేర్కొన్నారుఏమిటీ తోమహాక్.దాదాపు మూడు దశాబ్దాలకు పైగా చాలా యుద్ధాల్లో అమెరికా అత్యధికంగా ఉపయోగించిన ఆయుధాల్లో తోమహాక్ కూడా ఒకటి. ఇరాక్, సిరియా, లిబియా, గల్ఫ్, యెమెన్ యుద్ధాల్లో దీనిని అమెరికా విపరీతంగా వాడింది. తోమహాక్ ల్యాండ్ అటాక్ మిసైల్‌ను సముద్రంలో నౌకలు, జలాంతర్గాముల నుంచి శత్రు స్థావరాల పైకి ప్రయోగించవచ్చు. తొలిసారి 1970ల్లో ప్రచ్ఛన్నయుద్ధం వేళ దీని తయారీ తెర పైకి వచ్చింది. జనరల్ డైనమిక్స్ దీనిని అభివృద్ధి చేసింది. 1983 నాటికి అమెరికా సైన్యం చేతికి వచ్చింది. బూస్టర్ కాకుండా 5.6 మీటర్ల పొడవున్న ఈ క్షిపణి దాదాపు 1600 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. గంటకు 880 కిలోమీటర్ల వేగం (సబ్‌సోనిక్‌తో ప్రయాణించగలదు. ఉపరితలానికి కేవలం 30-35 మీటర్ల ఎత్తులో ఎగిరే సామర్థ్యం ఉండటంతో.. ఇది చాలా దగ్గరకి వచ్చేవరకు దీన్ని రాడార్లు గుర్తించలేవు. సుమారు 450 కిలోల సంప్రదాయ వార్‌హెడ్‌ను దీనిలో అమర్చవచ్చు. అగ్రరాజ్యం వద్ద ఉన్న 140 నౌకలు, జలాంతర్గాముల్లో దీనిని ప్రయోగించే ఏర్పాట్లు ఉన్నాయంటే దీని ప్రాముఖ్యతను అర్థం చేసుకోవచ్చు. బాగ్దాద్ యుద్ధాన్ని ప్రారంభించింది..ఇరాక్‌పై డెజర్ట్‌స్టార్మ్ పేరిట అమెరికా చేపట్టిన యుద్ధంలో మొట్టమొదట బాగ్దాద్‌పై ప్రయోగించిన ఆయుధం ఇదే. మొత్తం 42 రోజులపాటు జరిగిన ఈ వార్‌లో అమెరికా మొత్తం 297 క్షిపణులను వాడింది. వీటిల్లో 282 లక్ష్యాలను తాకాయి. కొన్నిసార్లు చాలా ఎక్కువ ఎత్తు నుంచి.. మరికొన్నిసార్లు తక్కువ ఎత్తు నుంచి ప్రయాణిస్తూ.. శత్రువును గందరగోళానికి గురిచేసి బాగ్దాద్‌పై విరుచుకుపడ్డాయి. ఒక్కో క్షిపణి ఖరీదు 2 మిలియన్ డాలర్ల వరకు ఉంటుంది. ఈ క్షిపణిలో స్మార్ట్ నేవిగేషన్ వ్యవస్థలు ఉన్నాయి. దీంతో అత్యంత కచ్చితత్వంతో లక్ష్యం వైపు దూసుకెళతాయి. జీపీఎస్, ఇనర్షల్ నేవిగేషన్ సిస్టమ్‌ను వాడుకొంటాయి. దీనిలో ఉండే వ్యవస్థలు ముందుగానే లోడ్ చేసిన మ్యాప్‌లను అనుసరిస్తూ టార్గెట్‌ను చేరుకోగలదు. అత్యాధునిక డేటా లింక్‌లు కూడా దీనికి ఉన్నాయి. ఫలితంగా మార్గమధ్యలో దీని దిశను మార్చవచ్చు. అవసరం అనుకుంటే మిషన్‌ను రద్దు చేసే అవకాశం కూడా ఉంది.

# తాతకు నీళ్లు తీసుకెళ్తుండగా.. ఐదేళ్ల చిన్నారిపై చిరుత దాడి

ఢిల్లీ(మనసులో మాట), అక్టోబర్13: పొలంలో పని చేస్తున్న తాతకు తాగునీరు తీసుకెళ్తున్న ఐదేళ్ల చిన్నారిపై చిరుత పులిదాడి చేసిన ఘటన మహారాష్ట్రలోని పుణె లో చోటుచేసుకుంది. అధికారులు తెలి పిన వివరాల ప్రకారం.. పింపారేడ్ గ్రామంలో తమ ఇంటి సమీపంలోని పొలంలో పని చేస్తున్న తాతకు మంచినీళ్లు ఇవ్వడానికి శివన్య శైలేష్ బొంబే అనే ఐదేళ్ల చిన్నారి వెళ్లింది. ఆ సమయంలో అక్కడే నక్కిఉన్న చిరుతపులి ఒక్కసారిగా చిన్నారిపై దాడి చేసి పొలాల్లోకి ఈడ్చుకు పోయింది.దీన్ని గమనించిన అక్కడే పనిచేస్తున్న కొందరు వ్యక్తులు కర్రలతో చిరుత ను తరమడంతో కొద్ది దూరంలో చిన్నారిని వదిలి వెళ్లిపోయింది. వెంటనే ఆసుపత్రికి తరలించినా చిన్నారి మెడకు తీవ్ర గాయాలవడంతో ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు, అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. చిరుతపులిని గుర్తించడానికి కెమెరా



ట్రాప్‌లను, థర్మల్ డ్రోన్‌లను ఉపయోగించామని.. 10 బోన్లు ఏర్పాటుచేశామని ఫారెస్ట్ డివిజన్ అధికారి పేర్కొన్నారు. సోమవారం ఉదయం చిరుత బోనుకు చిక్కిందని అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు. స్థానికులకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. క్రూరమృగాల దాడిలో మరింత ప్రాణనష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరారు.

# 'అంబులెన్సుల్లో అన్ని వేళలా ప్రాణాధార వ్యవస్థలు ఉంచాలి'



ఢిల్లీ,(మనసులో మాట), అక్టోబర్13: ప్రమాదాల్లో గాయపడిన వారిని, అత్యవసర రోగులను తరలించే అంబులెన్సుల్లో అన్ని వేళలా తగిన విధంగా ప్రాణాధార వ్యవస్థలను అందుబాటులో ఉంచేలా మార్గదర్శకాలు రూపొందించి అవి కచ్చితంగా అమలు య్యేటట్లు చూడాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరిపేందుకు అంగీకరించింది. ఆదేశించింది. ప్రస్తుతం రహదారులపై వెళ్తున్న ఎలా ఉందని సమీక్షించేందుకు స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేయాలని కూడా పిటిషనర్లు ప్రియా సర్కార్, సాయిఅన్న పసంగిపల్లి విజ్ఞప్తి చేశారు.

# లడఖ్‌కు ఆరో షెడ్యూల్ : జైరాం రమేష్ డిమాండ్

న్యూఢిల్లీ (మనసులో మాట), అక్టోబర్13: లడఖ్‌ని రాజ్యాంగంలో ఆరో షెడ్యూల్ కింద చేర్చాలి అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు మంగోలియా అధ్యక్షుడు ఖురేల్‌సుక్ ఉఖ్నా భారత్ పర్యటన కోసం ఢిల్లీకి చేరుకున్నారు. ఈయన మూడు రోజుల (13-16)పాటు భారత్‌లో పర్యటించనున్నారు. మంగోలియా అధ్యక్షుడు భారత్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఈ పర్యటన నేపథ్యంలోనే లడఖ్‌ని ఆరో షెడ్యూల్ కింద చేర్చాలని రమేష్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇరుదేశాల మధ్య కీలక పాత్ర పోషించిన మంగోలియాకు 19వ భారత రాయబారిగా వ్యవహరించిన బౌద్ధలామా అయిన కుషోక్ బకుల రిన్‌పోచే పాత్రను గుర్తు చేసుకోవడం అవసరమని రమేష్ నొక్కి చెప్పారు. ఈ 2020లో జరిగిన స్థానిక ఎన్నికల సమయంలో లడక్‌కి ఆరవ షెడ్యూల్ ప్రకటిస్తామని ఇచ్చిన హామీని ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ నిరాకరిస్తుందని ఆయన విమర్శించారు. ఈమేరకు ఆయన సోమవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.కాగా, మంగోలియా అధ్యక్షుడు ఢిల్లీకి చేరుకున్నారు. 1989లో మంగోలియాకు 19వ భారత రాయ బారిగా కుషక్ బకుల రిన్‌పోచే నియామకం ఇరు దేశాల మధ్య ఓ కీలక మలుపు. భారత్- మంగోలియాల మధ్యల దౌత్య సంబంధాలు



1955ల నుంచే ప్రారంభమయ్యాయి. 1961లో ఐక్యరాజ్యసమితిలో మంగోలియా చేరడంలో భారత ముఖ్యపాత్ర పోషించింది. లడఖ్‌లో ప్రజాదరణ పొందిన ప్రసిద్ధ బౌద్ధ సన్యాసి అయిన కుషోక్ బకులా రిన్‌పోచేను అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ ప్రేరణతో 19వ రాయబారిగా నియమించడం కీలక మలుపు. ఆయన 1990 జనవరిలో బాధ్యతలు స్వీకరించారు. ఈయన పది సంవత్సరాలు భారత రాయబారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలోనే మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ లేఖను విమానాశ్రయానికి 2005లో కుషోక్ బకులా రిన్‌పోచే విమానాశ్రయంగా పేరు మార్చారు. ఆధునిక లడఖ్‌శిల్పిగా ఆయనను మన్మోహన్‌సింగ్ ప్రశంసించారు. 1990లో మంగోలియాలో కమ్యూనిజం పతనమైన తర్వాత బౌద్ధ వారసత్వాన్ని తిరిగి కొనసాగించ డానికి ఆయన కీలకపాత్ర పోషించారు. మంగోలియా ఐకాన్ వ్యక్తిగా మిగిలిపోయారు. కుషోక్ కేవలం మంగోలియాలోనే కాదు.. పూర్వపు సోవియట్ యూనియన్‌లోనూ, భారత్‌లోనూ బౌద్ధమత పునరుజ్జీవనానికి కృషి చేశారు. భారత్ కూడా ఆయనకు రుణపడి ఉంది అని జైరాం రమేష్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బౌద్ధమతానికి ప్రసిద్ధిగా ఉన్న లడఖ్‌కు ఆరో షెడ్యూల్ ప్రకటించాలని రమేష్ డిమాండ్ చేశారు.

# ట్రంప్‌నకు ఇజ్రాయెల్ అత్యున్నత పౌర పురస్కారం

గాజా,(మనసులో మాట), అక్టోబర్13: గాజా ఒప్పందం కుదిర్చి.. బందీల విడుదలకు కృషి చేసినందుకు గాను అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు అరుదైన గౌరవాన్ని అందించనున్నట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. తమ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఆనర్'ను అమెరికా అధ్యక్షుడికి ప్రదానం చేయనున్నట్లు ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఇస్సాక్ హెర్జోగ్ వెల్లడించారు. రానున్న నెలల్లో సమయం, వేదిక నిర్ణయించి అందజేయనున్నట్లు తెలిపారు. బందీల విడుదల, చరిత్రాత్మక శాంతి ఒప్పందాన్ని సాధించడంలో చేసిన కృషికి గాను ఈ గౌరవాన్ని అందుకోవడానికి ట్రంప్ అర్హుడని ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఇస్సాక్ హెర్జోగ్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌కు ట్రంప్ అచంచలమైన మద్దతు, దేశ పౌరుల భద్రత, శ్రేయస్సు కోసం ఆయన నెలకొల్పిన శాంతిని ఈవిధంగా తాము గౌరవిస్తున్నట్లు తెలిపారు. బందీల విడుదల, చరిత్రాత్మక



శాంతి ఒప్పందాన్ని సాధించడంలో చేసిన కృషికి గాను ఈ గౌరవాన్ని అందుకోవడానికి ట్రంప్ అర్హుడని ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఇస్సాక్ హెర్జోగ్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌కు ట్రంప్ ఇచ్చిన అచంచలమైన మద్దతు, దేశ పౌరుల భద్రత, శ్రేయస్సు కోసం ఆయన నెలకొల్పిన శాంతిని ఈవిధంగా తాము గౌరవిస్తున్నట్లు తెలిపారు. ట్రంప్ చేసిన సహాయాన్ని ఇజ్రాయెల్ ప్రజలు తరతరాలపాటు గుర్తించుకుంటున్నారు. అమెరికా అధ్యక్షుడు అవిశ్రాంతంగా చేసిన కృషి ద్వారానే హమాస్ వద్ద బందీలుగా ఉన్న తమ పౌరులు నేడు తమ ప్రియమైన వారిని చేరుకోనున్నారని ఆ నందం వ్యక్తంచేశారు. ఇజ్రాయెల్‌లోనే కాకుండా మధ్యప్రా చ్యంలో శాంతియుత భవిష్యత్తును నెలకొల్పడానికి ట్రంప్ పునాది వేశారని కొనియాడారు.ఇప్పటివరకు చేసిన అతిపెద్ద శాంతి ఒప్పందం అదే. ట్రంప్ ఇజ్రాయెల్-హమాస్ మధ్య చేసిన కాల్పుల విరమణ ఒప్పందమే తాను ఇప్పటివరకు చేసిన అతిపెద్ద ఒప్పందమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా హమాస్ ఈరోజు ఇజ్రాయెల్ బందీలను విడుదల చేయనున్న నేపథ్యంలో ట్రంప్ ఇజ్రాయెల్ బయలుదేరి వెళ్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఇరాన్‌పై చేసిన దాడుల వల్ల హమాస్‌ను బలహీనపరచగలిగామని..ఆ దాడుల వల్లే శాంతి ఒప్పందం చేసుకోవడానికి మార్గం సుగమం అయ్యిందన్నారు.

## 150 ఏళ్లు జీవించడం కల్ల కాదు: రష్యా శాస్త్రవేత్త

మాస్కో,(మనసులో మాట), అక్టోబర్13: మానవుని వృద్ధాప్యాన్ని నెమ్మదింపజేయడం, 150 ఏళ్లు బతికేలా చేయడమనేది సైన్స్ కల్పనిక సాహిత్యానికే పరిమితం కాబోదని రష్యా శాస్త్రవేత్త విటాలీ కోవల్యోవ్ అన్నారు. 150 ఏళ్ల వరకూ బతికే సామర్థ్యమున్న వ్యక్తులు ప్రస్తుతం మనమధ్యే ఉన్నారని పేర్కొన్నారు. వోల్గోగ్రాడ్ స్టేట్ మెడికల్ విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ ఆఫ్, బయోపాలిటిక్స్ ఛానల్‌లో వ్యాఖ్యాతగా విటాలీ పనిచేస్తున్నారు. ఆయన వ్యాఖ్యలను ఓ ప్రముఖ వైద్య, ఆరోగ్య పోర్టల్ ప్రచురించింది. వృద్ధాప్యమనేది వెనక్కి మరల్చలేని ప్రక్రియ అనే సూత్రాన్ని ఆయన సవాల్ చేశారు. "అది ఒట్టి అపోహ మాత్రమే. మానవుడు 150 ఏళ్ల జీవించడం ఊహాజనితం కాదు. దాన్ని సాధ్యం చేసే పదార్థాల తయారీకి ప్రయోగాలను తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి" అని ఆయన పేర్కొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## డ్యామిట్.. కథ అడ్డం తిరిగింది !

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 'కల్తీ మద్యం తయారీ ఎపిసోడ్' రోజుకో మలుపు తిరుగుతోంది.రాజకీయాలను హీటెక్కిస్తోంది. విపక్షం చేసిన రాం రాంతో ఒకింత ఇబ్బందుల్లో కూటమి ప్రభుత్వం పడింది. వైసీపీ రోడ్డెక్కి అరిస్తే..టీడీపీ మేడెక్కి అరవడానికి సిద్ధమవుతోంది. ఇప్పటి వరకూ బంతి వైసీపీ చేతిలోనే ఉంది. రేపో మాపో ఆ బంతి టీడీపీ చేతికి వస్తుంది. బంతి వచ్చే వరకూ ఎదురు చూడక తప్పదుగా. ఆ తరువాత విపక్షం 'డామిట్ కథ అడ్డం తిరిగింది' అనుకోక తప్పదేమో. సోమవారం ఉదయం వైసీపీ శ్రేణులు తీవ్ర స్థాయిలో ఆందోళన చేశారు. ఎక్సైజ్ కార్యాలయాల వద్ద 'నిరసన' పేరుతో పెద్ద హంగామే చేశారు. టీడీపీని దోషిగా చూపించే ప్రయత్నం చేసింది. ఆఖరికి రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్ర పటాలకు మద్యాభిషేకం చేశారు. ఈ నిరసన కార్యక్రమం నిర్వహించిన కొద్ది గంటలకే 'కల్తీ మద్యం తయారీ' వ్యవహారంలో మరో బిగ్ ట్విస్ట్. ఈ కేసులో ఏ1 గా ఉన్న జనార్ధన్ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. ఆ వీడియోలో జనార్ధన్ ఏమన్నాడంటే.."వైసీపీ కీలక నేత జోగి రమేష్ చెబితేనే నకిలీ లిక్కర్ చేశాం. ములకలచెరువు సూచించిందీ జోగి రమేషే. ప్రభుత్వంపై బురద జల్లే కుట్రలో భాగమే. వాళ్ళే తయారు చేయించి, వాళ్ళే రెయిడ్ చేయించారు. తయారీదారులను టీడీపీ సస్పెండ్ చేయడంతో జోగి రమేష్ ప్లాన్ మార్చారు. ఒక రోజు ముందే ఇబ్రహీంపట్నంకి సరుకు తెప్పించారు. వాళ్ళే రెయిడ్ చేయించి ప్రభుత్వంపై బురదజల్లుతున్నారు. జోగి రమేష్ ఆఫర్ చేసిన రూ.3 కోట్లకు ఆశపడే..ఇదంతా చేశానని" జనార్ధన్ వీడియోలో చెప్పాడు. ఇది ఎంత వరకూ వాస్తవమనేది తరువాత తరువాత స్పష్టమవుతుంది. కాకపోతే జనార్ధన్ వీడియోలో చెప్పిన మాటలు విన్న ఎవరైనా ఇప్పుడు వైసీపీ నేతలను తిట్టుకుంటారు. ఛ..ఇదేంటి..డామిట్ కథ అడ్డం తిరిగిందని వైసీపీ శ్రేణులు అనుకుంటారు. పైకి అన్నా అనకపోయినా మనసులో మాత్రం అనుకోకుండా ఉండలేరు. అద్దేపల్లి జనార్ధనరావు 2023 నుంచి అంటే వైసీపీ హయాంలోనే నకిలీ మద్యం తయారు చేయటం మొదలు పెట్టాడని కథనాలు వినవస్తున్నాయి. అధికారులు ములకలచెరువులో దాడులు చేసి నకిలీ మద్యం పట్టుకున్న సమయంలో జనార్ధనరావు ఆఫ్రికాలో ఉన్నాడు. కల్తీ వ్యాపారం గురించే వెళ్ళాడు. ఇప్పుడు విజయవాడ వచ్చి అరెస్టు అయ్యాడు. పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో జనార్ధన్ వాస్తవాలు చెప్పాడా, ప్రభుత్వం చెప్పించిందా అనేది అప్రస్తుతం. కాకపోతే ప్రభుత్వం ఇటువంటి చర్యలను ప్రోత్సహించదనేది అందరికీ తెలుసు. మరి ఎవరు ఈ మొత్తం ఎపిసోడ్ కు సూత్రధారి అనేది తేలాలి. త్వరలోనే అదీ తెలుస్తుంది. విపక్షం తొందరపడిందని నాలుక కరుచుకుంటుందా, అడ్డంగా దొరికిపోయామని కలవరపడుతుందా.. బుకాయి స్తుందా, ఇంకా అవే ఆరోపణలను కొనసాగిస్తుందా చూడాలి. ప్రస్తుతానికైతే 'డామిట్ కథ అడ్డం తిరిగింది' అని విపక్ష నేతలు ఇప్పటికే చాలాసార్లు అనుకుని ఉంటారు. ఈ వ్యవహారం ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో చూడాలి.



డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక

# ఆధ్యాత్మిక శీర్షిక....

## ఆధ్యాత్మిక సంకల్పమంటే ఏమిటి!?

**పట్టుదల. ఓ గట్టి నిర్ణయం. మొక్కవోని దీక్ష. సంకల్పమంటే... మనసులో కలిగే ఓ ఆలోచన.... ఓ భావన. ఆ సంకల్పానికి ఆధ్యాత్మిక శక్తి తోడైతే... అద్భుతాలు సృష్టించవచ్చు. మనిషి మహనీయుడుగా మారతాడు. అసాధ్యం అనేదే ఉండదు.**

మనస్సులో కలిగే ఆలోచన మనకు ఆనందాన్ని లేదా లాభాన్ని కలిగించేద్కెనా అవుతుంది. కాదంటే... బాధను, నష్టాన్ని కలిగించేద్కెనా అవుతుంది. ఈ రెండూ కాని ఆలోచన ఏదీ ఉండదు. ఏ ఆలోచన్కెతే మనకు ఆనందాన్ని కలిగిస్తుందో ఆ ఆలోచనని సొంతం చేసుకోవాలని, ఆ ఫలితాన్ని త్వరగా అందుకోవాలని, అందుకోసం ఏద్కెనా సరే చెయ్యాలని మనసు కోరుకుంటుంది. భౌతికంగా మన ప్రయత్నమూ ఆ దిశగానే సాగుతుంది. ఇలా మనలో పట్టుదలని కలిగించే ఆ ఆలోచనే సంకల్పం అవుతుంది. అలాంటి సంకల్పానికి ఆధ్యాత్మికత మరింత చైతన్యాన్ని జోడిస్తుంది. మనం అనుకున్న ప్రతి మాట, చేసిన ప్రతి ఆలోచన సంకల్పం కాదు. ఆలోచన వేరు. సంకల్పం వేరు. మనసులో కలిగే ఓ చిన్నపాటి భావన ఆలోచన అవుతుంది. నిరంతరంగా ఆలోచించటం మనస్సుకు సహజ లక్షణం. ఒక్క క్షణంలో వందలాది ఆలోచనలు మన మనసులో పుడతాయి. ఈ ఆలోచనలన్నీ సంకల్పాలు కావు. మనకు కలిగే ఆలోచనలన్నీ దాదాపు క్షణికాలే. వేలాది ఆలోచనల్లో ఏవో కొన్ని ఆలోచనలు మాత్రమే ఆచరణలోకి వస్తాయి. ఏ ఆలోచన్కెతే మళ్ళీ మళ్ళీ మన మనస్సులో మెదులుతుంటుందో, ఏ ఆలోచన గురించి మనస్సు, బుద్ధి తీవ్రంగా పరితపిస్తూ ఉంటాయో, ఏ ఆలోచన కోసం సాధించటం కోసం మన హృదయం అనుక్షణం పరితపిస్తుంటుందో ఆ ఆలోచనే 'సంకల్పం' అవుతుంది.

**ఆది, అనాది.. సంకల్పమే**

మహాప్రళయం తర్వాత సృష్టిని తిరిగి ప్రారంభించాలని బ్రహ్మదేవుడు అనుకున్నాడు. ఆ సమయానికి ఆయన చేతిలో ఏవిధమైన పరికరం లేదు. ఉన్నదంతా మనసు నిండా ఆలోచన మాత్రమే. ఎలాగైనా సరే సృష్టి జరగాలని భావించాడు. ఆ ఆలోచన బలపడింది. సంకల్పంగా మారింది. 'తప', 'తప' అనే శబ్దం ఆకాశవాణి నుంచి వినిపించింది. తపస్సు ప్రారంభించాడు. విరాట్పుషరుడికి అనుగ్రహం లభించింది. బ్రహ్మ ముఖం నుంచి రుద్రుడు ఆవిర్భవించాడు. అక్కడ నుంచి మిగిలిన సృష్టి అంతా ఆవిర్భవించింది. బ్రహ్మ సంకల్పానికి సైతం ఆధ్యాత్మిక శక్తి అవసరమైంది. తపస్సు, సాధన ద్వారానే ఇది సాధ్యపడింది.

**సంకల్పం... సాధన**

మహారాజు విశ్వామిత్రుడు చాలా గర్విష్టి. బ్రహ్మర్షి అయిన వశిష్ఠుడిని అనేకరకాలుగా ఇబ్బందిపెట్టడానికి ప్రయత్నిస్తాడు. కానీ ఏ ఒక్క ప్రయత్నమూ ఫలించదు. వశిష్ఠుడికి ఉన్న బ్రహ్మర్షిత్వం తనకూ కావాలనుకున్నాడు. తపస్సు ప్రారంభించాడు. కొద్దికాలానికే మేనక మోహంలో పడి తపస్సు విడిచిపెట్టాడు. అప్పటిదాకా పొందిన శక్తి వ్యర్థమైపోయింది. తప్పు తెలుసుకున్నాడు. ఈ సారి గట్టిగా సంకల్పించుకున్నాడు. తపస్సు ప్రారంభించాడు. దైవమూ అనుగ్రహించింది. అమోఘమైన తన ఆధ్యాత్మిక సంకల్పశక్తితో విజయం సాధించాడు. వశిష్ఠుడి చేత 'బ్రహ్మర్షీ!' అని పిలిపించుకున్నాడు. సంకల్ప సాధన అంటే ఇలా ఉండాలి.

**సంకల్పానికి ధ్రువస్థానం**

సవతి తల్లి సురుచి పలికిన నిష్టూరాలకు ధ్రువుడు ఎంతగానో కుమిలిపోయాడు. కన్నతండ్రిని కనీసంగా కూడా చేరలేని తన స్థితికి దుఃఖించాడు. ఎలాగైనా సరే తండ్రి ఉత్తానపాదుడి ప్రేమను పొందాలని సంకల్పించాడు. తల్లి సునీతి సూచనతో తపస్సు కోసం అడవులకు చేరుకున్నాడు. నారద మహర్షి చేసిన మంత్రోపదేశంతో శ్రీమన్నారాయణుడి ప్రత్యక్ష దర్శనంతో పాటు శాశ్వతమైన ధ్రువస్థానాన్నిపొందాడు. ఆధ్యాత్మిక శక్తి తోడైన సంకల్పం సాధించిన సర్వోన్నత విజయానికి ఇది సంకేతం.

**సంకల్పశక్తి**

ప్రతి మనిషిలో ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి అనే మూడుశక్తులు సహజంగా ఉంటాయి. ఇవి పుట్టుకతోనే వస్తాయి.



అయితే, ఈ శక్తులు తనలో ఉన్నాయన్న ఎరుక కొద్దిమందికి మాత్రమే ఉంటుంది. ఈ మూడుశక్తుల్లో మొదటిద్కెన ఇచ్ఛాశక్తే సంకల్పశక్తి. మనలో ఉండే అతి గొప్పశక్తి ఇచ్ఛాశక్తి. ఇది ద్కెవీకమైంది. మన ద్వారా జరిగే ప్రతి పనికీ మనలో కలిగే సంకల్పమే కారణమవుతుంది. జ్ఞానం ఎంత ఉన్నప్పటికీ మహత్ సంకల్పం మనలో పుట్టాలంటే జ్ఞానం మాత్రమే సరిపోదు. ద్కెవిక సహాయం లేదా ప్రకృతి సంకల్పం ఇందుకు తోడుకావాలి.సంకల్పానికి, మామూలు ఇచ్ఛాశక్తికి కొద్దిపాటు తేడా ఉంటుంది. ఈ సూక్ష్మభేదాన్ని మనం గ్రహించాల్సి ఉంటుంది. సంకల్పం అంటే దృఢ నిశ్చయం. ఏద్కెనా ఒక పని జరిగితీరాల్సిందే అని మనం అనుకుంటే అది కేవలం 'ఇచ్ఛ' (కోరిక)గానే మిగిలిపోతుంది. ఈ ఇచ్ఛ వెనక దృఢమైన నిశ్చయం ఉంటే అది సంకల్పంగా మారుతుంది. సంకల్పాల ద్వారా మనం శక్తిని పొందటం లేదా పోగొట్టుకోవటం జరుగుతుంది. పవిత్రమైన సంకల్పాలతో శక్తి ఉత్పన్నమవుతుంది. అపవిత్రమైన సంకల్పాలతో శక్తి నాశనమవుతుంది. మన ఆధ్యాత్మిక వ్యక్తిత్వాన్ని వ్యక్తపరిచేవే పవిత్ర ఆలోచనలు. మిగతావన్నీ అపవిత్ర ఆలోచనలు. శంబల శక్తి ద్వారా లిఆధ్యాత్మిక సంకల్పం పేరుగుతుంది

మీ ....
డా. హరి హర నాధ రాజు
శంభాల 360
సొల్యూషన్



# మానవత్వం నిండిన మనుషులు

'కృతజ్ఞతలు' చెప్పడం చాలా కృతకంగా మారిపోయిన సందర్భాలు ఎన్నో వస్తుంటాయి. 'థాంక్స్' అనడం సర్వసాధారణం అయిపోయిన రోజులివి. అయితే ఇటీవల సోషల్ మీడియాలో ఓ చిన్న పిల్లవాడు 'థాంక్ యు రేష్మి అండ్ హర్ ఫ్రెండ్స్ ఫ్రమ్ కేరళ ఇండియా' అన్న ప్లకార్డు పట్టుకున్న ఫోటో బాగా వైరల్ అయ్యింది. కేరళలో ఉన్న రేష్మికి, ఆమె స్నేహితులకి ఆ బాలుడు చెప్పిన 'థాంక్స్'.. కేవలం పదం కాదు.. అది మానవత్వానికి చిహ్నం. అంతకుమించి దయార్ద్ర హృదయానికి ప్రతీక. ఎందుకంటే అమాయకులు, పిల్లలు, మహిళలు లక్ష్యంగా ఇప్పటివరకు ఇజ్రాయిల్ దాడి చేసిన 'గాజా' ఆ పిల్లవాడు ఉంటున్న ప్రదేశం. సుదీర్ఘ దాడుల సమయంలో దక్షిణ గాజాకి తరలించబడిన పాలస్తీనా కుటుంబాలు, పిల్లలు ఆకలితో అలమటించడం చూసి తట్టుకోలేని రేష్మి, వాళ్ల తినడానికి, తాగడానికి కొన్ని రొట్టెలు, కాసిన్ని నీళ్లు అందించారు. ఈ చిన్న సాయం చేయడానికి తను ఎంతో శ్రమ పడింది. అవమానాలు భరించింది. అయినా తన ప్రయత్నం ఆపలేదు. లక్ష్యం నెరవేరిన రోజున 'మనిషంటేనే మానవత్వం' అని ఎంతో ఉద్వేగంగా రేష్మి మాట్లాడింది. ప్రస్తుత పరిస్థితుల్లో త్వరలో గాజాలో శాంతి వాతావరణం నెలకొంటుందని ప్రపంచమంతా ఆశపడుతోంది. ఈ సమయంలో అక్కడి దీనపరిస్థితులకి తల్లడిల్లిన రేష్మి చేసిన కృషిని అందరూ తెలుసుకోవాలి.కేరళలోని కొచ్చిలో శ్రీరేష్మి నివసిస్తోంది. ఫిలాసఫీలో గ్రాడ్యుయేట్ చేసిన రేష్మి, 'కూట్టు' అనే స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు. ఈ సంస్థ ద్వారానే ఆమె, 250 పాలస్తీనా కుటుంబాలకి 3000 లీటర్ల నీటి ట్యాంకుని, ఆహార ఉత్పత్తులని పంపించింది. ఎక్కడో కేరళ నుంచి దక్షిణ గాజాకి ఈ సాయం అందించడం అంత ఆషామాషీ కాదు. కానీ అక్కడ నీటి అవసరం చాలా వుంది. దక్షిణ గాజాకి తరలించబడిన కుటుంబాలు నివసిస్తున్న ప్రాంతంలో నీటిప్రవాహాలు పూర్తిగా కలుషితమయ్యాయి. ఫలితంగా కామెర్లు, విరేచనాలు, చర్మవ్యాధులతో అక్కడి పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. వారికి రోజుకు 6000 లీటర్ల పరిశుభ్రమైన నీరు కావాలి. కానీ ఆ సాయం వారికి అందడం లేదు.ఈ పరిస్థితుల్లో తను పడిన మానసిక వేదన గురించి రేష్మి ఇలా చెబుతోంది. 'తినడానికి తిండి లేక, తాగడానికి నీరు దొరక్క ఆ పిల్లలు పడుతున్న బాధలు చూసి రాత్రుళ్లు నిద్రపట్టేది కాదు. ఉన్నపళంగా ఆ పిల్లలను 'నాతో ఇక్కడికి తీసుకొచ్చేసేయాలి' అన్నంత ఆవేదనగా ఉండేది. నీళ్ల ట్రక్కు, ఆహార ఉత్పత్తులు ఆ ప్రాంతానికి చేరిన రోజు అక్కడ దువా మరియం అనే ఏడాది పాప, తన మొదటి పుట్టినరోజు జరుపుకోవాలి. నేను పంపిన సాయం ఆ పసిదానికి చేరింది. ఎంతో సంతోషంతో అవన్నీ ముందేసుకుని చిరునవ్వులు చిందిస్తున్న ఫొటోని నాకు పంపారు. అది చూసి నాకు కన్నీళ్లు ఆగలేదు' అంటున్న రేష్మి పాలస్తీనా కుటుంబాలకి ఈ సాయం చేసేందుకు అంతర్జాతీయ సహాయ బృందంలో స్వచ్ఛంద సేవకురాలిగా పనిచేస్తున్న తన స్నేహితురాలు లెస్లీ సాయం తీసుకుంది.కరళలో పుట్టి పెరిగిన రేష్మి, ఇప్పుడు మాత్రమే కాదు. గతంలో అనేక సహాయ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న అనుభవం ఉంది. వయనాడ్ వరదలు, కోవిడ్ విలయం ఇలా ప్రతి విపత్తులో తన చుట్టూ ఉన్న వారి కోసం రేష్మి తన వంతు సాయం చేస్తున్నారు. అయితే ఇప్పుడు గాజా పిల్లలకి చేసిన సాయం మాత్రం వాటన్నింటికంటే భిన్నమైనది. ఎందుకో ఆమె ఇలా చెబుతోంది. 'ఆహారం, నీరు నిరాకరించడం మానవ హక్కుల ఉల్లంఘన. భారతదేశంలో ప్రస్తుత పరిస్థితులు నేరుగా గాజాకి సాయం చేసేందుకు అనుకూలంగా లేవు. కానీ నేను అలా చూస్తూ ఊరుకోలేకపోయాను.విదేశాల్లో ఉన్న వారికి సాయం చేయడం ఇదే మొదటిసారి. అయినా వెనుకంజ వేయలేదు. గాజాలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు, అంతర్జాతీయ సంస్థలను ఎన్నింటినో సంప్రదించాను. అన్ని వైపులా సవాళ్లు ఎదురయ్యాయి. సంస్థలని గుర్తించడం ఒక ఎత్తయితే, ముఖ్యంగా బాధితులకి నీళ్లు, ఆహారం సరఫరా చేసేవారు ముందుకురావడం చాలా కష్టమైంది. ఎట్టకేలకి ఓ ట్రక్కు డ్రైవరు మా ప్రతిపాదనకి అంగీకరించాడు. నీళ్లు, ఆహారం ఆ కుటుంబాలకి చేరింది అన్న వార్త విన్న తర్వాతే నేను గట్టిగా ఊపిరి పీల్చుకోగలిగాను. అప్పటివరకు ఎంతో ఆందోళన చెందాను'. అని చెప్పిన రేష్మికి ఆ తరువాత పాలస్తీనా మహిళలు, పిల్లలు పంపినా కృతజ్ఞతా సందేశాలు, నీళ్ల డబ్బాల దగ్గర కూర్చొన్న పిల్లల ఫొటోలతో




తన సోషల్ మీడియా ఖాతా నిండిపోయింది.ఇంత సాయం చేసినా దీని గురించి చాలా నిగర్వంగా రేష్మి ఇలా అంటోంది : 'ఇది కేవలం దాతృత్వం కాదు. మానవత్వానికి చిహ్నం. మనం మనుషులం. మనుషులంటే మానవత్వం ఉట్టిపడాలి. నేను చేసింది అదే. భవిష్యత్తులోనైనా పాలస్తీనా పరిస్థితులు చక్కబడాలి. ఆ పిల్లలు స్వేచ్ఛగా, సంతోషంగా ఎదగాలి' అని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**రెండేళ్లుగా ప్రతిరోజూ సంఘీభావం..**

పాలస్తీనా ప్రజలకి జరుగుతున్న అన్యాయాన్ని, దారుణాలని తన దేశ ప్రజలకు చేరవేసేందుకు 77 ఏళ్ల వ్యక్తి రెండేళ్లుగా ఢిల్లీ వీధుల్లో తిరుగుతున్నాడు. ఫిజిక్స్ ప్రొఫెసర్‌గా పనిచేసి రిటైర్ అయిన ఈ పెద్దాయన రోజు, కొన్ని కరపత్రాలు పట్టుకుని వీధుల్లోకి వెళ్లడంతో మొదలవుతుంది. ఉదయం ఇంటినుండి బయల్దేరేటప్పుడు భుజానికి ఓ గుడ్డ సంచి, అందులో జాతి నిర్మూలన గురించిన కరపత్రాలు వేసుకుని ఆయన బయల్దేరతారు. దారిలో కనిపించిన వారికి వాటిని పంచుతూ, గాజా పౌరులకి రెండేళ్లుగా జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తారు. ఏకపక్షంగా ఇజ్రాయిల్ చేస్తున్న దారుణాన్ని తన పదునైన మాటలతో ఎండగడతారు. బస్టాపులు, కాలేజీలు, వీధులు ఎక్కడైనా జనాలు గుమిగూడిన చోట ఆయన ఆగాల్సిందే.. సంఘీభావం తెలపాల్సిందే.కొంతమంది ఆయన చెప్పే మాటలను శ్రద్ధగా వింటారు. మరికొంతమంది 'గాజాకి నువ్వెందుకు సంఘీభావం తెలుపుతున్నావు?' అని ఎదురు ప్రశ్నిస్తారు. అలా ఒకసారి ఓ అపరిచిత వ్యక్తితో త్రిపాఠికి ఎదురైన అనుభవం ఇది. అపరిచిత వ్యక్తి %౯% 'గాజా కోసం నీకెందుకు బాధ?' అని అడిగినప్పుడు ఎంతో సామరస్యంగా.. 'ఎందుకంటే అక్కడ నీకులాంటి ప్రజలే ఉన్నారు' అని త్రిపాఠి సమాధానం చెప్పారు. అయినా ఆ అపరిచిత వ్యక్తి వినలేదు. కోపంతో ఊగిపోతూ మీదిమీదికి వస్తూ.. 'అక్కడ ఏదైనా అణచివేత జరుగుతోందా?' అని గట్టిగట్టిగా అరుస్తూ వచ్చాడు. అప్పుడు కూడా త్రిపాఠి ఎంతో శాంతంగా.. 'అక్కడ అణచివేతకి మించిన దారుణం జరుగుతోంది. అయినా నీలాంటి వాళ్లు ఈ దేశానికి ప్రమాదం' అని అన్నారు. అప్పుడు ఆ అపరిచిత వ్యక్తి మరింత ఊగిపోతూ.. 'మేము ప్రమాదం కాదు.. మేమే నిజమైన భారతీయులం. ప్రమాదకారులు మీరు.. ఎవరైతే గాజా కోసం బాధపడుతున్నారో వారు ప్రమాదకారులు' అంటూ ఆ వ్యక్తి చాలా కోపంగా చేతి వ్రేళ్లు గాల్లో ఊపాడు.

ఇన్ని అవమానాలు పడినా, బెదిరించినా త్రిపాఠి తన దినచర్యని మార్చలేదు. రెండేళ్లుగా విధిగా వీధుల్లో గాజాకి సంఘీభావంగా ప్రచారం చేస్తూనే ఉన్నారు. దేశంలో నెలకొన్న పరిస్థితులు గురించి త్రిపాఠి ఇలా చెప్పారు.'ఒకప్పుడు భారతదేశం పాలస్తీనాకి మద్దతుగా ఉండేది. మోడీ అధికారంలోకి వచ్చాక ఇజ్రాయిల్‌కి మన దేశాన్ని దగ్గర చేశారు. నా అభిప్రాయం ఏంటంటే ఇక్కడ ప్రభుత్వం మారాలి. ఎందుకంటే ఇజ్రాయిల్, పాలస్తీనా ప్రభుత్వాలతో మాట్లాడేది ప్రభుత్వమే' అంటున్న త్రిపాఠి, పాలస్తీనీయుల పట్ల పాలకులు వ్యవహరిస్తున్న తీరుని ఎండగట్టారు.వీధుల్లో కరపత్రాలు పంచుతున్న త్రిపాఠిని ఒకసారి పోలీసులు అడ్డుకున్నారు కూడా. త్రిపాఠి గురించి ఆయన కూతురు రాఖీ ఏం చెబుతున్నారంటే.. 'రానురాను దేశంలో మత విద్వేష శక్తులు పెరుగుతున్నాయని నాన్న ఎప్పుడూ కలత చెందుతారు. అందుకే ఈ వయసులో కూడా లేని శక్తిని కూడదీసుకుని మరీ వీధుల్లో సంఘీభావ ప్రచారం చేస్తున్నారు. ఆయన్ని చూసి నేను చాలా గర్వంగా ఉన్నాను' అని చెప్పారు. ఈ సవాళ్ల మధ్య త్రిపాఠి ఏమంటున్నారంటే..

గ్రామ, వార్డు సచివాలయ

# ఉద్యోగులకు ప్రమోషన్లు

**10 మంది సభ్యులతో మంత్రివర్గ ఉపసంఘం**

**'మనసులో మాట ఎడిటోరియల్' కు భారీ స్పందన**

అమరావతి (మనసులో మాట) : గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించేలా ప్రభుత్వం కార్యాచరణ అడుగులు వేస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా సోమవారం జిఓ అర్జటి నెంబరు 1859ని విడుదల చేసింది. ఉద్యో గుల ప్రమోషన్లు, వారి సమస్యలపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని మంత్రివర్గ ఉప సంఘాన్ని ఆదేశించింది. ఈ ఉపసంఘంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సభ్యులుగా వ్యవహరిస్తారు. మనసులో మాట దిన పత్రిక లో గ్రామ, వార్డు సచివాలయాల సమస్యలపై ఇచ్చిన ఎడిటోరియల్ కు ఉద్యోగులు, అధికారుల నుండి మంచి స్పందన లభించడం అభినందనీయం.

ఫాసిజం ఆధునిక

# కాలపు పెడధోరణి

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఫాసిస్టు శక్తులు చెలరేగుతున్నాయి. ఆ శక్తులు బలపడిన దేశాల జాబితాలో భారతదేశం కూడా ఉంది. ఇక్కడ ఫాసిస్టు హిందూత్వ శక్తులు బలపడడమే కాక ఒక దశాబ్దానికి పైగా అధికారాన్ని కూడా చెలాయిస్తున్నారు. మైనారిటీలు "పరాయివారు" అని వారి పట్ల మెజారిటీ మతస్తులలో విద్వేష భావనలను రెచ్చగొట్టి, రాజ్యాంగం నిర్దేశించిన లౌకిక, ప్రజాస్వామిక స్వభావాన్ని నాశనం చేస్తున్న ఈ "హిందూ ఆధిక్య ధోరణి" ఇలా పేట్రేగిపోతుండడం పట్ల దేశంలోని ఉదారవాదులు, అభ్యుదయవాదులు తీవ్రంగా కలత చెందుతున్నారు. ఈ పరిణామం వెనుక కారణాలను విశ్లేషిస్తున్నారఈ ఫాసిస్టు ధోరణి తలెత్తడం వెనుక పలు కారణాలు కనిపిస్తున్నాయి. ఆర్.ఎస్.ఎస్ భారీ ఎత్తున విద్యా సంస్థలను స్థాపించి వాటి ద్వారా చిన్నతనం నుంచీ విషపూరితమైన మతోన్మాద భావజాలాన్ని ఎక్కిస్తున్నది. బాబ్రీ మసీద్ ఉద్యమం ద్వారా మెజారిటీ మతస్తులలో చాలా శక్తివంతంగా మతోన్మాద-ఫాసిస్టు ధోరణిని రాజేసింది. ఆ ఉద్యమం 400 సంవత్సరాలనాటి మసీదును ధ్వంసం చేసి ఆ తర్వాత అక్కడ ఒక దేవాలయాన్ని నిర్మించడానికి దారి తీసింది. వలస పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమం ద్వారా ప్రజానీకంలో వ్యాపించిన లౌకిక విలువలు క్రమంగా పలచబడ్డాయి. దేశ విభజన సందర్భంగా జరిగిన ఘర్షణల వారసత్వాన్ని ఆధారం చేసుకుని దేశంలో మత ప్రాతిపదికన ప్రజానీకాన్ని విభజించేందుకు పూనుకున్నారఈ విషయమై జరుగుతున్న చర్చ యావత్తూ హిందూత్వ ధోరణిని కేవలం ఒక చారిత్రిక ధోరణిగానే పరిగణిస్తోంది. 'భారతదేశంలో భిన్న మతాల, సంస్కృతుల సమ్మేళనంతో సాగుతున్న సమాజం ఇప్పటికీ ప్రజల్లో మత విద్వేష చీలికలను పూర్తిగా వదిలించుకోలేకపోయింది. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం, స్వాతంత్ర్యం తర్వాత రూపొందిన రాజ్యాంగం భిన్న మతాల, విశ్వాసాల, సంస్కృతులతో కూడినదిగా భారతదేశంమత ప్రాతిపదికన విద్వేష రాజకీయాలను నడిపే అవకాశం హిందూత్వ శక్తులకు ఉన్నది అంటే దానికి కారణం ప్రజల్లో ఇంకా మత ప్రాతిపదికన చీలికలు కొనసాగుతూ వుండడమే.' ఇలా భారతదేశ చారిత్రిక పరిణామ క్రమంలో తలెత్తిన ధోరణిగా హిందూత్వాను పరిగణించడం జరుగుతోంది.

# సిఎంఆర్ ఎఫ్‌తో పేదల జీవితాలకు భరోసా

అనకాపల్లి, అక్టోబర్ 13 (మనసులో మాట): అనకాపల్లి ఎం.పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను రైల్వే స్టాండింగ్ కమిటీ ఛైర్మెన్, అనకాపల్లి ఎంపీ డాక్టర్ సి ఎం రమేష్ అందజేశారు ఐదు మంది లబ్ధిదారులకు ఏడున్నర లక్షల రూపాయల విలు వ గల చెక్కులను అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ పంపిణీ చేశారఇటీవల మంజూరైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ సి ఎం రమేష్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఐదు మంది

**అనకాపల్లి ఎంపీ డాక్టర్ సి ఎం రమేష్ చే చెక్కులు**

లబ్ధిదారులకు మొత్తం 7,49,652 రూపాయలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్వయంగా అందజేశారు. సీఎం ఆర్ఎఫ్ పేదల జీవితాలకు భరోసా కల్పిస్తోందని, అత్యవసర వైద్య ఖర్చుల భారం నుంచి ఉపశమనం ఇస్తోందని, ప్రతి సామాన్యుడి ముఖంలో చిరునవ్వు పూయించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. కాగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# నకిలీ ఎన్ బ్రాండ్ నిరసనగా ర్యాలీ




విజయనగరం (మనసులో మాట) అక్టోబర్ 13:భీమిలి పట్టణంలో నకిలీ ఎన్ బ్రాండ్ కల్తీ మద్యం వల్ల ప్రజల ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీకి భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న వార్డ్ అధ్యక్షులు, మహిళా ఎంపీపీలు, జడ్పీటీసీలు, నాయకత్వం వహించారు. మహిళా నాయకులు, పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కూటమి ప్రభుత్వ మద్యం విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు.ఈ నిరసన ర్యాలీ భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద ప్రారంభమై, ఎక్సైజ్ కార్యాలయం వరకు ఉత్సాహంగా కొనసాగింది. అనంతరం ఎక్సైజ్ అధికారులకు భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి,విజయనగరం జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న వార్డ్ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు వినతి పత్రం అందజేశారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నకిలీ ఎన్‌బ్రాండ్ మద్యం సీసాలను పగలగొట్టి పార్టీ మహిళా విభాగం, కార్యకర్తలు నిరసన తెలిపారు. "కల్తీ మద్యం అరికట్టాలి", "నారా వారి సారా అరికట్టాలి", "కూటమి ప్రభుత్వం డౌన్ డౌన్" అంటూ నినాదాలతో కార్యాలయం పరిసరాలు మార్మోగాయి. కల్తీ మద్యం తయారీ, పంపిణీలో పాలుపంచుకున్న కూటమి ప్రభుత్వ నేతలను వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు

## డాక్టర్ కంచర్లను ఘనంగా సత్కరించిన సిటీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్

**విశాఖపట్నం (మనసులో మాట) అక్టోబర్ 13:** ప్రముఖ వ్యాపారవేత్త యుపకార్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కంచర్ల అచ్యుతరావుని, సిటీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్రిక ప్రతినిధులుమర్యాదపూర్వకంగా కలిసారు. విశాఖ మహానగరం ఎంవిపి కాలనీ ఉషోదయ కూడలిలో గల కంచర్ల మీడియా సంస్థ కార్యాలయంలో డాక్టర్ కంచర్ల అచ్యుత రావును కలిసి, భవిష్యత్తులో ఆయన చేపట్టనున్న అనేక అభివృద్ధి కార్యక్రమాల పై కూలంకుశంగా చర్చించారు. అలాగే కంచర్ల అచ్యుతరావు విశాఖ ప్రజలకు అందించిన అనేక స్వచ్ఛంద సేవలను మరోసారి గుర్తు చేసుకున్నారు. ఆయన మీడియా రంగంలోకి అడుగుపెడుతూ నూతనంగా ప్రారంభించబోతున్న కే టీవీ ఛానల్, కే టి వి ఎంటర్టైన్మెంట్ ఛానల్, మనసులో మాట తెలుగు దిన పత్రిక విజయవంతమై కంచర్ల మీడియా గ్రూప్ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అత్యున్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు.



ఈ సందర్భంగా డాక్టర్ కంచర్ల అచ్యుతరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిటీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీమంతుల మనోజ్ కుమార్ ఉపాధ్యక్షులు రేగిడి రూప గుణశేఖర్ ఈ కార్యక్రమానికి హాజరైన ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకి నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోండి: జిల్లా పౌరవేదిక అధ్యక్షుడు భీశెట్టి



**విజయనగరం,(మనసులోమాట),అక్టోబర్ 13:** :విజయనగరం జిల్లా ప్రజలకి నాణ్యమైన వైద్యం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పౌరవేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి జిల్లా కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డిని కోరారు సోమవారం కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందజేశారు భీశెట్టి మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధులు అధికంగా ఉన్నాయని స్థానికంగా ఉండే పి. హెచ్ .సి,సీహెచ్ సి,అర్బన్ పి. హెచ్.సి.ఏరియా ఆసుపత్రిల్లో నాణ్యమైన జవాబుదారితో కూడిన వైద్యం ప్రజలకు అందించాలని స్థానికంగా తొలిదశలో రోగాలు గుర్తించడానికి సరైన అవకాశాలు లేక ప్రజలు కొన్ని ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి దోపిడీకి గురవుతున్నారని ప్రైవేటు రోగ నిర్ధారణ కేంద్రాలు కూడా రోగులను పట్టి పీడిస్తున్నాయని వీటిపై జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని భీశెట్టి కోరారు జిల్లాలో 50 పీ. హెచ్.సి.లు,యూ పిహెచ్ సిలు,18 సీ. హెచ్.సీలు 5,ఏరియా ఆస్పత్రులు 3 ఉండగా ప్రజలు జిల్లా కేంద్ర ఆసుపత్రికి వచ్చేస్తున్నారని మండల స్థాయిలోనే మౌలిక సదుపాయాలు రోగులకు అందించ గలిగితే రోగులకు ఆర్థిక కష్టాలు ఉండవని అభిప్రాయ పడ్డారు,

## మారుతి పెట్రోరియా కొత్త కారు లాంచింగ్



పెందుర్తి మనసులో మాట అక్టోబర్ 13బీ పెందుర్తిలో గల మారుతి షోరూంలో కొత్త మోడల్ విక్టోరియా కారును, పెందుర్తి ఎస్సై భాస్కరరావు, ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ ఉల్లా చేతుల మీదుగా సోమవారం లాంచింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై భాస్కరరావు కాంగ్రెస్ నాయకుడు మాట్లాడుతూ మారుతి విక్టోరియా కారు మార్కెట్లో ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాంబాబు, హెచ్ఆర్ విలియమ్స్, ఆర్ ఎం సన్నీ గౌరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాంట్రాక్టు వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి.

**ఏఐటీయూసీ రాష్ట్రసమితి సభ్య రాలు భవాని**

**పెందుర్తి (మనసులోమాట),అక్టోబర్ 13:** విశాఖ జిల్లా వ్యాప్తంగా జిల్లా, ఏరియా కమ్యూనిటీ హెల్త్, అర్బన్ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న మెడికల్ కాంట్రాక్టు వర్కర్ల సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్రసమితి సభ్య రాలు భవాని డిమాండ్ చేశారు. ఈ మేరకుసోమవారం పెందుర్తి ఆసుపత్రి డిసిహెచ్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా జిల్లా నాయకులు నమ్మి లక్ష్మి, కె. లక్ష్మి మాట్లాడుతూ శానిటేషన్ కార్మికుల శ్రమ దోచుకొని జీతాలు, పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులు దోచుకున్న టీవీటీ కంపెని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోని వారిని బ్యాక్ లిస్ట్ లో పెట్టాలని డిమాండ్ చేశారు. శానిటేషన్ సెక్యూ రిటీ పెస్ట్ కంట్రోల్ విభాగాలలో నూతనంగా వచ్చిన కాంట్రాక్టర్ల కార్మికులు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. అలాగే 138వ జీవో ప్రకారం మార్గదర్శకాలు తయారుచేసి కార్మికులకు నష్టం కలిగించేలా టెండర్లు వేశారని .




కార్మికులకు 50 సంవత్సరాల వరకే ఉపయోగపరిమితి పెట్టారని, దాదాపు ఈ రంగాలలో కార్మికులు 20 ఏళ్ల నుంచి పని చేస్తున్నారని, వారిని 50 సంవత్సరాల పేరుతో తొలగించడం దుర్మార్గమని తెలిపారు. ఈ సమస్యలు తక్షణం పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్మికులు ఆకుల భవాని, గణేష్, మహేష్, లక్ష్మి, గురమ్మ, కుమారితో పాటు జిల్లాలో వివిధ ఆసుపత్రి కార్మికులు పాల్గొన్నారు

# 275 కిలోల గంజాయిని స్వాధీనం...

**అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన చోడవరం పోలీసులు**

**అనకాపల్లి, రూరల్ (మనసులో మాట) అక్టోబర్ 13:** అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలో భారీగా 13 లక్షల 75,000 ల రూ..విలువగల 275 కిలోల గంజాయి పట్టుబడిన ఘటనపై చోడవరం పోలీసులను, అనకాపల్లి సబ్-డివిజన్ డీఎస్పీ శ్రావణి ఆధ్వర్యంలో, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ అభినందిస్తూ ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ప్రధాన నిందితుడు వంతల దేవదాస్ తర్లగూడ గ్రామం, వనగుమ్మ పంచాయతీ, ముంచంగిపుట్టు మండలం, అల్లూరి సీతారాం రాజు జిల్లా వ్యక్తి అన్నారు.అతను ఒడిశా రాష్ట్రంలోని చిత్రకొండ ప్రాంతం నుండి గంజాయి తీసుకొచ్చాడు అన్నారు రాజస్థాన్ జోధ్పూర్ చెందిన



చంద్రభాన్ బిష్ణోయ్ తో సరుకు పంపించేందుకు ప్రణాళిక సిద్ధం చేశాడఈ క్రమంలో అతడు బిసోయి బిస్సాయి విజయ్ కుమార్‌లి %ూ% వంతల వెంకటరావు ఏ బుద్ద పైలట్లుగా ఉపయోగించుకున్నాడన్నారు వంతల దేవదాస్ 275 కిలోల గంజాయిని టాటా కురువు వాహనంలో 8 బాగ్‌లలో ప్యాక్ చేసి, ముంచంగిపుట్టు %-% పాడేరు %-% 12వ మైలు రాయి %-% కోణం మార్గం ద్వారా చోడవరం వైపు తరలిస్తుండగా, ఈనెల 12న సాయంత్రం సుమారు 4.00 గంటల సమయంలో చోడవరం పోలీసులు పట్టుకున్నారదీని నేపథ్యంలో చోడవరం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, 13 న నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు పంపించారు. గంజాయితోపాటు టాటా వాహనం, రెండు పల్సర్ బైక్ లు ఐదు సెల్ ఫోన్ లను వారి నుండి స్వాధీనం చేసుకున్నారుఈ ఆపరేషన్‌ను అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ మార్గదర్శకత్వంలో, సబ్ డివిజన్ డీఎస్పీ శ్రావణి ఆధ్వర్యంలో, చోడవరం సీఐ పీ.అప్పలరాజు, ఎస్ఐలు బి.నాగ కార్తీక్, బి.జోగారావు వారి సిబ్బంది ఆధునిక సాంకేతిక సహకారంతో విజయవంతంగా నిర్వహించారు.వారిని ఎస్పీ, డిఎస్పీలు అభినందించారు

## నకిలీ మద్యంపై వైయస్ఆర్ సిపి పోరుబాట




**పెందుర్తి,(మనసులోమాట),అక్టోబర్ 13:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆధ్వర్యంలో కల్తీ మద్యంపై వైసీపీ శ్రేణులు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టాయి. పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని దుర్గానగర్ లో ఎక్సైజ్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. సీనియర్ నాయకులతో కలిసి అన్నంరెడ్డి అదీప్ రాజ్ దుర్గానగర్ లో గల ఎక్సైజ్ %ఒ% ప్రోహిబిషన్ స్టేషన్ లో పెందుర్తి ఎక్సైజ్ ఎస్ఐ జి.శ్రీనివాస్ రావుకు, నకిలీ మద్యం అరికట్టాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

# ఉపాధి హామీ కూలీలకు ఇ కెవైసీ పూర్తిచేయాలి

**నవంబరు నెల నుండి ముఖ అధారిత హాజరు తప్పనిసరి జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**

అనకాపల్లి, **(మనసులో మాట) అక్టోబర్ 13:**

ఉపాధి హామీ కూలీలకు నవంబరు నెల నుంచి ముఖ అధారిత హాజరు తప్పనిసరి, అందుకు అవసరమైన ఇ-కెవైసీ వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయం నుండి మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఉపాధి హామీ పథకంపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ నిర్దేశించిన లక్ష్యాల పై, వాటి సాధనపై సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ నవంబరు నెల నుండి ఉపాధి హామీ కూలీలకు హాజరు వేయాలన్నా, వారికి డబ్బులు అందించాలన్నా ముఖ అధారిత హాజరు తప్పనిసరి అని అందువలన ఇ-కెవైసీ వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. నిర్దేశించిన లక్షాలు ప్రకారం పనులు పూర్తిచేయాలని తెలిపారు. ప్రతి మండలానికి ఒక మేజిక్ డ్రయిన్ పూర్తిచేయాలని, లక్ష్యం మేరకు ఉపాధి హామీ పథకం కూలీలను సమీకరించాలని, వారికి కనీస వేతనం అందేలా పనులు కల్పించాలని తెలిపారు. ఇంటి నిర్మాణాలకు సంబంధించి 90రోజుల పనిదినాలు కల్పించాలని తెలిపారు. పి ఎం ఎ వై 1.0 పథకం డిశంబరు 2025 నాటికి పూర్తికానున్నందున లబ్దిదారులు ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వియోగం చేసుకొనేలా, వారికి లబ్ది చేకూరేలా పనులు పూర్తిచేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా 2000 ఎకరాలలో పండ్ల మొక్కలు నాటడం లక్ష్యం కాగా లక్ష్యానికి మించి 2050 ఎకరాలలో పనులు చేయడం జరిగిందని వాటిని సంబంధిత యాప్ నందు నమోదుచేయాలని తెలిపారు. మండలాలకు మంజూరు చేసిన నీటి కుంటలు, పశువుల షెడ్లు పనులు మొదలు పెట్టి పూర్తిచేయాలని తెలిపారు. సోషల్ ఆడిట్ లో గుర్తించిన రికవరీలు వసూలు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమానికి జిల్లా స్థాయి కార్యక్రమం పాయకరావుపేట మండలం నామవరం గ్రామం లే అవుట్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున లే అవుట్ లో మౌలిక సదుపాయాలు పూర్తిచేయాలని సంబంధిత శాఖల అదికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమం నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో గృహనిర్మాణశాఖ ప్రోజెక్టు డైరెక్టరు శ్రీనివాస్, డుమా పిడి పూర్ణిమాదేవి, డిపిఒ సందీప్ ఇతర అదికారులు, మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.



**కెనరా బ్యాంక్ నూతన బ్రాంచ్ ప్రారంభించిన విజయవాడ సర్కిల్ హెడ్ జనరల్ మేనేజర్ విజయలక్ష్మి..**

**అనకాపల్లి రూరల్, (మనసులో మాట) అక్టోబర్ 13:** మండలకేంద్రమైన కశింకోట గ్రామంలో సోమవారం కెనరా బ్యాంక్ కశింకోట బ్రాంచ్ ను విజయవాడ సర్కిల్ హెడ్ జనరల్ మేనేజర్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులకు స్వయం శక్తి సంఘ సభ్యులకు విద్యార్థులకు అవసరమైన రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గృహ రుణాలు



బ్యాంకు మరిన్ని ప్రభుత్వ సేవలు అందించేందుకు ఈ బ్యాంకు సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కశింకోట శాఖ మేనేజర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, కెనరా బ్యాంక్ ఏజీఎం మధుసూదన్ రెడ్డి, కశింకోట బ్రాంచ్ మేనేజర్ మురళీకృష్ణ, ప్రముఖ వ్యాపారి కోలాటి నాగేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రి లో కిడ్నీ వ్యాధిగ్రస్తు లకు ఉచిత మందులు పంపిణీ

**అనకాపల్లి, (మనసులో మాట) అక్టోబర్ 13:**అనకాపల్లి ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రి లో సోమవారం కిడ్నీ వ్యాధిగ్రస్తు లకు ఉచిత మందులను ఆ హస్పెటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఆళ్ళ రామచంద్ర రావు తదితరులు పంపిణీ చేశారు. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కృషి ఫలితం గానే ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పేషెంట్లకు ప్రతి నెల 3500 రూపాయల విలువగల మందులు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించారని హాస్పటల్ డైరెక్టర్ ఆళ్ల రామచందరరావు తెలియజేశారు. ఇప్పటికే ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిలో ప్రస్తుతం ఐదు యూనిట్లు ఉన్నాయన్నారు. అదనంగా మరో రెండు యూనిట్లు ను శాసనసభ్యులు రామకృష్ణ మంజూరు చేయించారు. గతంలో అనకాపల్లి జిల్లా లో కిడ్నీ వ్యాధితో




బాధపడుతున్న వారు విశాఖపట్నం వెళ్లడం జరిగేది. అలాంటిది ఆర్థిక భారం ఇబ్బందులు గ్రహించి అనకాపల్లి లోనే డయాలసిస్ సెంటర్ ను అందుబాటు లోకి తీసుకురావడంతో ఈ వ్యాధి తో బాధపడుతున్న వారికి కావలసిన మందులను ఉచితంగా ఇవ్వడంతో ఆర్థిక భారం నుంచి ఉపశమనం కలుగుతుందని రామచంద్రరావు అన్నారు. ప్రతిరోజు కిడ్నీ డయాలసిస్ మూడు షిఫ్టులుగా జరుగుతుందని, ఒక్కొక్క షిఫ్ట్ లో ఐదుగురు పేషెంట్ల చొప్పున 15 మందికి ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రోజుకు 12 గంటలు డయాలసిస్ ప్రక్రియ జరుగుతుందని రామచంద్రరావు అన్నారు. ఈ కార్యక్రమం లో హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు, డయాలసిస్ సెంటర్ ఇంచార్జి వీర, హాస్పటల్ డైరెక్టర్స్ తాడి శాంతికుమారి, రామకృష్ణ, డాక్టర్ డి డి నాయుడు, ఉల్లింగల రమేష్, గొర్ల శేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోషణ అభియాన్ లో భాగంగా "సేవ్ గర్ల్ చైల్డ్" పై అవగాహన సదస్సు

**అనకాపల్లి రూరల్, (మనసులో మాట) అక్టోబర్ 13:**

తాళ్లపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని తాళ్లపాలెం డా. బి.ఆర్.అంబేద్కర్ గురుకులం (బాలికలు) నందు అంగన్వాడీ కేంద్రం నందు పోషణ అభియాన్ లో భాగంగా " సేవ్ గర్ల్ చైల్డ్ బాలికల సంరక్షణ, లింగవివక్షత రూపుమాపుటకై "అవగాహనా సదస్సు " డా.ఏ. మోహన్ కిషోర్ ఇంచార్జ్ వైద్యాధికారి, తాళ్లపాలెం పి. హెచ్. సి వారి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంల, డిప్యూటీ హెచ్.ఈ.ఓ ఆరోగ్యబోధకుడు," ఎం ఎస్ వి ప్రసాద్ ఆడపిల్లల సంరక్షణకై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, లింగనిర్ధారణ చట్ట(పి. సి.పి.ఎన్.డి.టి-1994) యాక్ట్ గూర్చి తెలిపారు. తర్వాత స్థానిక గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ జే. మెర్సీ ఆడపిల్లలను బాగా చదివించాలని,సరైన వివాహ వయస్సు (18 సం. నిండాక), అన్నారు.




బాల్యవివాహాల నష్టాలు తెలుపుతూ, బాలబాలికలను లింగాభేదం లేకుండాచూడాలని అన్నారు ఈ కార్యక్రమం లో ఎస్. చిలుకవేణి, పి. హెచ్.ఎన్.స్థానిక ఏ.ఎన్.ఎం బి.ఎస్. సునీత, అంగన్వాడీ కార్యకర్తలు,ఆరోగ్య కార్యకర్త పి. శివరామకృష్ణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల వేదికలో 55 ఫిర్యాదుల స్వీకరణ



**సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్., ఆదేశాలు**

అనకాపల్లి, అక్టోబర్ 13: (మనసులో మాట ) జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక ( కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ మొత్తం 55 ఫిర్యాదులను స్వీకరించారువాటిలో భూ తగాదాలు 28, కుటుంబ కలహాలు 6, ఇతర విభాగాలకు చెందినవి %-% 21 గా గుర్తించబడ్డాయిఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా సంబంధిత అధికారులకు ఆదేశిస్తూ"ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అన్నారు. 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలి అని తెలిపారు. చేపట్టిన చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలి," అని సూచించారుఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ "ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యం. ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు పూర్తి కట్టుబాటుతో పని చేస్తున్నారని అన్నాఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ , ఎస్బి శిరీష ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు



# దోమల లార్వా నివారణకు గంబూషియా చేపలు



అనకాపల్లి, అక్టోబర్ 13(మనసులో మాట):దోమల లార్వాను తినే గంబూషియా చేపలతో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చని జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణరావు తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ ప్రాంగణంలోని నీటి కొలనుల్లో గంబూషియా చేపలను వదిలారు. జిల్లాలో ఎంపిక చేసిన 295 నీటి నిల్వ కేంద్రాలు చెరువులు, కొలనులు, నూతులలో 1,30,000 గంబూషియా చేపలను విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నిర్మూలనలో యాంటీ లార్వా ఆపరేషన్ కీలకమని, గంబూషియా చేపలు ఈ ప్రక్రియలో ప్రధాన పాత్ర పోషిస్తాయని చెప్పారు. ఇవి నీటిలో మూడు నుంచి నాలుగు సంవత్సరాల వరకు జీవించి, దోమల లార్వాలను పూర్తిగా తినేస్తాయని వివరించారు.ఇళ్ల పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సాయంత్రం వేళల్లో వేపాకు పొగ వేయడం, రాత్రి సమయంలో దోమతెరలు వాడడం వంటి చర్యలు దోమకాటుకు నిరోధంగా ఉపయోగపడతాయని తెలిపారు. జ్వరాలు, సీజనల్ వ్యాధులు రాకుండా వ్యక్తిగత మరియు పరిసర పరిశుభ్రత పాటించాలని ఆయన సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యుల సలహా మేరకు పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సందీప్, ముఖ్య ప్రణాళికాధికారి రామారావు, జిల్లా మలేరియా అధికారి వరహాల దొర, సహాయ మలేరియా అధికారి తదితరులు పాల్గొన్నారు

# నకిలీ మద్యంపై వైయస్ఆర్ సిపి పోరుబాట

పెందుర్తి(మనసులోమాట) అక్టోబరు 13: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆధ్వర్యంలో కల్తీ మద్యంపై వైసీపీ శ్రేణులు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టాయి. పెందుర్తి నియోజకవర్గం







పరిధిలోని దుర్గానగర్ లో ఎక్సైజ్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. సీనియర్ నాయకులతో కలిసి అన్నంరెడ్డి అదీప్ రాజ్ దుర్గానగర్ లో గల ఎక్సైజ్ ప్రోహిబిషన్ స్టేషన్ లో పెందుర్తి ఎక్సైజ్ ఎస్ఐ జి.శ్రీనివాస్ రావుకు, నకిలీ మద్యం అరికట్టాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

# 22 నుంచి నవంబర్ 12 వరకు ఇచ్ఛాపురం నుండి హిందూపురం బస్సు జాతా బస్సు జాతాను జయప్రదం

విజయనగరం:(మనసులో మాట):అక్టోబర్ 13 ::ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగు బస్సు జాతాను జయప్రదం చేయాలని కోరుతూ అమర్ భవన్ నందు మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల వలరాజు మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుంచి నవంబర్ 12 వరకు ఇచ్ఛాపురం నుండి హిందూపురం వరకు విద్యారంగ సమస్యల పరిష్కారానికి బస్సు జాత కొనసాగుతుందని తెలియజేశారు ముఖ్యంగా పిపిపి పేరుతో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్న కూటమి ప్రభుత్వం ఆలోచనలను విరమించుకోవాలని ప్రభుత్వ వైద్య పేదలకి అందజేయాలని ఆలోచన ఉంటే నారాయణ ,గీతం,విట్ కళాశాలలో పిపిపి విధానం అమలు చేయాలని సవాల్ విసిరారు డిగ్రీ , ఇంజనీరింగ్,పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందక ఉద్యోగ, ఉపాధి లేక ఫీజు రీయింబర్స్మెంట్ పూర్తిస్థాయిలో విడుదల కాక విద్యార్థుల నరకయాతన అనుభవిస్తున్నారని బీసీ ఎస్సీ ఎస్టీ వసతి గృహాలు సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయని సొంత భవనాలు




లేక పాము కాట్లతో, విష జ్వరాలతో మరణిస్తున్నారని కురుపాంలో 150 మంది విద్యార్థుల గుర్తై ఇద్దరు విద్యార్థులు చనిపోయి 20 మంది విద్యార్థులు కేజీహెచ్ పాల్కెతే ఈ ప్రభుత్వానికి మంత్రులకు ఎమ్మెల్యేలకు ఎంపీలకు చీమకుట్టినట్లు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐఎస్ఎఫ్ బస్ జాత ఈనెల 23వ తేదీన బొబ్బిలి సభ విజయనగరం 24వ తేదీన బహిరంగ సభ నిర్వహించుకోబోతున్నామని ఈ బస్సు జాతాలో విద్యార్థులకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.నాగభూషణం సహాయ కార్యదర్శి పి. గౌరీ శంకర్ ఉపాధ్యక్షులు ఎ.సుమన్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఎస్.భాను ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు రాము, ప్రవీణ్, రమేష్ ,సత్యనారాయణ కిరణ్ ,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు

# జిఎస్టిపై అవగాహన పెంచుకోవాలి

**జాయింట్ కమిషనర్ నిర్మలాజ్యోతి**

విజయనగరం:(మనసులో మాట):అక్టోబర్ 13::తగ్గించిన జిఎస్టి శ్లాబులపై ప్రతీఒక్కరూ అవగాహన పెంచుకోవాలని వాణిజ్యపన్నులశాఖ జాయింట్ కమిషనర్ జి.నిర్మలాజ్యోతి కోరారు. అన్నివర్గాలకు మేలు చేసేలా జిఎస్టి శ్లాబులను నాలుగు నుంచి రెండుకు ప్రభుత్వం తగ్గించిందని, దీనివల్ల సామాన్యులకు అవసరమయ్యే వస్తు, సేవలు గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు. ఈ ఫలాలను వినియోగదారులకు అందించే ఉద్దేశ్యంతో విస్తృత ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. దీనిలో భాగంగా సోమవారం మహారాజా డిగ్రీ కళాశాలలో సెమినార్ను నిర్వహించామని, బైక్ ర్యాలీ అనంతరం మహారాజ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో స్వదేశీ మేళాను ఏర్పాటు చేశామని తెలిపారు.జిఎస్టిపై అవగాహనా కార్యక్రమాల్లో భాగంగా, జిల్లా కార్మికశాఖ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో సూపర్ జిఎస్టి-సూపర్సేవింగ్స్ మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని కోటవద్ద జిల్లాపరిషత్ సిఈఓ బివి సత్యనారాయణ జెండాఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో ప్ల కార్డులు ప్రదర్శించారు. కార్మికశాఖ డిసిఎల్ ప్రసాదరావు



మాట్లాడుతూ, జిఎస్టిపై అవగాహనా కార్యక్రమాల్లో భాగంగా తమ శాఖ ఆధ్వర్యంలో అన్ని నియోజకవర్గాల్లో సోమవారం మోటార్ సైకిల్ ర్యాలీలను నిర్వహించినట్లు తెలిపారు. తగ్గించిన జిఎస్టిపై ప్రతీఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. దీనివల్ల వస్తుసేవల ధరలు తగ్గి, చాలావరకు ప్రజలకు ఆదా అవుతుందని అన్నారు. ఈ తగ్గిన మొత్తాన్ని పొదుపు చేసుకోవాలని సూచించారు. జిఎస్టి తగ్గింపు ప్రయోజనాలను ప్రజలకు అందించేందుకు చైతన్య కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.నల్లనయ్య, సంగీత కళాశాల ప్రిన్సిపాల్ మండపాక నాగలక్ష్మి, ఏసిటిఓలు, కార్మికశాఖ అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు

# పిజిఆర్ఎస్ కు మండల, మున్సిపల్ స్థాయి అధికారులుహాజరు కావాల్సిందే

**::జిల్లా కలెక్టర్ స్ట్రాంగ్ వార్నింగ్**

విజయనగరం:(మనసులో మాట): అక్టోబర్ 13:: జిల్లాలో పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్ల్ సిస్టమ్ కార్యక్రమం కు జిల్లా అధికారులతో పాటు మండల మరియు మున్సిపల్ స్థాయి అధికారులు వీడియో కాన్ఫెరెన్స్ లేదా జూమ్ లింక్ ద్వారా తప్పనిసరిగా హాజరు కావాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి స్పష్టం చేసారు. సోమవారం కలెక్టరెట్ సమావేశ మందిరం లో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో మరింత సమర్థత, పారదర్శకత చూపాలని సూచించారు. ఫిర్యాదుల రి ఓపెనింగ్ ఎక్కువగా ఉన్నాయని, రెండు వారాలలో ఫిర్యాదుల రీఓపెనింగ్ శాతం గణనీయంగా తగ్గేలా చర్యలు తీసుకోవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రతి ఫిర్యాదు దారుడికి సక్రమమైన ఎండార్స్మెంట్ ఇవ్వడం, అందులో సంబంధిత రూల్ పొజిషన్ స్పష్టంగా పేర్కొనడం తప్పనిసరి అని కలెక్టర్ తెలిపారు. ఎండార్స్మెంట్లు నిర్లక్ష్యంగా ఇస్తే చర్యలు



తప్పవని హెచ్చరించారు.ప్రతి రోజుకు కనీసం 60 కాల్స్ చేసి ఫిర్యాదు దారుల నుండి ఫీడ్బ్యాక్ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రీ ఆడిట్, ఆడిట్ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించాలన్నారు.అధికారులు తమ పనితీరులో బిహేవియర్ లాప్సెస్, ప్రొసీజరల్ లాప్సెస్ వంటి లోపాలు చోటుచేసుకోకుండా జాగ్రత్త వహించాలని ఆయన ఆదేశించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా, విధి నియమాల ప్రకారం వ్యవహరించాలని సూచించారు. ఈవారం 184 ఫిర్యాదులు:ఈవారం రెవెన్యూ కు సంబంధించి 69 ఫిర్యాదులు రాగా, డిఆర్డిఏ కి సంబంధించి 28, డిపిఓ కు సంబంధించి 13, మున్సిపాలిటీలకు సంబంధించి 13, జిఎస్డబ్ల్యూఎస్ 21, ఇతర శాఖలతో కలిపి 184 ఫిర్యాదులు అందాయి.ఈ పిజిఆర్ఎస్ లో డిఆర్ఓ ఎస్. శ్రీనివాసమూర్తి, ప్రత్యేక ఉపకలెక్టర్లు మురళి, వెంకటేశ్వరరావు, నూకరాజు, ప్రమీల గాంధీ, రాజేశ్వరి, కళావతి ఫిర్యాదుల స్వీకరించిన వారిలో ఉన్నారు. జిల్లా అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పి హెచ్ సీ వైద్యులకు 23శాతం ఇన్ సర్వీస్ కోట కల్పించాలి

**యునైటెడ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి సిహెచ్ సత్యనారాయణ**



అనకాపల్లి రూరల్, అక్టోబర్ 13,(మనసులో మాట)

పి హెచ్ సి వైద్యుల న్యాయవంతమైన డిమాండ్ల కోసం చేస్తున్న పోరాటానికి కశింకోట సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి యునైటెడ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి విచ్చేసి మాట్లాడారు. పీ హెచ్ సీ వైద్యులకు గతంలో మాదిరిగా 23% ఇన్ సర్వీస్ కోట కల్పించాలని ప్రమోషన్ పాలసీ వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. పైసలు చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం ఒక పరిష్కారం కనుక్కొని సమ్మెను వేగవంతంగా విరమించే దిశగా చర్యలు తీసుకోవాలని తమ డిమాండ్ తెలిపారు. ఈ సమ్మెలో సిబ్బంది మొత్తం పాల్గొన్నారు. కార్యక్రమంలో యు వి ఎస్ ఎన్ ఫణి భూషణ్ , టి మురళీకృష్ణ, కే శివాజీ, పి విజయలక్ష్మి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

**అలరించిన చిన్నారులు**

# గ్లామ్ రన్ వే డాన్స్ టోపియా



-ఎంవిపి కాలనీ(విశాఖ) : వీరు మామ బ్రాండ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని ఒక ప్రవేటు హోటల్లో నిర్వహించిన గ్లామ్ రన్ వే, డాన్స్ టోపియా కార్యక్రమ మెగా ఫైనల్ ఆహుతులను అలరించింది. మూడు సంవత్సరాల నుంచి పద్నాలుగు సంవత్సరాల పిల్లలు ఇండియన్ ట్రెడిషన్, షాపర్స్ స్టాప్ బీచ్, అల్ట్రా స్టైలిష్ దుస్తులలో మెరిసారు. డాన్స్ టోపియాలో సోలో గ్రూప్ విభాగాలలో చిన్నారులు నృత్యాలతో అలలరించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా హేమలత రెడ్డి, సంతోష్, ప్రీతీ వ్యవహరించారు. అనంతరం నిర్వాహకుడు వీరు మామ మాట్లాడుతూ ఈ చిట్టి మోడల్స్ తో ప్రత్యేక క్యాలెండరు రూపొందిస్తామని తెలిపారు. విజేతలకు సిరి మెకోవర్స్ సౌమ్య, నైరా గోల్డ్ మనోజ్ అవార్డులతో పాటు కిరిటాలు బహుకరించారు.

**శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకున్న**

# శ్రీమద్ ఆండవన్ శ్రీ పౌండరీకపురం స్వామి



**సింహాచలం (మనసులో మాట)అక్టోబర్ 13:** భారతదేశంలోని అత్యంత ప్రాచీనమైన, వైభవోపేతమైన వైష్ణవ క్షేత్రాలలో ఒకటైన శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలం ను శ్రీరంగంలోని శ్రీమద్ ఆండవన్ శ్రీ పౌండరీకపురం స్వామి ఆశ్రమం, శ్రీరంగం %-% పీఠాధిపతి స్వామీజీ వారి సింహాచల అప్పన్న స్వామివారిని దర్శించుకున్నారుస్వామీజీ వారి ఆలయ ప్రవేశ సమయంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, ఆలయ పర్య వేక్షణాధికారి కె.వెంకటేశ్వరావు పి ఆర్ ఓ నాయుడు భక్తి పూర్వకంగా వేద పండితులు వేదఘోషాలతో స్వాగతం పలికారు.అనంతరము స్వామీజీ వారి శిష్య బృందంతో స్వామివారి దర్శనం చేసుకున్నారు.స్వామి వారిని దర్శించిన అనంతరం దేవస్థానం అధికారులు వేదాశీర్వచనం అందజే శారు. తరువాత ఆలయ పరంపర ప్రకారం శ్రీస్వామీజీ వారి ని స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి, ప్రసాదాలు అం దజేశారు.అనంతరము స్వామీజీ వారు సింహాచలం క్షేత్రం యొక్క పురాతన వైభవం, నిత్య సేవలు భక్తుల విశ్వాసం గురించి ప్రశంసిస్తూ, దేశవ్యాప్తంగా హరి భక్తిని వ్యాప్తి చేయాలని ఆశీర్వదించారుదేవస్థాన అధికారులు స్వామి వారికి సత్కార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థాన ప్రధాన ఆలయానికి శ్రీమద్ ఆండవన్ స్వామీజీ విచ్చేసినందుకు మేము ధన్యులమయ్యాం. ఈ దివ్య దర్శనం ద్వారా సింహాచల క్షేత్రానికి మరింత ఆధ్యాత్మిక శోభ చేకూరింది" అని పేర్కొన్నారు.

**దోమల లార్వా తినే గంబూషియా చేపలుతో**

# మలేరియా, డెంగ్యూ వ్యాధులు అరికట్టవచ్చు..

అనకాపల్లి రూరల్, అక్టోబర్ 13(మనసులో మాట):

దోమల లార్వాను తినే గంబూషియా చేపలతో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మలేరియా అధికారులు సిహెచ్ గీత సత్య ప్రసాద్ అన్నారు . సోమవారం బయ్యవరం గ్రామ పరిధిలో నీరు నిల్వ ఉన్న చెరువులలో గ్రామ టిడిపి నాయకులు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే రెహమాన్ ( బాబర్) ఆధ్వర్యంలో గంబూషియా చేపలను వదిలారు. జిల్లాలో ఎంపిక చేసిన 295 నీటి నిల్వ కేంద్రాలు చెరువులు, కొలనులు, నూతులలో 1,30,000 గంబూషియా చేపలను విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ఆరోగ్య సిబ్బంది మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నిర్మూలనలో యాంటీ లార్వా ఆపరేషన్ కీలకమని, గంబూషియా చేపలు ఈ ప్రక్రియలో ప్రధాన పాత్ర పోషిస్తాయని చెప్పారు. ఇవి నీటిలో మూడు నుంచి నాలుగు సంవత్సరాల వరకు జీవించి, దోమల లార్వాలను పూర్తిగా తినేస్తాయని వివరించారుఇళ్ల పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని



సూచించారు. సాయంత్రం వేళల్లో వేపాకు పొగ వేయడం, రాత్రి సమయంలో దోమతెరలు వాడడం వంటి చర్యలు దోమకాటుకు నిరోధంగా ఉపయోగపడతాయని తెలిపారు. జ్వరాలు, సీజనల్ వ్యాధులు రాకుండా వ్యక్తిగత మరియు పరిసర పరిశుభ్రత పాటించాలని ఆయన సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యుల సలహా మేరకు పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజన కార్మికులు, స్కూల్ ఆయాల..జీతాల కొరకు కై ధర్నా

**అనకాపల్లి రూరల్ (మనసులో మాట)అక్టోబర్ 13:**

డిఇఓ ఆఫీస్ వద్ద పెండింగ్ బిల్లులు వేతనాలు చెల్లించాలని ఏ పి మధ్యాహ్న బోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు, పారిశుధ్య కార్మికులు స్థానిక డిఇఓ ఆఫీస్ దగ్గర సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో . ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గూనూరు వరలక్ష్మి మాట్లాడుతూ కార్మికులకు ప్రతినెల వేతనాలు చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతుందని, ఈ పథకంలో వంటరి మహిళలు, పేద మహిళలు పని చేస్తున్నారని, ప్రతినెల వేతనాలు ఇవ్వకపోతే ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. అలాగే డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు సకాలంలో బిల్లులు చెల్లించడం లేదని, దీనివల్ల కార్మికులు అప్పులు ఊబిలో కూరుకుపోతున్నారని, మానసిక ఒత్తిడి లోనవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రమాద బీమా సౌకర్యం కల్పించడంతోపాటు, ఉద్యోగ భద్రత, కనీస




వేతనాలుఇవ్వాలని, గ్యాస్ ప్రభుత్వ మే సరఫరా చేయాలని, కనీసవేతనాలు అమలు చేయాలని, రాజకీయ వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలని,9,10 తరగతులకు వంట చేస్తున్న కార్మికులకు వేతనాలు నిర్ణయించి అమలు చేయాలని, కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని,ప్రతి 100 మందికి ఒక వర్కర్ ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి ,ఎస్ కే బిబి, సుభద్ర , శానిటేషన్ కార్మికులు, యూనియన్ జిల్లా కార్యదర్శి పి జానకి, అధ్యక్షు రాలు కే శివలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు రవి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

# అన్ని హంగులున్న వినోదాత్మక చిత్రం 'కె - రాంప్'



- కుటుంబాలతో థియేటర్ కి రప్పిస్తుంది : కిరణ్ అబ్బవరం
- ఘటోత్కచుడు లాంటి పాత్రలు చేయాలని ఉంది

**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 13:** అన్ని హంగులతో కూడిన వినోదాత్మక చిత్రంగా 'కె - రాంప్' చిత్రం రూపొందిందని చిత్ర హీరో కిరణ్ అబ్బవరం చెప్పారు. సినిమా ఆద్యంతం స్పీడుగా నడుస్తుందని అందుకే రాంప్ అని పెట్టినట్లు తెలిపారు. హాస్య మూవీస్ పతాకంపై జైన్స్ నాని దర్శకత్వంలో రాజేష్ దండా నిర్మించిన 'కె - రాంప్' సినిమా ఈ నెల18న దీపావళి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్ లో భాగంగా రాజమండ్రి వచ్చిన కిరణ్ అబ్బవరం స్థానిక హోటల్ షెల్టాన్ లో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సినిమా టీజర్, ట్రైలర్ కి మంచి స్పందన వచ్చిందన్నారు. యుక్తి తరేజా, నరేష్, సాయికుమార్, అలీ, వెన్నెల కిషోర్, అజయ్ అనన్య, తదితరులు నటించిన ఈ సినిమా మాస్ కామెడీ ఎంటర్ టైనర్ గా అన్ని వర్గాలను ఆకట్టుకుంటుందని కిరణ్ అబ్బవరం చెప్పారు. బాలయ్య సాంగ్ తో ఎంట్రీ ఉంటుందని ఆయన తెలిపారు. పండగ సీజన్ కావడంతో కుటుంబ సమేతంగా వీక్షించాలనుకునేవాళ్లంతా ఖచ్చితంగా ఈ సినిమాకు వస్తారన్న నమ్మకం ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సినిమాటోగ్రఫీ సతీష్ రెడ్డి, ఎడిటర్ చోటా కే ప్రసాద్, సంగీతం చైతన్ భరద్వాజ్ సినిమాకు మంచి రెస్పాన్స్ తెచ్చారని తెలిపారు. ఘటోత్కచుడు వంటి పాత్రలతో కూడిన సినిమా చేయాలని ఉందని ఒక ప్రశ్నకు సమాధానంగా కిరణ్ అబ్బవరం తెలిపారు. చెన్నై లవ్, ఉగాది రోజు టైటిల్స్ తో సినిమాలు చేస్తున్నానని మరో మూడు సినిమాలు కూడా చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎంత ప్రమోషన్ చేసినా, ఈ రోజుల్లో ప్రేక్షకులను థియేటర్ కి రప్పించడానికి ఎంత ప్రయత్నించినా రావడం చాల కష్టంగా మారిందని మరో ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. ఓటీటీ ఫ్లాట్ ఫారం బాగానే ఉందని చెప్పారు.

## అర్జీల పరిష్కారం కోసం వ్యక్తిగత బాధ్యత వహించాలి

- పీజీఆర్ఎస్ ద్వారా ప్రజా సమస్యల అర్జీలు స్వీకరణ
- కలెక్టరేట్ లో స్వీకరించిన 137 అర్జీలు
- కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 13:** ప్రజలకు తమ సమస్యలను సులభంగా, సమయం ఖర్చు లేకుండా క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉన్న సంబంధిత అధికారుల వద్దకు నేరుగా చేరవేయడం ద్వారా పరిష్కారం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రతి అర్జీ సంబంధిత శాఖాధికారుల సమగ్ర పరిశీలనలోకి వెళ్లి, వేగవంతంగా పరిష్కారం చూపించబడుతుందన్నారు. సమస్యల పరిష్కారంలో ప్రతి అధికారి వ్యక్తిగత బాధ్యత (జవాబుదారీతనం) కలిగి ఉండటం ముఖ్యం అన్నారు. పౌరులు 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఏ సమయంలోనైనా తమ సమస్యలను తెలియచేయవచ్చు అని తెలియజేశారు. తూర్పు గోదావరి కలెక్టరేట్ లో సోమవారం ప్రజా గ్రీవెన్స్ రీడ్రెస్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ద్వారా మొత్తం 137 అర్జీలు స్వీకరించామని తెలిపారు. అందులో రెవెన్యూ 48, పంచాయత్ రాజ్ - గ్రామీణాభివృద్ధి 34, హౌమ్ 16, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 8, శక్తి 5, మానవ వనరులు (పాఠశాల విద్య) 3, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం - పౌర సరఫరాలు 2, ఆరోగ్యం, వ్యవసాయం అనుబంధ శాఖలకు సంబంధించిన అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. అర్జీలను పరిశీలించిన కలెక్టర్.. పీజీఆర్ఎస్ ద్వారా అందిన అన్ని అర్జీలను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, పరిష్కార మార్గాలను చూపించడంలో వ్యక్తిగత బాధ్యత వహించమని ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కే భాస్కర్ రెడ్డి, ఎంఆర్ఆర్ ప్రేమ్ కుమార్, పీ భాగ్యవతి, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి ఎల్ అప్పలకొండ, నార్త్ జోన్ డీఎస్పీ శ్రీకాంత్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు నియోజకవర్గం పరిశీలకులుగా తణుకు శాసనసభ్యులు ఆరమిల్లి రాధాకృష్ణ



**తణుకు (మనసులో మాట), అక్టోబరు 13:** ఈ నెల 16న ఓర్వకల్లు మండలం, నన్నూరులో నిర్వహించనున్న 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ విచ్చేస్తున్న నేపథ్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిశీలకులుగా తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ కి బాధ్యతలు అప్పగించడమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు బి. జయనాగేశ్వర్ రెడ్డి, కూటమి నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## చంద్రబాబు చిత్రపటానికి మద్యాభిషేకం!



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 13:** రాష్ట్రంలో విచ్చలవిడిగా చలామణి అవుతున్న నకిలీ మద్యాన్ని అరికట్టాలని డిమాండు చేస్తూ వైఎస్సార్ సీపీ మహిళా విభాగం రాజమండ్రిలో వినూత్న నిరసన తెలిపింది. సోమవారం రాజమండ్రి రామాలయం సెంటర్లో మానవహారం, నకిలీ మద్యం బాటిళ్ళతో ప్రదర్శన నిర్వహించారు. సీఎం చంద్రబాబు చిత్ర పటానికి మహిళలు మద్యాభిషేకం చేశారు. ఎక్సైజ్ కార్యాలయం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రంలో చలామణి అవుతున్న నకిలీ మద్యం స్కామ్ పై సీబీఐ దర్యాప్తు జరపాలని ఈ సందర్భంగా వైసీపీ మహిళా విభాగం సభ్యులతో పాటు, మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండు చేశారు.

# 17 నుంచి రైతు సేవా కేంద్రాల ద్వారా ఖరీఫ్ ధాన్యం సేకరణ



- జిల్లాలో 221 కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేశాం
- కలెక్టరేట్ లో కరపత్రాలు ఆవిష్కరించిన కలెక్టర్ కీర్తి చేకూరి, జేసీ వై మేఘా స్వరూప్



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 13:** తూర్పు గోదావరి జిల్లాలో రైతు సేవా కేంద్రాల (ఆర్ఎస్కేలు) ద్వారా ధాన్యం కొనుగోలు కార్యక్రమం ఈ నెల 17 నుండి ప్రారంభం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు. జిల్లాలో మొత్తం 221 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జేసీ వై మేఘా స్వరూప్ తెలియజేశారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖరీఫ్ సీజన్ 2025-26 ధాన్యం సేకరణ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు విధానం, కనీస మద్దతు ధర (ఎంఎస్పీ), నాణ్యతా ప్రమాణాలు, సిబ్బంది బాధ్యతలపై రైతులకు అవగాహనా కరపత్రాలను కలెక్టర్ కీర్తి చేకూరి, సంయుక్త కలెక్టర్ వై మేఘా స్వరూప్ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ఏ రైతు కూడా కనీస మద్దతు ధర కంటే తక్కువకు తన పంటను అమ్మాల్సిన అవసరం లేదన్నారు. దళారులు, మధ్యవర్తులు లేకుండా రైతు సేవా కేంద్రాల ద్వారానే ధాన్యం కొనుగోలు జరుగు తుందన్నారు. ప్రతి దశలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు తప్పని సరిగా తమ ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాలు ద్వారా మాత్రమే విక్రయించాలని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. జేసీ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తామని తెలిపారు. ఈ నెల 17న ప్రజా ప్రతినిధుల సమక్షంలో జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఈ -పంటలో నమోదు చేసుకున్న రైతుల నుండి మాత్రమే ధాన్యం కొనుగోలు జరుగుతుందని వెల్లడించారు. ప్రతి రైతు కనీస మద్దతు ధర పొందేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా కంట్రోల్ రూమ్ (1967 / 8309487151) ను సంప్రదించవచ్చునని జేసీ వై మేఘా స్వరూప్ తెలిపారు.

**రైతన్నలకు విజ్ఞప్తి..**

రైతన్నలు నాణ్యతా ప్రమాణాలకు లోబడే విధంగా తమ ధాన్యాన్ని సిద్ధం చేసుకోవాలి. ఆర్ఎస్కే నుంచి జారీ చేసిన కూపన్ ఆధారంగా మాత్రమే ధాన్యం సేకరణ జరుగుతుంది. ధాన్యం విక్రయించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ మిల్లర్‌ను సంప్రదించవల సిన అవసరం లేదు. ప్రభుత్వం జమ చేసే మొత్తమంతా నేరుగా రైతు ఖాతాలో జమ అవుతుంది. ఎవరికైనా సమస్యలు, ఆలస్యం లేదా ఫిర్యాదులు ఉన్నా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1967 లేదా జిల్లా కంట్రోల్ రూమ్ 8309487151 ను సంప్రదించవచ్చు. ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) ప్రకారం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయబడుతుంది. ఖరీఫ్ సీజన్ 2025-26కు గ్రేడ్ 'ఏ' రకానికి రూ.2389లు, సాధారణ రకానికి రూ.2369లు క్వింటాల్‌కు నిర్ణయించబడింది.

**ఆర్ ఎస్ కే సిబ్బందికి సూచనలు..**

రైతు సేవా కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే వ్యవసాయ సహాయకులు, సాంకేతిక సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తమ విధులు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహిం చాలి. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రతి దశలో నాణ్యతా పరీక్షలు కచ్చితంగా చేయాలి. రైతులకు స్పష్టమైన సమాచారం ఇవ్వడంలో విఫలమవకూడదు. కూపన్లు, షెడ్యూల్ వివరాలు, చెల్లింపులు, రవాణా సదుపాయాలు పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలి. ధాన్యం కొనుగోలు రికార్డులు, చెల్లింపుల వివరాలు ఆర్ఎస్కే వద్ద స్పష్టంగా ప్రదర్శించాలి. ఈ కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమంలో డీఆర్ఓ టీ సీతారామమూర్తి, జిల్లా పౌర సరఫరా అధికారి వీ పార్వతి, జిల్లా మేనేజర్ (సీఎస్) బీ గణేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉదయ్‌పూర్‌లో రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ పర్యటన



**నిడదవోలు (మనసులో మాట), అక్టోబరు 13:** అక్టోబర్ 14, 15 తేదీల్లో రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్‌లో రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ పర్యటన. దేశంలో ప్రపంచవ్యాప్తంగా పోటీ పడగల 50 పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధి, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల కల్పన కోసం ఉద్దేశించిన జాతీయ మిషన్ పై చర్చించేందుకు ఏపీ ప్రభుత్వం తరపున ప్రతినిధిగా మంత్రి కందుల దుర్గేష్ వెళ్లనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులు, పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ 2025-26 ప్రకటనల అమలుపై రాష్ట్ర విజన్‌ను సమర్పించనున్న, జాతీయ మిషన్ క్రింద ఆంధ్రప్రదేశ్ తరపున ఉన్న ప్రతిపాదనలను వివరించనున్న మంత్రి దుర్గేష్. ఆయా రాష్ట్రాల్లో ఎంపిక చేసిన ప్రధాన పర్యాటక గమ్యస్థానాలను రాష్ట్రాల భాగస్వామ్యంతో 'ఛాలెంజ్ మోడ్' లో అభివృద్ధి చేయనున్న కేంద్రం. పర్యాటక సౌకర్యాలు, పరిశుభ్రత, మార్కెటింగ్ ప్రయత్నాలతో సహా సమర్థవంతమైన గమ్యస్థాన నిర్వహణ కోసం రాష్ట్రాలకు పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలు అందించనున్న కేంద్రం. పర్యాటక ప్రాంతాల మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన భూమిని అందించనున్న రాష్ట్రాలు. జాతీయ మిషన్ లక్ష్యాలను సాధించేందుకు, ప్రైవేట్ పెట్టుబడులు, స్థానిక ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం తీసుకోనున్న చర్యలను వివరించనున్న మంత్రి దుర్గేష్. రాష్ట్ర పర్యాటక శాఖలో అవలంభిస్తున్న విధానాలు, పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లకు అందిస్తున్న ప్రోత్సాహకాలను వెల్లడించనున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్రంలో పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయడం, పర్యాటకులకు అద్భుత అనుభవాలను కల్పించే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం పని చేస్తున్న తీరును మంత్రి దుర్గేష్ వెల్లడిస్తారు. 2030 నాటికి ఆసియాలోనే అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానాలలో ఏపీని ఒకటిగా నిలిపేందుకు తీసుకోనున్న చర్యలను మంత్రి దుర్గేష్ తెలుపుతారు.

# రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలి

- వైసీపీ జిల్లా కోఆర్డినేటర్ల సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 13:** రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని మాజీ మంత్రి, తూర్పు గోదావరి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం తూర్పు గోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ల సమావేశం రాజమండ్రి రూరల్ బొమ్మూరులోని జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన చెల్లుబోయిన మాట్లాడుతూ 'రచ్చబండ' కార్యక్రమం ప్రతి నియోజకవర్గం లో షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే బాధ్యత మనమే తీసుకోవాలని అన్నారు. దీనివల్ల ప్రజలలో మనపైనా, మన పార్టీపైనా పూర్తి విశ్వాసం ఉంటుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల ను పట్టించుకోవడం లేదని, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా వదిలేసిందన్నారు. తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితులలో ప్రజలు ఉన్నారన్నారు. వైసీపీ పూర్తి భరోసా ఇచ్చి ప్రజల సమస్యల పరిష్కార దిశగా మన పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా పరిశీలకులు తిప్పల గురు మూర్తి రెడ్డి, మాజీ హోం మినిస్టర్ తానేటి వనిత, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, మాజీ ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, తలారి వెంకట్రావు, రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, సబ్బెళ్ళ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా అర్జీలను పరిష్కరించండి

**అధికారులకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశాలు - పీజీఆర్ఎస్ కు 353 అర్జీలు**



**కాకినాడ (మనసులో మాట), అక్టోబరు 13:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కారించా లని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జేసీ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీషా, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, సీపీవో పీ త్రినాథ్, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్ శ్రీధర్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసు లతో కలిసి హాజరై కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం, ఆటో డ్రైవర్ల సేవలో వంటి అంశాలకు చెందిన మొత్తం 353 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అందిన దరఖాస్తులు, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఆయా శాఖల్లో నమోదైన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి రాలేని అర్జిదారులు, వారి యొక్క అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు వారి యొక్క అర్జీల యొక్క స్థితి తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్... ఎమ్మెల్యే ఆదిరెడ్డికి ఆర్‌యూపీపీ కృతజ్ఞతలు



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 13:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిట్ పరిషత్ (ఆర్‌యూపీపీ) తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి శాఖ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్‌యూపీపీ చిర కాలంగా భాషా పండితులు ఎదుర్కొంటున్న డీఈఓ పూల్ సమస్యను కూటమి ప్రభుత్వం సరిచేసి పదోన్నతులు కల్పించి, భాషా పండితులందరినీ ఇకపై స్కూల్ అసిస్టెంట్‌లుగా మార్పు చేయడాన్ని హర్షిస్తూ తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఆర్‌యూపీపీ జిల్లా అధ్యక్షుడు పెరవలి ఏసుబాబు, ప్రధాన కార్యదర్శి మెహరున్నీషాబేగం, రాష్ట్ర సభ్యులు ఎం కామేశ్వరరావు, ఎంవీవీఎస్ఎన్ మూర్తి, జిల్లా సభ్యులు ఎ జగదీష్, పొన్నాడ విజయకుమార్ తదితరులు లోకేష్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపిన వారిలో ఉన్నారు.

# కౌలు రైతులకు రుణాల మంజూరులో పారదర్శకత

- ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలి
- తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాలు



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 13:** జిల్లాలో కౌలు రైతులు కూడా భూమి యజమానులతో సమానంగా పంట రుణాలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో 7వ జిల్లా కోఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ (డీసీడీసీ) సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రైతులకు రుణాల మంజూరులో ఎదురవుతున్న అడ్డంకులు, భూముల మార్టిగేజ్ ప్రక్రియ, కౌలు రైతుల గుర్తింపు వంటి అంశాలను సమీక్షించారు. కౌలు రైతులకు సకాలంలో పంట రుణాలు అందేలా సహకార సంస్థలు, బ్యాంకులు సమన్వయంగా పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. యజమాని రైతులు ఉన్న చోట కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వడం తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. రుణాల మంజూరులో పారదర్శకతతో పాటు ఎన్పీఏ లు లేకుండా ఒక సమగ్ర ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని ఆదేశించారు. భూములపై మార్టిగేజ్ ప్రక్రియ సులభతరం చేయాలని, సహకార సంఘాలు రైతులకు మార్గదర్శకత్వం ఇవ్వాలని ఆమె సూచించారు. అలాగే, సీసీఆర్సీ కార్డుదారులైన రైతులకు రూ.2 లక్షల నుండి రూ.5 లక్షల వరకు పంట రుణాలు మంజూరు చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. సహకార బ్యాంకులు సభ్యత రుసుము చెల్లించిన కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. రైతులు, భూ యజమానులు పరస్పర అవగాహనతో వ్యవహరించి సహృద్యంగా రుణాల మంజూరును సులభతరం చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ సహకార బ్యాంకులు, డీసీసీబీ శాఖలు కౌలు రైతుల రుణాల మంజూరులో స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. రైతుల ఆర్థిక స్థితి బలోపేతం అవ్వడానికి, వడ్డీ భారం తగ్గేందుకు సహకార రంగం కీలక పాత్ర పోషించాలన్నారు. అన్ని రుణాలు నిజమైన అర్హులకు మాత్రమే చేరేలా పర్యవేక్షణ క్రమం తప్పకుండా జరగాలని తెలిపారు. సహకార, వ్యవసాయ, పశుసంవర్ధక, పంచాయతీరాజ్ శాఖల అధికారులు గౌతమి కోఆపరేటివ్ సూపర్ బజార్‌లో ఉన్న భూ సమస్యలపై వివరించారు. ఆ స్థలానికి సంబంధించిన లీజు ఒప్పందం, బకాయిలు, కోర్టు వ్యవహారాలు, ఆస్తుల రక్షణ చర్యలపై వివరించారు. ఆర్థిక నష్టం నివారించేందుకు, లీజు అమలులో లోపాలను పరిశీలించేందుకు సెక్షన్ 52 కింద తనిఖీ జరుగుతోందని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి ఎం వెంకట రమణ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవ రావు, జిల్లా పశు సంవర్ధక అధికారి టీ శ్రీనివాస రావు, పంచాయతీ రాజ్ ఎస్ఈ బాలకృష్ణ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల డీసీసీబీ అధికారులు, సీఈఓ లు మాధవి (ఏలూరు), ప్రవీణ్ కుమార్ (కాకినాడ), గౌతమి సూపర్ బజార్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# మద్యం మహమ్మారి ప్రాణాలు తీసేస్తోంది..

- అధికార యంత్రాంగం మొద్దు నిద్ర వీడాలి
- గ్రామాల్లో విచ్చలవిడిగా నాటు సారా, బెల్ట్ షాపులు..
- పాడా అధికారులకు వినతి పత్రం అందజేసిన జేవీవీ

**పిఠాపురం (మనసులో మాట), అక్టోబరు 13:** మద్యం మహమ్మారికి బానిసలై ఎంతోమంది అర్థాంతరంగా తనువు చాలిస్తున్నా ప్రభుత్వ యంత్రాంగం మొద్దు నిద్ర వీడకపోవడం శోచనీయమని మద్యం మాదకద్రవ్యాల ప్రచార కమిటీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కన్వీనర్ ఎన్ సూర్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మద్యం మాదకద్రవ్యాల ప్రచార కమిటీ, ప్రజా సంఘాలు, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పిఠాపురం పాడా కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో 'పాడా' అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎన్ సూర్యనారాయణ, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో మండల గ్రామాల్లో నాటు సారా, బెల్ట్ షాపులు, విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగిస్తున్నారని వీటిని అరికట్టాలని డిమాండు చేశారు. బ్రాందీ షాపుల పనివేళలు.. జీవోలో ఇచ్చిన ప్రకారం అమలు జరపాలని ప్రభుత్వం చెబుతున్నా అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అనేక సార్లు పాడాలో ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయిందని, ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని ఎన్ సూర్యనారాయణ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కరణం విశ్వనాథ, మద్యం మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచార కమిటీ కన్వీనర్ వసపల్లి సూర్యనారాయణ, సాక రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ నాయకులు, దళిత బహుజన పార్టీ నాయకులు రవికుమార్, రాజాల నాగేశ్వరరావు, జన విజ్ఞాన వేదిక నాయకులు ఏలేటి నాని బాబు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య శిక్షణ కేంద్రంలో మెటీరియల్ పంపిణీ



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 13:** స్థానిక లాలా చెరువు సెంటర్ లో గల స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బ్యూటీషియన్, కుట్లు, మగ్గం వర్క్ లో శిక్షణ పొందుతున్న 72 మంది విద్యార్థినులకు ఉచితంగా మెటీరియల్ బహుకరించారు. సోమవారం మధ్యాహ్నం 'స్వర్ణాంధ్ర పుష్పాలు' ప్రాంగణంలో గల నైపుణ్య శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సుమారు రూ.36 వేల విలువైన మెటీరియల్ ను విద్యార్థినులకు జీ రాంబాబు అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ 80 వ బ్యాచ్ ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభమైందని, 45 రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణలో బ్యూటీషియన్ కోర్స్ తో పాటు కుట్లు, మగ్గం వర్కులలో మహిళలకు ఉచిత శిక్షణ అందిస్తున్నామన్నారు. ఆసక్తి గల మహిళలు స్వర్ణాంధ్ర ప్రాంగణానికి స్వయంగా వచ్చి చేరవచ్చునని తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత మెటీరియల్ తో పాటు మధ్యాహ్నం భోజనం, శిక్షణానంతరం సర్టిఫికెట్ ఉచితంగా అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాంబాబు కోరారు. ఇప్పటి వరకు స్వర్ణాంధ్ర నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా సుమారు 20వేల కు పైబడి మహిళలు ఉచితంగా శిక్షణ పొందారని తెలిపారు. స్వర్ణాంధ్ర ద్వారా శిక్షణ పొందిన అనేక మంది ప్రభుత్వ పాఠశాలలలో కుట్టు టీచర్లు గాను అలాగే అనేక మంది స్వయం ఉపాధి అవకాశాల ద్వారా కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. శిక్షణ సమయంలో వ్యక్తిత్వ వికాసం, పరిసరాల పరిశుభ్రత, కుటుంబ నిర్వహణ, ఆర్థిక భద్రతతో పాటు పలు సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వివిధ రంగాలలో నిష్ణాతులైన మహిళలను ఆహ్వానించి వారిచే ప్రత్యేక అవగాహన కల్పిస్తామని రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్ దివ్య, సింధు, మీరాకుమారి, స్వర్ణాంధ్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి అండర్ 19 ఉ-షు ఆటల పోటీలు



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 13:** నేటి నుండి అండర్ 19 బాల బాలికల 69వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అంతర్ జిల్లాల ఉ-షు చాంపియన్ షిప్ 2025 పోటీలు నగరంలోని తుమ్మలావ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో జరుగనున్నాయి. నేటి మధ్యాహ్నం మూడు గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయని ఎస్జీఎఫ్ సెక్రెటరీ ఏవీడీ ప్రసాదరావు, వీ భువనేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు.

### కల్తీ మద్యం స్కాం పై

# సీబీఐ ఎంక్వయిరీ వెయ్యాలి

- కల్తీ మద్యం అమ్మకాలు అరికట్టాలి - ఆంధ్రప్రదేశ్ ను మద్యాంధ్ర ప్రదేశ్ గా మార్చిన సీఎం చంద్రబాబు
- పెదబాబు, చినబాబు, మామూళ్ల కోసం ఎమ్మార్పీ కంటే అధికంగా అమ్ముతున్న సిండికేట్లు
- నకిలీ మద్యం అరికట్టాలని డిమాండు చేస్తూ రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో ఆందోళన




**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 13:** కల్తీ మద్యం తయారీ అమ్మకాలపై సీబీఐ ఎంక్వయిరీ వెయ్యాలని రాజమండ్రి మాజీ పార్లమెంట్ సభ్యుడు మార్గాని భరత్ రామ్ డిమాండు చేశారు. సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కల్తీ మద్యం అరికట్టాలని కోరుతూ మాజీ ఎంపీ భరత్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. వైసీపీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి కటారి నగర్ రామాలయం సెంటర్ కు చేరుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మానవహారం నిర్వహించి, రాస్తారోకో చేశారు. “చంద్రబాబు దాహానికి నకిలీ మద్యంతో ప్రజలు ప్రాణాలు బలి, మా కొద్దు బాబు మాకొద్దు ఎన్ బ్రాండ్ మాకొద్దు బాబు, నాణ్యమైన మద్యం అంటే నకిలీ మద్యమా, రాష్ట్రంలో కుటీర పరిశ్రమలాగా నకిలీ మద్యం తయారీ కేంద్రాలు”..అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబు చిత్రపటానికి వైసీపీ మహిళా నాయకులు మద్యాభిషేకం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ప్రకాష్ నగర్ లో ఉన్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద ఆందోళన చేసి ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంటుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నకిలీ మద్యం తయారు చేసి అమ్మకాలు నిర్వహిస్తున్న నకిలీ మద్యం స్కామ్ పై సీబీఐ తో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలను హరిస్తున్న కల్తీ మద్యం అమ్మకాలను అరికట్టాలని కోరారు. కల్తీ మద్యం తయారుచేసి అమ్మకాలు చేస్తూ పట్టుబడిన వ్యక్తికి 2024 అసెంబ్లీ ఎన్నికలలో తంబాలపల్లి నియోజకవర్గం నుండి పోటీ చేసే విధంగా టీడీపీ బీ ఫారం ఇచ్చిందని తెలిపారు. టీడీపీ నాయకులు కోవర్ట్ లకు బీ ఫారం ఇస్తారా అని ప్రశ్నించారు. అతనికి బీ ఫారం ఇవ్వడమే కాకుండా అతని గెలుపు కోసం కోట్లాది రూపాయలు నిధులు కేటాయించారని ఆరోపించారు. సిగ్గు లేకుండా వైసీపీ కోవర్ట్ లు అని అంటారా ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీలో ఎంపీలుగా గెలిచిన మాగుంట శ్రీనివాస్ రెడ్డి, వేమూరి ప్రభాకర్ రెడ్డి, లావు శ్రీకృష్ణ దేవరాయలు అనేక మంది




తెలుగుదేశం పార్టీలో చేరారని, ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా పనిచేస్తున్నారని వారంతా వైసీపీ కోవర్టు లేనా అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలంటే కూటమి నాయకులకు లెక్క లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఉంటే ఉంటారు, పోతే పోతారు అనే విధానంతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నకిలీ మద్యంపై రాష్ట్ర ప్రభుత్వం సిట్ వేశారని, సీట్ ఎందుకు వేశారు, గాడిదలు కాయడానికా అని భరత్ ప్రశ్నించారు. రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీ, అమ్మకాలపై సీబీఐ చేత నిజాయితీగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దీని వెనుక ఉన్న సూత్రధారులు పాత్రధారులు ఎవరో నిగ్గు తేల్చాలని కోరారు. లోకేష్ బాబు, చంద్రబాబుల మామూళ్ళు షాపులు వద్ద నుంచే వసూళ్లు చేస్తున్నారని..అందుకే ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని విమర్శించారు. బాటిల్ పై అదనపు ధరలు వసూలు చేసి పేదల నడ్డి విరుస్తున్నారన్నారు. నకిలీ మద్యం త్రాగడం వలన మృతి చెందిన, అనారోగ్యం పాలైన వారికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండు చేశారు. నకిలీ మద్యం వ్యవహారంపై సీబీఐ ఎంక్వయిరీ వెయ్యాలని డిమాండు చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆందోళనా కార్యక్రమం నిర్వహించారు.

# పట్టణ పేద కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి

- “ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త” కార్యక్రమం కింద కొత్త దశ ప్రారంభం
- బ్రోచర్ ను ఆవిష్కరించిన కలెక్టర్, జేసీ



**రాజమండ్రి (మనసులో మాట),అక్టోబరు 13:** ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన “ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త (ఓఎఫ్ఓఈ)” దార్శనిక కార్యక్రమం ప్రకారం పట్టణ ప్రాంత పేద కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలను సృష్టించేందుకు మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మున్సిపల్ ఏరియాస్ (మెప్మా) ఆధ్వర్యంలో జీవనోపాధి ప్రమోషన్ కార్యక్రమాలు వేగవంతం చేపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.
సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో “ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త” బ్రోచరును కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల (యూఎల్బీల) స్థాయిలో స్వయం సహాయక సంఘాల (ఎస్హెచ్జీ) సభ్యులు, వారి కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి యూనిట్లు ఏర్పాటు చేసే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మొదటి దశలో ప్రతి సిటీ లెవెల్ ఫెడరేషన్ (ఎస్ఎల్ఎఫ్)కి నాలుగు యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. అందులో మూడు కొత్త యూనిట్లు, ఒక అప్‌గ్రేడేషన్ యూనిట్ ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. అదనంగా ప్రత్యేక ప్రాజెక్టులలో భాగంగా డీజీ లక్ష్మి ప్రాజెక్ట్, ప్రధాన్ మంత్రి సూర్య ఘర్ ప్రాజెక్ట్‌లను కూడా అమలు చేయలని కలెక్టర్ ఆదేశించారు. “పట్టణ పేద కుటుంబాలకు స్థిరమైన ఆదాయం లభించడానికి ప్రతి స్వయం సహాయక సంఘం నుంచి కనీసం ఒక పారిశ్రామికవేత్తను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. జిల్లాలోని అధికారులు సమన్వయంతో ముందుకు సాగి నిర్ణయించిన సమయ పట్టికలో ఈ యూనిట్లను గ్రౌండ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. “పారిశ్రామిక యూనిట్లు విజయవంతంగా నిలబడటానికి సాంకేతిక మద్దతు, బ్యాంకు రుణ సదుపాయాలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించాల్సి ఉందన్నారు. ఈ విధానంలో పట్టణ పేదల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరుస్తుందన్నారు. మెప్మా రూపొందించిన ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ యాక్షన్ ప్లాన్ (ఈఏపీ) ప్రకారం జిల్లాలోని పారిశ్రామిక యూనిట్లను 45 రోజుల్లోపు గ్రౌండ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు. దరఖాస్తు నుండి యూనిట్ స్థాపన వరకు మొత్తం ప్రక్రియలో రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీలు), కమ్యూనిటీ ఆర్గనైజర్లు (సీఓలు), సిటీ మిషన్ మేనేజర్లు (సీఎంఎంలు), టౌన్ ఇంజనీర్లు (టీఈలు), ప్రాజెక్ట్ డైరెక్టర్లు (పీడీలు) తమ తమ బాధ్యతలను స్పష్టంగా నిర్వర్తించాలన్నారు. ప్రతి దశలో పారదర్శకతతో వ్యవహరిస్తూ జీవనోపాధి యూనిట్ల స్థిరత్వం నిర్ధారించాల్సి ఉంటుందన్నారు. 31 సంస్థల ద్వారా 51 రకాలైన యూనిట్స్ స్థాపన కోసం ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధ్యం అవుతుందని తెలిపారు. అధికారులు, బ్యాంకులు, మద్దతు సంస్థలు సమిష్టిగా పనిచేస్తే ఈ ప్రాజెక్ట్ స్థిరమైన మార్పు తీసుకురాగలరన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. అందుకు సమిష్టి గా కృషి చేయాలన్నారు. ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ టీ సీతారామ మూర్తి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ టీ కనకరాజు, జిల్లా ప్రాజెక్ట్ అసిస్టెంట్ మేనేజర్ పీ శ్రీదేవి, మెప్మా రిసోర్స్ పర్సన్ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీపీఆర్ పై ప్రతి ఒక్కరికీ అవగాహన ముఖ్యం

-సీపీఆర్ అవగాహనా వారోత్సవాలలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ సౌభాగ్య లక్ష్మి






**రాజమండ్రి (మనసులో మాట),అక్టోబరు 13:** మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, భారత ప్రభుత్వం ఆదేశాల ప్రకారం హృదయ శ్వాసకోశ పునరుజ్జీవన చర్య (సీపీఆర్) అవగాహనా వారోత్సవాలు సోమవారం నుండి ఈ నెల 17వ తేదీ వరకు దేశమంతటా నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా సాధ్యమైనంతవరకు ప్రతి పౌరునికి సీపీఆర్ పై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమం సోమవారం స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధనా, బోధనేతర సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ సౌభాగ్య లక్ష్మి ప్రారంభోపన్యాసం చేస్తూ “సీపీఆర్ అవసరం ఎవరికి, ఎక్కడ, ఎప్పుడు అనేది ఎవరికీ తెలియదు. కాబట్టి ప్రతీ పౌరుడు ఈ సీపీఆర్ పై అవగాహన పెంచుకుని సుశిక్షితులైతే అత్యవసర పరిస్థితుల్లో ఇతరులకు ప్రాణదానం చేసే అవకాశం పెరుగుతుంది” అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రసాద్, అనాటమీ విభాగాధిపతి డాక్టర్ శారద, ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ దుర్గ ప్రసాద్, అలాగే కళాశాల ఇతర విభాగాల అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్స్, బోధనా బోధనేతర సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. ప్రొఫెసర్ అండ్ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్, ప్రభుత్వ వైద్య కళాశాల, రాజమహేంద్రవరం, డాక్టర్ వీవీ ఈ కార్యక్రమాన్ని నేరుగా నిర్వహించారు. ప్రజలందరికి సీపీఆర్ పై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం ప్రభుత్వం రూపొందించిన ప్రణాళిక ప్రకారం చేపట్టబడింది.

# క్రీడాకారిణికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వితరణ



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 13:** ఒక క్రీడాకారిణికి రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సహకారం అందించారు. రాజమహేంద్రి మహిళ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న 40వ డివిజన్‌కు చెందిన సున్నం భార్గవి రాష్ట్ర స్థాయి మహిళా క్రికెట్ పోటీలకు ఎంపికైంది. బౌలింగ్ ను అద్భుతంగా చేసే సదరు క్రీడాకారిణి ఆర్థికంగా ఇబ్బంది పడుతోందని, కనీసం కాళ్లకు సరైన షూ కూడా లేదని ఆ డివిజన్‌కు చెందిన టీడీపీ నాయకులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఒక జత షూ అందించడంతో పాటు ఆ క్రీడాకారిణికి కావాల్సిన ఆర్థిక సహాయాన్ని తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు కావాల్సిన ఫీజులు చెల్లించడం, క్రీడాకారులను ప్రోత్సహించడం తమ ట్రస్టు ఆనవాయితీగా చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మజ్జి రాంబాబు, కాశీ నవీన్ కుమార్, యిన్నమూరి దీపు, శెట్టి జగదీష్, మొకమాటి సత్యనారాయణ, మదన్ సింగ్, సింహా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మూరు సెంటర్ లో ట్రాఫిక్ నియంత్రించండి

అడిషనల్ ఎస్పీకి వినతి పత్రం ఇచ్చిన ‘కూటమి’ నాయకులు



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 13:** రాజమండ్రి రూరల్ బొమ్మూరు సెంటర్ లో ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించమని సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన పోలీసు గ్రీవెన్స్ లో అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణకు కూటమి నేతలు అర్జీ సమర్పించారు. బొమ్మూరు సెంటర్ లో ఉదయం, సాయంత్రం చాలా పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయ్యి ప్రజలు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులను తొలగించమని కోరారు. ఈ మేరకు రాజమండ్రి రూరల్ మండలం టీడీపీ అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్, కూటమి సభ్యులు కోరారు. దీనిపై అడిషనల్ ఎస్పీ సానుకూలంగా స్పందించారు. బొమ్మూరు సెంటర్ లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు మత్సేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బీమరశెట్టి రమేష్, రాయుడు సునీల్, జనసేన పార్టీ తరపున అడ్డాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ప్రభుత్వ మెడికల్ కాలేజీల పరిరక్షణకు

# విశాల పోరాట వేదిక

- ప్రైవేటీకరణ కంటే ప్రమాదకరమైనది పీపీపీ విధానం
- గోదావరి పుష్కరాలకు ఖర్చు చేసే నిధులు రాజమండ్రి నగరంతో పాటు గోదావరి తీర గ్రామాల్లో మౌలిక సదుపాయాల పై ఖర్చు చేయాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీ శ్రీనివాసరావు



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 13:** రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు నిర్వహణకు ప్రభుత్వ అనుసరిస్తున్న పీపీపీ విధానం ప్రైవేటీకరణ కంటే ప్రమాదకరమైందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీ శ్రీనివాసరావు హెచ్చరించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల పరిరక్షణకు విశాల పోరాట వేదిక ఏర్పాటు కానుందని తెలిపారు. మోడీ అనుసరిస్తున్న మానిటైజేషన్ విధానానికి పీపీపీ విధానం మరో రూపమని వివరించారు. మానిటైజేషన్ ఫలితంగా ఇప్పటికే రైల్వే రంగంలో వచ్చిన మార్పులను ఉదాహరణగా చెప్పారు. ఎటువంటి పెట్టుబడి లేకుండా ప్రజల సొమ్ము పై ప్రైవేట్ పెత్తనం, ఆర్థిక దోపిడీ జరగనుందని తెలిపారు. సీపీఎం తూర్పు గోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీ శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో 2023 లో జరిగిన అవకతవకలను బహిర్గతం చేసిన సీబీఐ రిపోర్టును ప్రజల ముందు ఉంచాలని డిమాండు చేశారు. రాష్ట్రంలోనూ కొన్ని ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో మాల్ ప్రాక్టీస్ జరిగినట్లు, అనుమతి లేకుండానే సీట్లు ఇచ్చినట్లు బట్టబయలైందని గుర్తు చేశారు. 2024 తర్వాత రాష్ట్రంలో మెడికల్ కాలేజీల నిర్మాణాలను ఎందుకు నిలిపివేశారని ప్రశ్నించారు. గత ప్రభుత్వం మూడేళ్ల కాలంలో ఆరు కాలేజీలు నిర్మించిందని, తాజా ప్రభుత్వం రాబోయే మూడేళ్లలో 12 కాలేజీలు పూర్తిచేసి తన సమర్ధతను నిరూపించుకోవాలని అన్నారు. ప్రజల సంపదపై ప్రైవేటు వారికి పెత్తనం కట్టబెట్టే తీరు సరైంది కాదన్నారు. కన్వీనర్ కోటాలో రూ.15 వేలు ఉండే మెడికల్ సీటు 8 లక్షల నుంచి 12 లక్షలకు చేరునుందని ఇది సామాన్యులకు పెను భారం అని అన్నారు. అదే విధంగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రులకు ఈ మెడికల్ కాలేజీలో అనుసంధానంగా ఉన్నాయని ఒకసారి పీపీపీ విధానం అమలయితే ఆసుపత్రిలో బెడ్లు సైతం ప్రైవేట్ వారి నిర్వహణలోకి వెళ్లిపోతాయని హెచ్చరించారు. ఫలితంగా పేదలకు బెడ్లు సైతం దొరకని పరిస్థితి రానుందని వివరించారు. రాష్ట్రంలో ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ప్రభుత్వం ఇప్పటికైనా ఈ విషయాన్ని గుర్తించి పునరాలోచించుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 4.75 లక్షల ఉద్యోగాలు ఇచ్చామంటూ ప్రకటనలతో ప్రజలను మభ్యపెట్టడం సరైనది కాదన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమలో 5000 మంది కాంట్రాక్టు కార్మికులు ఉపాధికి దూరమయ్యారని తెలిపారు. ప్రభుత్వ భూములను కారు చౌకగా చేజిక్కించుకున్న టీసీఎస్ సైతం 20 వేలమంది ఉద్యోగులను తొలగించిందని గుర్తు చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలోనూ 12 శాతం పని దినాలు చేరుకోలేదని రాష్ట్రస్థాయి గణంకాలు చెబుతున్నాయన్నారు. కేవలం డీఎస్సీ పోస్టులు తీసి చేతులు దులుపుకున్నారని, ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న రెండున్నర లక్షల ఉద్యోగాలు తక్షణమే భర్తీ చేసి నిరుద్యోగ యువతకు భరోసా కల్పించాలన్నారు. 2027 పుష్కరాల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సజావుగా జరిగేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. రాజమహేంద్రవరం నగరంలో డ్రెయినేజీ, ట్రాఫిక్, తాగునీటి సరఫరా వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కలెక్టర్ అధ్యక్షతన అఖిలపక్ష పార్టీలతో సమావేశం అయి ప్రజల భాగస్వామ్యంతో పుష్కరాలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి టీ అరుణ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీ పవన్, జువ్వల రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు బీ పూర్ణిమ రాజు, ఐ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# కోట రామ్ ప్రసాద్ ను మానవత సభ్యులు పరామర్శ



**ఉండ్రాజవరం (మనసులో మాట), అక్టోబరు 13:** మానవతా ఉండ్రాజవరం శాఖ మానవతా కుటుంబ సభ్యుడు మానవతా గేయ రచయిత రిటైర్డ్ టీచర్ కోట రామ ప్రసాద్ మంగళవారం రాజమండ్రి శ్రీ అకిరా కంటి హాస్పిటల్ నందు కంటి ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మానవతా కుటుంబ సభ్యులు సీనియర్ నాయకులు వెలిచేటి బోసు మరియు అధ్యక్షులు ఉప్పలపాటి శ్రీనివాస్ సెక్రెటరీ ఐసెట్టి విజయ రాజు సభ్యులు పైపూరి మాణిక్యాలరావు గన్నమని ప్రసాద్ కోట రాంప్రసాద్ ఇంటికి వెళ్లి పండ్లు ఇచ్చి కంటిచూపు మరియు ఆరోగ్యం కుదుటపడాలని ఆక్షించారు. ఈ కార్యక్రమం లో మానవత సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు జీఎస్టీ పై అవగాహన -ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి



పలమనేరు **అక్టోబర్ 13( మనసులో మాట)**:పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో సూపర్ జి.ఎస్.టి - సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు.ఎన్. అమరనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్టి పై తీసుకున్న నిర్ణయంతో పేద, మధ్య తరగతి ప్రజలకు చేకూరే ప్రయోజనాలను ఆయన వివరించారు. అనంతరం అధికారులు అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను పరిశీలించారు. ఏ ఏ ఉత్పత్తులపై ఎంత మేర జిఎస్టి తగ్గుతుందనే విషయాన్ని ప్రజలకు వివరించాలని వ్యాపారస్తులకు ఆయన సూచించారు. తదనంతరం కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు ఆయన బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్వి.రమణారెడ్డి, బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు అర్వీ బాలాజీ, నాయకులు కుట్టి, గిరి, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, ఖాజా పీర్, బిఆర్సి కుమార్, మదన్, కిరణ్, శ్రీధర్, అమరనాథ రెడ్డి, రూపేష్, సుధాకర్, జనసేన నాయకులు హరీష్, అరుణ్, సుధాకర్, వెంకటరమణ, జన, జగ్గా, మురళి, బాలాజీ, నదీమ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ గా ఎం. తరుణ్ కుమార్



పలమనేరు **అక్టోబర్ 13 ( మనసులో మాట )** :వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన సమాచారం మేరకు చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం పలమనేరు రూరల్ మండలం యూత్ వైస్ ప్రెసిడెంట్ గా ఎం.తరుణ్ కుమార్ ను నియమించడం జరిగింది. ఈ అవకాశం కల్పించిన పలమనేరు నియోజకవర్గమాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడకు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చెంగారెడ్డికి పలమనేరు రూరల్ మండల కన్వీనర్ బాలాజీ నాయుడుకు,జడ్పీటీసీ మల్లికా రంగనాథంకు నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డికి, వైసిపి మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా తరుణ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ.... వైయస్సార్సీపీ పార్టీ తన పై నమ్మకంతోఈ పదవి కట్ట పెట్టినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తాను పార్టీ కోసం కష్టపడి పని చేస్తానన్నారు. అదేవిధంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి, పుంగనూరు శాసనసభ్యులు పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డికి, ఎంపీ మిధున్ రెడ్డికి, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులుకు మాజీ డిసిసి అధ్యక్షులు రెడ్డమ్మ కృష్ణమూర్తికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి రిఫ్రిజిరేటర్ బహుకరణ

**రోటరీ క్లబ్ మాజీ కార్యదర్శి చందా జయ చంద్ర.**




ధర్మవరం:**13అక్టోబర్ 2025 (మనసులో మాట)** పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరాల నిమిత్తం రిఫ్రిజిరేటర్ కావాలన్న సమాచారం మేరకు పట్టణంలోని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ కార్యదర్శి చందా జయ చంద్ర తన వంతుగా 18 వేల రూపాయలు విలువచేసే రిఫ్రిజిరేటర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తీపేంద్ర నాయక్ కు అందజేశారు. ఈ సందర్భంగా దాత చందా జయచంద్ర మాట్లాడుతూ తన వంతుగా ప్రభుత్వ ఆసుపత్రికి రిఫ్రిజిరేటర్ ఇవ్వడం నాకెంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. మున్ముందు కూడా మరింత సహాయం చేయగలనని వారు స్పష్టం చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తీపేంద్ర నాయక్ మాట్లాడుతూ రిఫ్రిజిరేటర్ ప్రభుత్వ ఆసుపత్రికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలుపుతూ దాత చందా జయ చంద్రకు, రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణ కు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి ఉదయభాస్కర్, ల్యాబ్ టెక్నీషియన్ హరి, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి జన్మదిన వేడుకలు




ధర్మవరం**13 అక్టోబర్ 2025 ( మనసులో మాట)** మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 9వ వార్డు లింగిశెట్టి పాలెం లోగల శ్రీ లింగేశ్వర దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేరుమీద వైసీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాసపల్లి సాయి కుమార్ మాట్లాడుతూ.. పట్టణం ప్రజలకు నీటి కొరత లేకుండా చేసిన నాయకుడు, బడుగు బలహీన వర్గాల కోసం, ముస్లిం మైనార్టీల కోసం, బీసీ సంఘాల కోసం కష్టపడినటువంటి వ్యక్తి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాసపల్లి సాయికుమార్, సూరి, ఓం ప్రకాష్, గొట్లూరూ తిమ్మన్న, జ్యోతి మల్లికార్జున, వెంకటేష్, గుడ్లూరు రామాంజి, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు

# ధర్మవరం నియోజకవర్గంలో వైద్య సేవలలో నిర్లక్ష్యం

**అవినీతి, ద్వంద్వ విధులు ప్రజా సంఘాలు తరపున కలెక్టర్‌కి**

**డి ఎం హెచ్ ఓ/డిసిఒ కి వినతిపత్రం**

**సమర్పణం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్**



శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి:**13 అక్టోబర్ 2025 (మనసులో మాట)** ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ, ధర్మవరం మండలాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పీహెచ్సీఎస్ ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయి. ఈ పరిస్థితిపై బహుజన్ సమాజ్ పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక ఎక్స్రే పరికరాలు ఉన్నప్పటికీ అవి నిరంతరం పనిచేయకపోవడం వల్ల రోగులు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది ఉదయం 10:30 తర్వాతే విధులకు హాజరవుతున్నారు, సాయంత్రం 4 గంటలకే వెళ్లిపోతున్నారు. రెండో శనివారం మధ్యాహ్నం వరకు మాత్రమే విధులు నిర్వహించి, ఆదివారం పూర్తిగా సెలవు తీసుకోవడం వల్ల అత్యవసర సేవలు పూర్తిగా స్థంభించిపోయాయి. ప్రజలు ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌లు, వైద్య ధృవపత్రాలు లేదా ఇతర పత్రాలు పొందడానికి లంచాలు అడుగుతున్నారని పలు గ్రామాల ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు. కొంతమంది ప్రభుత్వ వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రులకు హాజరైనట్లు చూపించి, తర్వాత తమ ప్రైవేట్ క్లినిక్‌లలో విధులు నిర్వర్తించడం జరుగుతోంది. ఇది ప్రభుత్వ సేవా నియమావళి ఉల్లంఘన మాత్రమే కాకుండా ప్రజా ధనం దుర్వినియోగం కూడా. గ్రామీణ ప్రాంతాల్లోని బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ, ధర్మవరం మండలాల పిహెచ్సి కేంద్రాల్లో వైద్యులు తరచుగా హాజరుకాకపోవడం, మందుల కొరత, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజలకు నిష్పాక్షిక వైద్య సేవలు అందించాలి. బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులు, పీహెచ్సీ కేంద్రాలపై ప్రత్యేక విచారణ జరిపి నిర్లక్ష్యం చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ వైద్యుల ద్వంద్వ విధులపై దర్యాప్తు జరిపి ప్రైవేట్ ప్రాక్టీస్‌లో ఉన్న వారిని సస్పెండ్ చేయాలని, ప్రజల నుండి లంచాలు వసూలు చేస్తున్న అధికారులపై ఏసిబి ద్వారా విచారణ జరపాలని, ఆసుపత్రుల పనితీరును పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయి ప్రత్యేక మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని, పేద ప్రజలకు 24 గంటలు నిరంతర వైద్య సేవలు అందించేలా తగిన సిబ్బంది మరియు పరికరాలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తోంది. ఈ సమస్యలపై బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధులు పుట్టపర్తి జిల్లా కలెక్టరు, డిఎంహెచ్వో మరియు డిసిఒ ని కలసి వినతిపత్రం అందజేశారు. పర్యవేక్షణ లోపం వల్లనే ఈ నిర్లక్ష్య చర్యలు పునరావృతం అవుతున్నాయని పేర్కొంటూ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా గ్రామ సచివాలయం వార్డు శాఖ శాఖ అధికారులను కూడా కలసి బత్తలపల్లి మండల కేంద్రంలో 3 ఆధార్ సెంటర్‌ను తిరిగి ఆక్టివేట్ చేయాలని విజ్ఞప్తి చేశారు, తద్వారా గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందుబాటులో ఉండాలని కోరారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే బహుజన్ సమాజ్ పార్టీ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడుతుందని, ప్రజల ప్రాణాలతో ఆటలాడే ఈ నిర్లక్ష్య ధోరణిని తీవ్రంగా ఖండిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమం లో బీఎస్పీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు సాగే వినయ్ కుమార్ బి ఎస్ పి నాయకులు హరి,రాజ్ కుమార్ , శ్రీరామ్ ప్రజా సంఘాల నాయకులు వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ యసి జనసంగం రాష్ట్ర ఇన్చార్జి మాళ్యవంతం రామ్ ప్రసాద్, బిఎస్పీ ధర్మవరం ఇన్చార్జ్ సాకేవి వినయ్ కుమార్, ఎస్సీ జన సంఘం కర్ణాటక ఇన్చార్జ్ సాకే కుళ్లాయప్ప , ఎస్సీ జన సంఘం రాష్ట్ర కార్యదర్శి నిడిగల్లు ధను, ఎస్సీ జేఎస్ స్టూడెంట్ ఫెడరేషన్ మేకల రమేష్, తదితరులు పాల్గొన్నరు .

## ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ని సన్మానించిన శివాలయ కమిటీ చైర్మన్ మురళీకృష్ణ



పలమనేరు **అక్టోబర్ 13 ( మనసులో మాట)** :పలమనేరు శ్రీ కాశీ విశ్వేశ్వర దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డిని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం కలసి సన్మానించారు. ఆలయ కమిటీ చైర్మన్ గా ఆర్. మురళీకృష్ణ, సభ్యులుగా జి. మంజు, పెద్ద రెడ్డప్ప,మోహన మురళి,వీరప్ప,మోహన ప్రియ, సుజాత, భువనేశ్వరి, సరిత, ప్రసాద్, కుమారస్వామి, సత్యవతి బాబు లు ఉన్నారు. ఆలయ కమిటీలో చోటు కల్పించినందుకు ఈ సందర్భంగా ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల మనోభావాలకు అనుగుణంగా కమిటీ సభ్యులు పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలలో మెరిసిన యశోద పాఠశాల విద్యార్థులు




ధర్మవరంబి**13 అక్టోబర్ 2025 (మనసులో మాట)** క్రీడా పోటీలలో భాగంగా హ్యాండ్ బాల్ పోటీల్లో యశోద పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభను ఘనపరచడం జరిగిందని ప్రిన్సిపాల్ అను ప్, డైరెక్టర్లు రవీంద్ర పృధ్విరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 8 నుండి 13వ తేదీలలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఆర్ట్స్ కళాశాలలో హ్యాండ్ బాల్ బాలికల విభాగం అండర్ -14, అండర్ 17, అండర్ 19 జరిగిన పోటీలలో పాల్గొని అనంతపురం జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులలో అండర్ 14 గిరి చరణ్ 8వ తరగతి, మోక్షిత రాజ నాయక్ ఎనిమిదో తరగతి, అండర్ 17లో తేజ సాయి రెడ్డి 9వ తరగతి, తన్మయశ్రీ 9వ తరగతి, అండర్ 19 లో హారిని తొమ్మిదవ తరగతి, జనప్రియ ఎనిమిదవ తరగతి ఎంపిక కావడం జరిగిందన్నారు. వీరందరినీ డైరెక్టర్లు రవీంద్ర, పృధ్వీరాజ్, ప్రిన్సిపాల్ అనూప్, వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందన శు భాకాంక్షలు తెలియజేశారు.

## రసాయన ఎరువుల వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం



పలమనేరు **అక్టోబర్ 13( మనసులో మాట)** : రూరల్ మండలంలోని పెంగరగుంట గ్రామం నందు అధిక రసాయన ఎరువుల వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏవో సంధ్యా నిర్వహించారు. వరి పంటను ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన రమణారెడ్డి పొలమును సందర్శించడం జరిగిందన్నారు. రమణారెడ్డి అనే రైతు గత రెండు సంవత్సరాలుగా ఒక బస్తా యూరియా లేక ఇతర ఏ రకమైన రసాయనక ఎరువులు వాడకుండా వరి పంటను సాగు చేస్తున్నారు. ద్రవ జీవామృతం చేసుకుంటూ పచ్చ రొట్టె ఎరువులు పేడ ఎరువు (ఎఫ్ వై ఎం ) కాలుష్యం వాతావరణ కాలుష్యం పంట నాణ్యతను కాపాడుతున్నారు. కావున అటువంటి పంటను మిగిలిన రైతులకు చూపించి వారికి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అలాగే రమణారెడ్డి రైతు దేశి వాలి వరి రకాలు పండిస్తూ ఇతర రైతులకు వాటి నాణ్యత పరిణామాలపై తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాయకులు నాగరాజు రెడ్డి, నక్షత్రయ్య, రైతు కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండపేట కోటూరు టీచర్లకు అభినందనలు



పలమనేరు **అక్టోబర్ 13 ( మనసులో మాట)**:మెగా డీఎస్సీ 2025 లో భాగంగా పలమనేరు మండలంలో గజ్జల వారి పల్లె లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో రాజ్ కుమార్, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండిపేట కోటూరులో స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ లో చిన్నారెడ్డి పలమనేరు మండలంలో జాయిన్ అవ్వడం జరిగింది. వీరిని మండల విద్యాశాఖ అధికారులు లీలారాణి, బాలసుందరం, అభినందనలు తెలియజేయడం జరిగిందన్నారు.

## నకిలీ మద్యం కేసులో మరొకరు అరెస్టు

ములకలచెరువు **13 అక్టోబర్ 2025 (మనసులో మాట)** అన్నమయ్య జిల్లా ములకలచెరువు నకిలీ మద్యం కేసులో మరొకరు అరెస్టయ్యారు. ఈ కేసులో ఏ22 చైతన్యబాబును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పెద్దతిప్ప సముద్రం మండలంలోని ఆంధ్రావైన్స్‌లో అతడు పనిచేస్తున్నాడు. తంబళ్లపల్లె కోర్టులో చైతన్యను ఎక్సైజ్ పోలీసులు హాజరుపరిచారు. ఇప్పటికే ఈ కేసులో 13 మందిని పోలీసులు అరెస్టు చేశారు

# ట్రాక్టర్స్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు**



ధర్మవరం:**13 అక్టోబర్ 2025 (మనసులో మాట)** ట్రాక్టర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణం నుండి పలు ట్రాక్టర్లతో ర్యాలీగా ఆర్డీవో కార్యాలయం వద్దకు తమ నిరసనను తెలుపుతూ చేరుకున్నారు. అనంతరం మధు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో ట్రాక్టర్స్ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. గతంలో ఇసుక మట్టిని ప్రభుత్వమే అందించడంతో కార్మికులు ఉపాధి కోల్పోవడం జరిగిందన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం ఉచిత ఇసుక ఇవ్వడం జరిగిందన్నారు.తద్వారా సొంత ఇంటి నిర్మాణం, గుడి నిర్మాణాలకు ఇసుకను తీసుకొస్తుంటే ట్రాక్టర్లను సీజ్ చేయడం ఎంతవరకు సమంజసమని అధికారులను వారు ప్రశ్నించారు. ఈ ప్రాంతం నుండి టిప్పర్ల ద్వారా ఇతర ప్రాంతాల్లో తరలిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మేమంతా ఇదే ప్రాంతంలో ఉన్నటువంటి భవన నిర్మాణాలకు ,వారి తో పాటు భవనకార్మికులకు కూడా ఉపాధినిస్తున్నారు అని తెలిపారు. కావున ట్రాక్టర్స్ కార్మికుల సమస్యల ను పరిష్కరించాలని తెలిపారు. తదుపరిట్రాక్టర్స్ కార్మికుల సమస్యల గురించి ఆర్డిఓ మహేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, ఆదినారాయణ, మహిళా సమాఖ్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ, ట్రాక్టర్ కార్మికులు రవికుమార్ రెడ్డి, చంద్రమౌళి, మహేష్,లోకేష్ నాగభూషణ నిఖిల్, తేజ, కొండప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ అధికారి నారాయణరెడ్డి పై సమగ్ర విచారణ జరిపించండి



శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి **13 అక్టోబర్ 2025 ( మనసులో మాట)** ఐసిడిఎస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ నారాయణరెడ్డి అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్బి పి ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు డిర్ఓ మరియు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పోతలయ్య, పిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా స్త్రీ శిశువు సంక్షేమ శాఖ లో సీనియర్ అసిస్టెంట్ గా కొన్నేళ్లుగా పాతుకుపోయిన నారాయణ రెడ్డి భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, మహిళా ఉద్యోగిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ పలువురు చీదరించుకునే విదంగా చేస్తున్నారన్నారు. వన్ స్టాఫ్ సెంటర్ నియామకాల్లోను ఎక్సపీరియెన్స్ సర్టిఫికెట్ ను సృష్టించారని, నకిలీ సర్టిఫికెట్ ను సృష్టించి ఒక్కొక్కరి ద్వారా దాదాపుగా 3లక్షలు వసూలు చేసినట్లు ఆరోపణలు వున్నాయన్నారు.చిక్కిలు తయారు చేసే పరిశ్రమ ఏర్పాటు చేసి, సొంత పరిశ్రమలో నాశిరకం చిక్కిలు తయారుచేస్తూ నాసిరకం పోషకాలు అందిస్తూ చిన్న పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు.ఐసిడిస్ శాఖలో పనిచేస్తున్న అధికారులను గుప్పెట్లో పెట్టుకొని ఎక్కడైనా చిన్న తప్పిదలు జరిగిన, వారి నుంచి భారీగా వసూలు చేస్తూ కోట్లకు పండగలేత్తరన్నారు. ఈ అవినీతి అధికారిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి నాయకులు జగదీష్ అనిల్,పిఎస్యు నాయకులు కేశవ సురేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గుంతలతో పెరిగిన ప్రయాణ సమయం



కడప**అక్టోబర్ 13( మనసులో మాట)**:- రేణిగుంట 716 జాతీయ రహదారి.. ఇటుగా నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. కలియుగ దైవం వేంకటేశ్వరుడిని చూసేందుకు పలు ప్రాంతాల నుంచి ఇటుగానే వెళ్తుంటారు. అలాంటి మార్గం గుంతలమయంగా మారింది. కడప నుంచి తిరుపతికి వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఈ రోడ్డుపై 103 కిలో మీటర్ల దూరంలో 847 గుంతలు, 31 వేగ నిరోధకాలు ఉన్నాయి. ఇటుగా రోడ్డుపై ప్రయాణించి క్షేమంగా ఇల్లు చేరితే చాలని దేవుడికి దండం పెట్టుకోవాల్సిన పరిస్థితి. కడప నుంచి తిరుపతికి ప్రయాణ సమయం గతంలో మూడు గంటలు పట్టేది. గుంతల రోడ్డు, వేగ నిరోధకాలతో ప్రస్తుతం దాదాపు అయిదు గంటలైంది. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న రోగులు సకాలంలో తిరుపతిలోని ఆసుపత్రికి చేరుకోలేక మార్గంమధ్యలోనే మరణించిన ఉదంతాలూ ఉన్నాయి. గత పదేళ్లలో గాలికొదిలేశారు : ఉమ్మడి కడప జిల్లాలోని కీలక రహదారుల్లో కడప- తిరుపతి రహదారి ఒకటి. దీనిపై గరిష్ఠంగా 110 కి.మీ వేగంతో వాహనాలు నడిపేలా ఏర్పాటు చేశారు. గత పదేళ్లుగా మరమ్మతులు చేయకపోవడం, నూతన లేయర్ వేయకపోవడంతో రోడ్డంతా దెబ్బతింది. తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటుండడంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత, ఆగ్రహం వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో గతేడాది కొంతమేర ప్యాచ్ పనులు చేశారు. ఇవి కూడా మూణ్నాళ్ల ముచ్చటగా మారాయి. కొత్తగా లేయర్ వేస్తేనే ఉపయోగకరమని జాతీయ రహదారుల సాధికార సమస్థ అధికారులు చెబుతున్నారు.రాజంపేట మండలం బోయనపల్లి వద్ద గుంతమయంగా కడప- తిరుపతి జాతీయ రహదారిబెంబేలెత్తిస్తున్న వంతెనలు రాజంపేట మండలం చెయ్యేరు, పుల్లంగేరు నదులపై ఏర్పాటు చేసిన వంతెనలు ప్రమాదకరంగా మారాయి. వంతెనపై కాంక్రీట్ జాయింట్ల మధ్య అమర్చిన రబ్బర్లు దెబ్బతిని ఇసుక కడ్డీలు బయటపడ్డాయి. దీనివల్ల వేగంగా వెళ్తున్న వాహనాలు అదుపుతప్పి ఢీకొట్టుకోవడం పరిపాటిగా మారింది. నందలూరు పట్టణం, అల్విన్ కర్మాగారం వద్ద జాతీయ రహదారి పక్కనే చెత్త వేస్తున్నారు. గాలికి చెత్తంతా వాహన చోదకుల పైకి ఎగిసి పడుతోంది. దీంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

# కుటుంబ గొడవలతో భర్త హత్మహత్యాయత్నం

ధర్మవరం **13 అక్టోబర్ 2025 (మనసులో మాట)** పట్టణములోని గుట్ట కింద పల్లి గ్రామానికి చెందిన ఓబుళపతి భార్య కోమలాదేవితో ఇంటి విషయంలో ఒకరినొకరు గొడవపడి, గొడవ సద్దు మునగ పోవడంతో చనికమైన ఆవేశంలో ఓబుళపతి ఇంటి నుంచి బయలుదేరి కేతిరెడ్డి పై కాలనీ వద్ద సూపర్ వజ్బెయిల్ తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశారు. గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్సలను అందించి మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. చేనేత కార్మికుడు ఉరివేసుకొని ఆత్మహత్య పట్టణంలోని శాంతినగర్ కు చెందిన కొండప్ప (47) ఇంట్లో ఎవరూ లేని సమయాన ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు కూలి మగ్గం వేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. తదుపరి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య వరలక్ష్మి తో పాటు ఒక కొడుకు, ఒక కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. రైలు పట్టాలు దాటుతూ రైలు ఢీకొని మహిళకు తీవ్ర గాయాలుపట్టణములోని గాంధీ నగర్ రైల్వే గేటు వద్ద వెంకటలక్ష్మి అనే ఓ వృద్ధురాలు మతిస్థిమితం సరిగా లేకపోవడంతో గాంధీనగర్ రైల్వే గేటు వద్ద దాటుతూ ఉండగా అనుకోకుండా రైలు ఢీకొనడం జరిగింది. గమనించిన స్థానికులు వెంకటలక్ష్మిని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ధర్మవరం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సరుకు సరఫరా చేసినట్లు వేబిల్లుల సృష్టి

నంద్యాల పట్టణం **13 అక్టోబర్ 2025 (మనసులో మాట)** ఉమ్మడి జిల్లాలోని కందిపప్పు మిల్లుల నుంచి ప్రభుత్వానికి సరకును సరఫరా చేసినట్లు దొంగ వేబిల్లులు సృష్టించారు. పెద్దఎత్తున నిధులు పక్కదారి పట్టించారు. గత ప్రభుత్వ హయాంలో భారీగా అక్రమాలు జరిగినట్లు అధికారులు గుర్తించి దాడులు జరిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో సుమారు 70 వరకు కంది పప్పు మిల్లులున్నాయి. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఉమ్మడి జిల్లాలోని పలు కంది పప్పు మిల్లుల నుంచి గుత్తేదారు సంస్థ ప్రతి నెలా కందిపప్పును పౌరసరఫరాల శాఖకు సరఫరా చేసే బాధ్యత తీసుకుంది. ఈ క్రమంలోనే కొందరు బినామీ సంస్థ ద్వారా అక్రమాలకు పాల్పడ్డారు. కర్నూలు జిల్లాలో 15, నంద్యాల జిల్లాలో 10 మిల్లుల ద్వారా కందిపప్పు కొనుగోలు చేసినట్లు దస్త్రాల్లో నమోదు చేశారు. వాస్తవంగా ఈ మిల్లుల్లో అసలు కొనుగోలు చేయలేదు. ఉత్తుత్తి లెక్కలు చూపి ప్రభుత్వ దస్త్రాల్లో సరకు సరఫరా చేసినట్లు చూపారు. రైతులకు చెల్లించినట్లు..కొందరు మిల్లుల యజమానులు డోన్,



కోవెలకుంట్ల, ప్యాపిలి, నంద్యాల, ఆదోని, ఆలూరు, పత్తికొండ, కర్నూలు తదితర ప్రాంతాల్లోని రైతుల నుంచి కందులు కొనుగోలు చేసినట్లు దస్త్రాల్లో నమోదు చేశారు. మిల్లుల్లో మర పట్టించి ప్రభుత్వానికి సరఫరా చేసినట్లు వేబిల్లులు సృష్టించారు. ఇదే క్రమంలో ప్రభుత్వం నుంచి సొమ్మును రైతులకు చెల్లించినట్లు 'లెక్క'లు రాశారు. ఈ లావాదేవీలన్నీ వాస్తవం కాదంటూ ఇటీవల అధికారులు నిర్వహించిన తనిఖీల్లో తేలింది.కట్టు కథ అల్లి..గత ప్రభుత్వ హయాంలో కొందరు కందిపప్పు మిల్లర్లు కట్టుకథలు అల్లారు. మిల్లుల నుంచి సేకరించిన సరకు లోడు వాహనాలు పౌరసరఫరాల గోదాములకు వస్తున్నాయని చెప్పేవారు. వాహనం గోదాముకు రావడంతో కంది పప్పు వచ్చిందనేలా 'భ్రమ' కల్పించారు. కొద్దిసేపు వాహనాన్ని ఆపి సరకు అన్‌లోడ్ చేసినట్లు చూపేవారు. సరకు సరఫరా అయిందంటూ రూ.కోట్ల విలువైన దొంగ వేబిల్లులు సృష్టించారు. ఇందులో కొందరు మిల్లర్లతోపాటు కమీషన్ ఏజెంట్లు, పౌరసరఫరాల శాఖ సిబ్బంది పాత్ర ఉందన్న ఆరోపణలున్నాయి. ఐటదాడులతో వెలుగులోకి..గుంటూరుకు చెందిన కొందరు గుత్తేదారులు కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన కమీషన్ ఏజెంట్ల ద్వారా గత ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడ్డారు. ఏజెంట్లతో మిల్లర్లకు ఏళ్లుగా సంబంధాలు ఉన్నాయి. అక్రమార్కులకు వైకాపా నాయకులు సహకరించినట్లు ప్రచారం జరుగుతోంది. కొందరు ఉద్యోగులు రవాణాలో కీలకంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలోని మిల్లులపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు

## ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానంలో భూమి పూజ



ఆంజనేయస్వామి, బసవన్న గుడి దేవాలయ పునః నిర్మాణం కౌతాళం **13 అక్టోబర్ 25 (మనసులో మాట)**,కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలంలోని ఉరుకుంద దేవస్థానం నందు ఈ రోజు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం పున: నిర్మాణం కొరకు రూ.1,15,00,000/- మరియ శ్రీ బసవన్న గుడి దేవాలయం పున: నిర్మాణం రూ.43,00,000/-లతో నిర్మాణం చేయుటకు భూమి పూజ చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో దేవస్థాన డిప్యూటీ కమీషనర్ కార్యనిర్వాహణాధికారి శ్రీమతి కె.వాణి గారు, ముక్త కన్స్ట్రక్షన్ నవీన్ ప్రసాద్ కాంట్రాక్టర్, దేవస్థాన సూపరింటెండెంట్స్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కార్యాలయం వద్ద -మాజీ ఎమ్మెల్యే నిరసన

పలమనేరు **అక్టోబర్ 13 ( మనసులో మాట):** స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ సారధ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ మద్యాన్ని ఒక కుటీర పరిశ్రమలలాగా అన్ని ప్రాంతాల్లో కూడా తయారుచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నేపథ్యంలో ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వైన్‌షాప్‌ల్లో వెంటనే తనిఖీలు చేయాలి. ఏది అసలు మద్యమో, ఏది నకిలీదో, కల్తీదో తేల్చాలి?ఈ వ్యవహారం వెనుక ఉన్న టీడీపీ నేతలను అరెస్ట్ చేయాలి?ఎక్సైజ్ శాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలి? బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి. ఇంకా జయచంద్రా రెడ్డితో ఒప్పందం కుదుర్చుకుని నకిలీ మద్యం దందా నడిపించిన కిలారు రాజేష్ ద్వారా ముడుపులు అందుకున్న వారి పైనా సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.నకిలీ, కల్తీ మద్యంవల్ల చనిపోయిన వారిని గుర్తించి, వారి కుటుంబాలను ఆదుకునేలా కూడా చర్యలు చేపట్టాలని కోరారు.ఇక వైన్‌షాప్‌ల కేటాయింపులో జరిగిన అక్రమాలు గుర్తించి, అనర్హులను తొలగించాలని.. మద్యం షాపులను మళ్లీ ప్రభుత్వమే నిర్వహించేలా చొరవ చూపాలని, మద్యం విక్రయ వేళలు కూడా తగ్గించాలని అలాగే బడులు, గుడులు, బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటుచేసిన వైన్‌షాప్‌లు,



బార్ల లైసెన్సులు రద్దుచేసేలా ప్రభుత్వానికి ఎక్సైజ్ శాఖ సిఫార్సు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.నకిలీ మద్యం దందా ఆధారాలతో సహా బట్టబయలు కావడంతో, ప్రజల ముందు దోషిగా నిలబడిన డైవర్షన్ కోసం ఈ సిట్ డ్రామాకు తెర లేపారు. ఈ దందాలో ఆయనకు ఏ మాత్రం ప్రమేయం లేకపోయిన కేసుపై కొంతైనా చిత్తశుద్ధి ఉంటే, మా పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు, నకిలీ మద్యంపై సిట్‌తో కాకుండా, సీబీఐతో దర్యాప్తు చేయించి తన నిర్దోషిత్వాన్ని, చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. అనంతరం ఎక్సైస్ సీఐకు వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి,హేమంత్ కుమార్ రెడ్డి, చెంగారెడ్డి, ప్రహల్లాద, మురళీకృష్ణ, నాగరాజ్, బాగా రెడ్డి, చలపతి రెడ్డి, చంద్ర, శ్యామ్, హైదర్, ముజ్జు, నరేష్, శ్యాంసుందర్ రాజ్, ప్రసాద్ రెడ్డి, శ్రీరాములు రెడ్డి, కమల్, హేమంత్, వైసిపి నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కీలక ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



కడప నగర **అక్టోబర్ 13 ( మనసులో మాట) :**అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి నగరంలోని రెండు కీలక ప్రాంతాల్లో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఓంశాంతి నగర్ 17వ రోడ్డుతో పాటు ప్రకాశ్ నగర్ విశ్వ అపార్ట్‌మెంట్ పరిసరాల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. మౌలిక వసతుల మెరుగుదల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. అక్కడే స్థానికులతో సెల్ఫీలు దిగుతూ సరదాగా మాట్లాడారు.

## లిక్కర్ మాఫియాను పెంచి పోషించింది జగనే



కర్నూలు **అక్టోబర్ 13 ( మనసులో మాట) :** ఏపీలో లిక్కర్ మాఫియాను పెంచి పోషించింది జగనే అని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. కర్నూలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం మాఫియాను అరికట్టే ప్రయత్నం చేస్తోందని చెప్పారు. నకిలీ మద్యాన్ని అరికట్టేందుకు సీఎం చంద్రబాబు కఠిన చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సక్సెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి కోరారు. ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. అమరావతి నిర్మాణంతో పాటు పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేశామన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు

## ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి



ఉమ్మడి కర్నూలు జిల్లాలో **అక్టోబర్ 13 ( మనసులో మాట)** :ఖరీఫ్ సీజన్‌లోని పంట ఉత్పత్తులు చేతికొస్తున్నాయి. పత్తి, వేరుసెనగ, మొక్కజొన్న, సోయాబీన్, మినుము, పెసర, సజ్జ తదితర దిగుబడుల అమ్మకాలు ప్రారంభమయ్యాయి. వ్యాపారులు, దళారులు ఇప్పటికే పల్లెల్లో పెద్దఎత్తున కొనుగోలు చేస్తున్నారు. పంట ఉత్పత్తులను రైతుల పేరుమీదే ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2.35 లక్షల హెక్టార్లకు పైగా పత్తి సాగైంది. పత్తి తీసే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సీసీఐ ద్వారా కనీస మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటివరకు కొనుగోళ్లు ప్రారంభం కాలేదు. ఇదే అవకాశంగా పలువురు వ్యాపారులు ధర తగ్గించేస్తున్నారు. క్వింటా రూ.6-7 వేల లోపు కొనుగోలు చేస్తున్నారు. దిగుబడులకు సంబంధించి మార్కెట్ ఫీజు (సెస్సు) ఎగ్గొడుతున్నారు.మొక్కజొన్న దిగుబడులను సైతం భారీగా కొనుగోలు చేసి తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు తరలిస్తున్నారు. చాలామంది దళారులు, వ్యాపారులు రైతుల పేరుతో సరిహద్దులు దాటించేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.వసూలు అంతంతమాత్రమే..ఉమ్మడి కర్నూలు జిల్లాలో 15 వ్యవసాయ మార్కెట్ కమిటీలుండగా కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు మార్కెట్ కమిటీలు మాత్రమే పనిచేస్తున్నాయి. మిగిలిన వాటిలో ఎలాంటి క్రయవిక్రయాలు జరగవు. పత్తికొండలో టమాటా క్రయవిక్రయాలు మాత్రమే జరుగుతాయి.కర్నూలు జిల్లాలో ఏడు మార్కెట్ల పరిధిలో 2025-26 సంవత్సరానికి రూ.40.40 కోట్ల సెస్సు వసూలు లక్ష్యం కాగా.. ఆగస్టు వరకు కేవలం రూ.8.53 కోట్లు మాత్రమే వసూలైంది.నంద్యాల జిల్లాలో ఎనిమిది విపణుల పరిధిలో రూ.26.66 కోట్లు లక్ష్యం కాగా.. గడిచిన ఆరు నెలల్లో రూ.10.40 కోట్లు మాత్రమే వచ్చింది.చేతివాటం ప్రదర్శిస్తూ..కర్నూలు జిల్లాలో 7, నంద్యాల జిల్లాలో 8 వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో 24 వ్యవసాయ తనిఖీ (చెక్‌పోస్టులు) కేంద్రాలున్నాయి. వీటిల్లో మార్కెటింగ్ శాఖ సూపర్‌వైజర్ స్థాయి అధికారులు విధులు నిర్వహించాలి. వారి స్థానంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులైన సెక్యూరిటీ గార్డులు పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో తనిఖీ కేంద్రాలు మొక్కుబడిగా సాగుతున్నాయి. కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలున్నాయి. బిల్లు పుస్తకాలు వారి వద్దే ఉంటున్నాయి. నాలుగైదు లారీల వ్యవసాయ ఉత్పత్తులను రవాణా చేస్తే ఒక లారీకి మాత్రమే సెస్సు వసూలు చేస్తున్నారు. మిగిలిన లారీలను ముడుపులు తీసుకొని పంపేస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వ ఖజానాకు భారీగా గండిపడుతోంది.

## బిర్యానీ తినిపిస్తానని బాలికతో పరారీ



పులివెందుల **అక్టోబర్ 13 ( మనసులో మాట) :** బిర్యానీ తినిపిస్తానని చెప్పి బాలికను తీసుకెళ్లి పరారయ్యాడు ఓ దుండగుడు. ఈ సంఘటన శుక్రవారం చోటు చేసుకోగా ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం... ఎర్రగుంట్లకు చెందిన రఘు అనే వ్యక్తికి పులివెందులలోని ఓ వీధిలో నివాసం ఉంటున్న మహిళతో పరిచయం ఉంది. అప్పుడప్పుడూ వచ్చి వెళుతుండేవాడు.ఈ క్రమంలో అదే వీధిలో నివాసం ఉంటున్న మరో మహిళను పరిచయం చేసుకున్నాడు. తనకు మాయలు, మంత్రాలు తెలుసని బంగారం, డబ్బులను రెండింతలు చేస్తానని నమ్మించాడు. ఈ క్రమంలో ఈ నెల పదో తేదీ శుక్రవారం ఆమె ఇంటికి వచ్చాడు. ఆమె కుమార్తె (17) పుట్టిన రోజు కావడంతో తనకు బిర్యానీ తినిపించుకుని వస్తానని చెప్పి వెంట తీసుకెళ్లాడు. ఎంత సేపటికీ తిరిగి రాలేదు. ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ రావడంతో ఆమె కంగు తిన్నారు. చుట్టు పక్కల గాలించినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో ఆదివారం పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### మహానందీశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.63.84 లక్షలు

మహానంది**అక్టోబర్ 13 ( మనసులో మాట)**: దక్షిణ భారతదేశంలో సుప్రసిద్ధిగాంచిన మహానంది పుణ్యక్షేత్రంలో స్వయంభుగా వెలసిన మహానందీశ్వర స్వామి సహిత కామేశ్వరి అమ్మవారి దేవస్థానంలో హుండీ లెక్కింపు కొనసాగింది. 86 రోజులకు గాను రూ. 63,84,938 ఆదాయం వచ్చినట్లుగా ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం క్షేత్రంలోని పలు దేవాలయాలు, అన్నదాన సత్రం, గోదర్శన ప్రాంతాల్లోని హుండీల్లో సమర్పించిన కానకలను లెక్కించారు.

## విజయవంతంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు

పత్తికొండ రూరల **అక్టోబర్ 13 ( మనసులో మాట)**: కూటమి విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పార్టీ నాయకత్వం న్యాయం చేస్తుందని మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పత్తికొండ తెదేపా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలన్నీ విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. మిగిలినవీ రాబోయే రోజుల్లో తప్పనిసరిగా అమలు చేసితీరుతామన్నారు. జీఎస్టీ సరళీకరణ తర్వాత



మొదటిసారిగా ఏపీలోని కర్నూలుకు ప్రధానమంత్రి మోదీ రావటం సంతోషకరమన్నారు. మోదీ సభను జయప్రదం చేయడానికి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## వెదర్ స్టేషన్లు, రెయిన్‌గేజ్ వ్యవస్థ బలోపేతం

చిత్తూరు**13 అక్టోబర్ 2025 (మనసులో మాట)** వెదర్ స్టేషన్లు, రెయిన్‌గేజ్ వ్యవస్థ బలోపేతం వర్షపాతం కొలిచే పరికరం రెయిన్‌గేజ్ (వర్షమాపకం). వాతావరణ మార్పులు, వాటి ప్రభావాలను అధ్యయనం చేసే ముఖ్యమైన సాధనమిది. ఈ మార్పులను రియల్ టైమ్‌లో తెలుసుకునే వ్యవస్థ గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో పక్కాగా అమలైంది. ఆటోమేటిక్ రెయిన్ గేజ్‌లు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో ఎంత వర్షపాతం నమోదైందో తెలుసుకునే వారు. వాటి ఆధారంగా అధికారులు తక్షణం చర్యలు తీసుకునేవారు. గత ప్రభుత్వంలో ఆ పనులు సక్రమంగా జరగలేదు. కొన్నిచోట్ల రెయిన్‌గేజ్‌లు మరమ్మతులకు గురయ్యాయి.ఇప్పటి వరకు ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు, రెయిన్‌గేజ్‌ల నిర్వహణను విపత్తు నిర్వహణ శాఖ చూసేది. ఇటీవల ఈ బాధ్యతల్ని ప్రణాళిక శాఖకు అప్పగించారు. తిరిగి వాటిని గాడిలో పెట్టే పనులు మొదలయ్యాయి. జిల్లాలో 64 ప్రాంతాల్లో వెదర్‌స్టేషన్లు, 38 చోట్ల ఆటోమేటిక్ రెయిన్ గేజ్‌లను ఏర్పాటు చేశారు. 20 చోట్ల యంత్రాలు మరమ్మతులకు గురయ్యాయి. వాటిని బాగు చేసేందుకు అందుబాటులోకి తెచ్చేందుకు సర్వీసు ఇంజినీర్లను నియమించారు. వారు అన్నింటినీ పరిశీలించి బాగు చేయిస్తున్నారు. త్వరలోనే వర్షపాతం గణన పక్కాగా అమలయ్యేలా కసరత్తు జరుగుతోంది. ఇప్పుడు: ప్రస్తుతం నమోదవుతున్న వర్షపాతం వివరాలను పక్కాగా అంచనా



వేయలేని పరిస్థితి ఉంది. తహసీల్దార్ కార్యాలయాల ఆవరణల్లో యంత్రాల వద్ద రోజూ మాన్యువల్‌గా వివరాలను సిబ్బంది నమోదు చేస్తున్నారు.త్వరలో: ఆటోమేటిక్ రెయిన్‌గేజ్‌లు అందుబాటులోకొస్తే 24 గంటల వ్యవధిలో ప్రతి గంటకు ఎంత వర్షపాతం నమోదైందో వివరాలు రియల్ టైంలో నమోదవుతాయి. వాతావరణంలో ఉష్ణోగ్రత, తేమ శాతం, వర్షపాతం, ఈదురు గాలులు వివరాలను తెలుసుకునే వెసులుబాటు కలుగుతుంది.

## బొప్పాయి ఉపాధిలో గొప్పోయి



రైల్వేకోడూరు, పుల్లంపేట **అక్టోబర్ 13 ( మనసులో మాట)** : ఫ్రూట్ కేక్.. దిల్‌పసంద్.. దిల్‌కుష్.. ఐస్‌క్రీమ్స్.. ఫ్రూట్ బ్రెడ్ వీటన్నింటిలో కనిపించేవి రంగు రంగుల చెర్రీ, టూటీ ఫ్రూట్స్. చిన్నారులు మొదలు పెద్దల వరకు ఇష్టంగా తినే వీటి తయారీకి రైల్వేకోడూరు ప్రాంతం నిలయంగా మారింది. ఇక్కడి నుంచి రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణ భారతదేశంలోని పలు ప్రాంతాలకు ఎగుమతి అవుతున్నాయి. రైతులు, వ్యాపారులకు ప్రభుత్వం, బ్యాంకులు తగిన చేయూతనిందిస్తే టూటీ ఫ్రూటీల తయారీ మరింతగా వృద్ధి చెందుతుంది.రూపం మారితే ధర అబ్బురం: రైల్వేకోడూరు ప్రాంతంలో నాలుగేళ్ల క్రితం వరకు ఎనిమిది పరిశ్రమలుండేవి. ఇప్పుడు ఆ సంఖ్య ఇరవైకి చేరింది. ఆరు నెలల పాటు కొనసాగే ఈ వ్యాపారంలో సుమారు రూ. పది కోట్ల వ్యాపారం సాగుతోంది. పీలింగ్ చేసిన బొప్పాయి టన్నుకు రూ. 5 నుంచి రూ. 8 వేల వరకు పలుకుతుంది. కిలో సగటున రూ. 5 పలికే బొప్పాయి ఒప్పులు.. చిప్స్, టూటీ ఫ్రూటీగా మారినప్పుడు రూ. 80 నుంచి రూ. 100 పలుకుతాయి.చెర్రీ ఫ్రూట్స్ ప్రోత్సహిస్తే ఉపాధి పదిలం: పీలింగ్ పరిశ్రమ నెలకొల్పలడానికి ప్రస్తుత పరిస్థితుల ప్రకారం సుమారు రూ. 20 లక్షల వరకు ఖర్చవుతుంది. ఒక్కో పరిశ్రమలో 15 మందికి ఉపాధి కల్పించవచ్చు. సీజన్ బాగుంటే ఆరు నెలలపాటు వ్యాపారం సాగుతుంది. బేకరీలు, ఐస్‌క్రీం కేంద్రాల్లో టూటీ ఫ్రూటీని విరివిగా కొనుగోలు చేస్తారు. 15 కిలోలుండే పెట్టె రూ. 1,200 నుంచి రూ. 1,500 వరకు పలుకుతుంది. వివిధ రంగుల్లో ఉండే చిప్స్‌ను బ్రెడ్లు, కేకులు, దిల్‌పసంద్, ఐస్‌క్రీంల వంటి వాటిలో విరివిగా వినియోగిస్తారు. రైల్వేకోడూరులోనే నెలకు సుమారు టన్ను వరకు వీటి వినియోగం ఉంటుందని బేకరీ నిర్వాహకులు చెబుతున్నారు.పీఎంఎస్ఎంఈతో ఔత్సాహికులకు రుణం: బొప్పాయి పీలింగ్ పరిశ్రమలకు ఆహార శుద్ధి(ఫుడ్ ప్రాసెసింగ్) యూనిట్ల కింద ఉద్యాన శాఖ తరఫున రాయితీ రుణాలు మంజూరు చేస్తారు. పరిశ్రమ విలువలో పది శాతం నిర్వాహకులు భరిస్తే మిగతా మొత్తం రుణంగా బ్యాంకు నుంచి మంజూరు చేయిస్తాం. అందులో 35 శాతం వరకు రాయితీ లభిస్తుంది. పీఎంఎస్ఎంఈ పథకం ద్వారా ఔత్సాహికులకు రుణ సదుపాయం లభిస్తుంది

## ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

నంద్యాల నేరవిభాగం **అక్టోబర్ 13 ( మనసులో మాట)** : మహిళలు, యువతులు, బాలికలను.. పోకిరీలు వేధిస్తే కన్నీళ్లు పెట్టుకోవడం అనేది పాత మాట. ప్రస్తుతం వారు ఎదురు తిరిగి తగిన బుద్ధి చెబుతున్నారు. అవసరమైతే చేతికి పని కల్పిస్తున్నారు. శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకుని మరింత శక్తిమంతులవుతున్నారు.శక్తి యాప్‌పై పోలీసు అధికారులు, సిబ్బంది జిల్లావ్యాప్తంగా పెద్దఎత్తున మహిళలకు అవగాహన కల్పిస్తున్నారు. వారి చరవాణుల్లో యాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తున్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తం చేస్తున్నారు. ఫలితంగా మహిళలు, బాలికలు సైతం చైతన్యవంతులవుతున్నారు. ఈ నేపథ్యంలో 46 వేల మందికిపైగా శక్తి యాప్‌లు డౌన్‌లోడ్ చేసుకోవడం విశేషం.ప్రత్యేక బృందాల ఏర్పాటుమహిళలు తమ సమస్యలను ధైర్యంగా చెప్పుకొనేందుకు పోలీసు శాఖ ప్రత్యేకంగా శక్తి బృందాలను ఏర్పాటుచేసింది. ఇందులో భాగంగా మహిళా కానిస్టేబుళ్లకు శిక్షణ ఇచ్చారు. జిల్లాలోని ప్రతి సబ్ డివిజన్ పరిధిలో ఒక శక్తి బృందాన్ని నియమించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే బాధితులు సంబంధిత ఫోన్ నంబర్లకు సమాచారం అందిస్తే శక్తి బృందాలు అక్కడికి చేరుకుని ఆకతాయిల పని పడతాయి. మరోవైపు శక్తి బృందాలు వివిధ పాఠశాలలు,



కళాశాలల్లోని విద్యార్థినులకు స్వీయ రక్షణపై అవగాహన కల్పిస్తుండటం విశేషం.రక్షణ మీవెంటే...శక్తి యాప్‌తో బహుళ ప్రయోజనాలున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ఎస్‌వోఎస్ బటన్ నొక్కగానే మీరు ప్రమాదంలో ఉన్న విషయం పోలీసు కంట్రోల్ రూమ్‌కు చేరుతుంది. పోలీసులు లొకేషన్ గుర్తించి వెంటనే అక్కడికి చేరుకుని రక్షిస్తారు. అలాగే యాప్‌లోని 112 నంబరు నొక్కితే కంట్రోల్ రూమ్‌కు చేరుతుంది. వెంటనే పోలీసులు అప్రమత్తమవుతారు.ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే శక్తి బృందాలకు సమాచారం ఇవ్వొచ్చు. 112, 100 నంబర్లతోపాటు శక్తి యాప్‌లో ఎస్‌వోఎస్ బటన్ నొక్కితే చాలు.. పోలీసులు మీరున్న ప్రదేశానికి చేరుకుని కాపాడుతారు.

## మైనింగ్ మాటున పెద్దఎత్తున అక్రమాలు



బేతంచెర్ల **అక్టోబర్ 13 ( మనసులో మాట)**:అధిక లోడుతో వెళ్తున్న టిప్పరు మైనింగ్ మాటున పెద్దఎత్తున అక్రమాలు జరుగుతున్నాయి. భారీగా దోపిడీ జరుగుతున్నా.. ప్రభుత్వ ఖజానాకు గండి పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. బేతంచెర్ల మండల పరిధిలోని హెచ్‌కొట్టాల గ్రామ శివారులో విస్తారంగా రంగురాళ్లు లభిస్తున్నాయి. తెల్ల బండలు తీసే క్రమంలో వచ్చిన వృథా రాళ్లను పక్కన పడేస్తారు. ఇవే పలువురికి ఆదాయ వనరుగా మారాయి. వీటిని ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్న చిప్స్ పరిశ్రమలకు తరలిస్తున్నారు.పొడిగా మార్చి.హెచ్‌కొట్టాలతోపాటు ఆర్ఎస్ రంగాపురం, అంబాపురం గ్రామాల సమీపంలో ఉన్న కొండ రాళ్లను ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా తరలిస్తున్నారు. ప్రతిరోజూ 30కిపైగా టిప్పర్లు, ట్రాక్టర్లలో ఎలాంటి వేబిల్లులు లేకుండా లారీలు, ట్రాక్టర్లలో చిప్స్ పరిశ్రమలకు రాళ్లను రవాణా చేస్తుంటారు. చిప్స్ పరిశ్రమల్లో పొడిగా మార్చిన తర్వాత ఒక్కో టన్నును రూ.650 నుంచి రూ.750కు అమ్ముతుంటారు. ప్రతి నెలా రూ.లక్షలు దీనికి కోళ్లదాణా తదితర వాటికి వినియోగిస్తుంటారు. ఇలా ప్రతిరోజూ వందల టన్నులను సిద్ధం చేసి తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ తదితర రాష్ట్రాలకు రవాణా చేస్తున్నప్పటికీ తనిఖీలు కానరావడం లేదు.సామర్థ్యానికి మించి.. ఒక్కో టిప్పరులో 35 నుంచి 40 టన్నులకుపైగా రాళ్లను తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టరులో 9 నుంచి 10 టన్నుల వరకు తీసుకెళ్తుంటారు. అధిక లోడుతో వెళుతుండటంతో రహదారులు ధ్వంసమవుతున్నాయి. మరోవైపు బేతంచెర్ల-డోన్ రహదారిపై రాళ్లు పడుతుండటంతో వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు.గతంలో బేతంచెర్ల నుంచి ఆర్.బుక్కాపురం గ్రామానికి ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తూ రోడ్డుపై ఉన్న రాయిని తప్పించబోయి అదుపు తప్పి పడిపోయారు. తలకు తీవ్ర గాయాలవడంతో ఆస్పత్రికి తరలించారు. వైద్యులు శస్త్రచికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.ఈ నేపథ్యంలో అధికారులు దృష్టి సారించి అక్రమ రవాణాను అడ్డుకోవడంతోపాటు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాల్సి ఉంది.

# సివిల్ వివాదాల్లో పోలీసులు తల దూర్చవద్దు

**గీత దాటితే వేటు తప్పదు: డీజీపీ శివధర్ రెడ్డి**



హైదరాబాద్‌జి **అక్టోబర్ 13(మనసులో మాట)** సివిల్ వివాదాల్లో పోలీసులు తలదూర్చవద్దని, సివిల్ వివాదా లను పరిష్కరించిన పోలీసు స్టేషన్లు, సంబంధిత అధికా రులపై తక్షణమే వేటు పడుతుందని డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు. హోం గార్డు నుంచి ఐపీఎస్ అధికారి వరకూ ఎవరూ సివిల్ వివాదాల్లో తల దూర్చవద్దని కోరుతూ రాష్ట్ర పోలీసులనుద్దేశించి రాసిన అంతర్గత లేఖలో శివధర్ రెడ్డి పేర్కొన్నారు. సివిల్ వివాదాలు సివిల్ కోర్టుల పరిధిలోకి వస్తాయన్న సంగతి ప్రతి పోలీసుకూ తెలుసునని, అయినా వాటిపై దృష్టి సారించే అధికారు లపై కఠిన చర్యలు తప్పవని తేల్చి చెప్పారు. పోలీసు యూనిఫామ్, అవినీతి కలిసి ఉండకూడదన్న డీజీపీ.. అవినీతి, అక్రమాలపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సిన పోలీసులే అవినీతికి పాల్పడితే ప్రజల్లో నమ్మకం పోతుందని చెప్పారు..

# బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశానికి రంగం సిద్ధం



హైదరాబాద్, అక్టోబర్ 13(మనసులో మాట)బీఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ మేరకు నేడు ఉదయం 10 గంటలకు రహమత్ నగర్‌లోని గ్రౌండ్స్ వద్ద విస్తృత స్థాయి సమావేశం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సమావేశానికి సుమారు ఐదువేల మంది కేడర్ హాజరుకానున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, ఇతర ప్రముఖ నేతలు ఈ సభలో పాల్గొనున్నారు. ఉప ఎన్నికలపై దిశానిర్దేశం ఈ సమావేశం ద్వారా బీఆర్ఎస్ శ్రేణులకు ఉప ఎన్నికల ప్రచార వ్యూహంపై స్పష్టత ఇవ్వనున్నారు. పాదయాత్రలు, ర్యాలీలు, సభలు, డోర్ టు డోర్ ప్రచారాలపై పార్టీ నాయకత్వం కేడర్‌కు దిశానిర్దేశం చేయనుంది. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలనే లక్ష్యం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇప్పటికే ఉన్న సిట్టింగ్ సీటును కాపాడుకోవడమే బీఆర్ఎస్ ప్రధాన లక్ష్యం. ఈ ఉప ఎన్నిక ద్వారా పార్టీ బలంగా ఉందన్న సంకేతాన్ని ప్రజలకు ఇచ్చేందుకు పార్టీ పూర్తిస్థాయిలో ప్రణాళికలు రచిస్తోంది. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, ఈనెల 15వ తేదీన అభ్యర్థిగా మాగంటి సునీత నామినేషన్ వేయనున్నట్లు తెలుస్తోంది. ఆమెను పోటీకి దింపి విజయం సాధించాలని బీఆర్ఎస్ లక్ష్యంగా పెట్టుకుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకత్వం ఇంకా ఎలాంటి వ్యూహాలతో ముందుకు వెళ్తుందో చూడాలి.

# వ్యర్థ పదార్థాలు, చెత్త చెదరాలు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోండి

**ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



హయత్ నగర్, **అక్టోబర్ 13 (మనసులో మాట)** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని డంపింగ్ యార్డు పోయే రహదారిపై అటు, ఇటు ప్రతి రోజు గుర్తు తెలియని వ్యక్తులు వ్యర్థ పదార్థాలు, చెత్త చెదరాలు వేస్తున్నారని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కి సమాచారం ఇవ్వగా వారు స్థానిక జీ.హెచ్.ఎం.సీ. అధికారులకు సమాచారం ఇవ్వగా వారు కొంతమేర రోడ్డు ప్రక్కన ఉన్న వ్యర్థాలను తొలగించడం జరిగింది. దానిలో భాగంగా సుధీర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డంపింగ్ యార్డు చుట్టు పక్కల ఇండ్లు లేవు కాబట్టి ఓటు హక్కు లేని కారణంగా ఈ రొడ్డును ఎవరు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతం లో సుధీర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి ల చొరవతో ఇక్కడ ఉదయం, సాయంత్రం పూట వాకింగ్ చేయడం జరిగేదని అన్నారు. ప్రస్తుతం ముక్కు మూసుకొని నడిచే పరిస్థితి ఉందని వారు అన్నారు. సుధీర్ రెడ్డి వస్తున్నారు అని అధికారులు తూతు మంత్రంగా కొన్ని వ్యర్థాలను తీయడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతం లో రోడ్డు ప్రక్కన హరిత హారం కార్యక్రమం లో భాగంగా రోడ్డుకు ఇరు వైపులా చెట్లు నాటడం జరిగిందని వారు గుర్తు చేశారు. ప్రతి రోజూ వేలాది మంది వాకింగ్ చేయడం జరిగేదని వారు అన్నారు. ఇప్పుడు రోడ్డు ప్రక్కన వ్యర్థ పదార్థాలు వేసి ప్రజలను తీవ్ర ఇబ్బందుల గురి చేస్తున్నారని వారు అసహ్యం వ్యక్తం చేశారు. ఇక్కడ రాత్రి పూట వ్యర్థ రసాయనాలు పోస్తున్న నేపథ్యం లో సీ.సీ.కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పుడు అట్టి సీ.సీ.కెమెరాలు కూడా దొంగతనం చేయడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సుధీర్ రెడ్డి స్థానిక జీ.హెచ్.ఎం.సీ. అధికారులకు ఫోన్ చేసి ఇక్కడ ఎవరు వ్యర్థ పదార్థాలు వేయకుండా చూడాలని వారు తెలియజేశారు. ప్రతినిత్యం పరిశీలించి, ఇక్కడ వ్యర్థాలు పోసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, జగదీష్ యాదవ్, జక్కిడి రఘువీర్ రెడ్డి, యాదగిరి నేత, పలువురు కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ పేజ్ 2 కు కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహా రెడ్డి పేరు పెట్టాలి



తుంగతుర్తి, **అక్టోబర్ 13 (మనసులో మాట)**సోమవారం రోజున తిరుమలగిరి మండల కేంద్రంలో సామాజిక అఖిలపక్ష నాయకుల సమావేశంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ ఎస్సారెస్పీ పేస్ 2 కాలువ కి కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరును ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1971 వ సంవత్సరం నుండి ఆయన ఈ తుంగతుర్తి, ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాంతానికి త్రాగు, సాగునీరు కోసం కచ్చితంగా ఎస్సారెస్పీ ద్వారా నీళ్లు తేవడమే తన జీవిత ఆశయంగా ఎన్నో పోరాటాలు నడిపినటువంటి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి కి ఆ కాలువకు ఆయన పేరు పెట్టడం ఆయనకే కాదు ఈ ప్రాంతానికి సముచిత గౌరవంగా భావిస్తామని ఆయన అన్నారు. అది కాకుండా నిన్న జరిగిన దివంగత మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభలో ముఖ్యమంత్రి ఎస్సారెస్పీ కాలువకు దామోదర్ రెడ్డి పేరును ప్రకటించడం తీవ్ర మనోవేదనకు గురి చేసిందని, దయచేసి ముఖ్యమంత్రి పూర్తి విషయాలను సేకరించి ఇక్కడ జరిగిన ఉద్యమాల వివరాలు తెలుసుకొని ఆ కాలువ ఇక్కడికి రావడానికి బి ఎన్ చేసిన పోరాటం ఇక్కడి ప్రజల ఉక్కు సంకల్పం తెలుసుకొని మరొక సారి పునర్ సమీక్షించాలని వారు అన్నారు. ఎస్సారెస్పీ కాల్వకు బీఎన్ పేరు పెట్టే విధంగా పునర్ ఆలోచన చేయాలని ఇక్కడ అఖిలపక్ష నాయకులు సంపూర్ణ మద్దతుతో డిమాండ్ చేశారు. దామోదర్ రెడ్డి ని ముఖ్యమంత్రి గౌరవించడం లో అర్థం ఉంది మేమందరం ఆయనకు మద్దతిస్తున్నాం, కానీ కాలువ పేరు పెట్టడంలో దామోదర్ రెడ్డి జీవించి ఉన్నప్పుడు బిఎన్ పేరు ప్రకటించారని గుర్తు చేస్తున్నాము. దయచేసి తుంగతుర్తి నియోజకవర్గం సాయిధ రైతంగా పోరాటానికి, ప్రజాస్వామ్య పోరాటాలకు పుట్టిన గడ్డా అని ఇక్కడ ప్రజల మనోభావాలు తీసుకోకుండా పేరును ప్రకటించడం ఇబ్బందికరమైన విషయమని, ఇప్పటి కైనా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి శ్రీరామ్ సాగర్ కాల్వకు బీఎన్ పేరు తప్పకుండా ప్రకటించాలని మేము ఆశిస్తున్నాము. అది ప్రజల అభిష్ఠానికి విలువ ఇచ్చినట్టు అవుతుందని ఆయన గుర్తు చేశారు. ఈ పత్రిక సమావేశం లో సిపిఐ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎల్లంల యాదగిరి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బూర్గుల ప్రభాకర్, ఎం సిపిఐ యు తుంగతుర్తి నియోజకవర్గ కార్యదర్శి నలుగురి రమేష్, జై భారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు దుస్సా రామ్మూర్తి, సిపిఎం పార్టీ తిరుమలగిరి మండల కమిటీ సభ్యులు వనం సోమన్న, సామాజిక ఉద్యమ నాయకులు చింతకింది సోమ నారాయణ నేత, చేను శ్రీనివాస్, కందుకూరి ప్రవీణ్, ఎండి ఖాసిం, పోరెళ్ల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో మరణించిన

# చంద్రశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన



ఎల్బీనగర్, **అక్టోబర్ 13 (మనసులో మాట)**అమెరికాలో ఓ దుండగుడి కాల్పుల్లో మరణించిన ఎల్బీనగర్ నియోజకవర్గం లోని బి.ఎన్.రెడ్డి నగర్ చెందిన విద్యార్థి పోలే చంద్రశేఖర్ కుటుంబాన్ని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ చంద్రశేఖర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. చంద్రశేఖర్ తల్లితో పాటు సోదరులను పరామర్శించి, తన సానుభూతిని తెలియజేశారు. చంద్రశేఖర్ మృతి చెందిన ఘటన తెలియగానే అమెరికాలోనే ఉన్న మధు యాష్కి కి విషయం తెలియగానే కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడారు. మృతదేహాన్ని తొందరగా ఇండియాకు తీసుకువచ్చేలా ప్రయత్నించాలని కుటుంబ సభ్యులు కోరారు. వెంటనే స్పందించిన ఆయన అక్కడి తెలుగు సంఘాల తో పాటు ఇండియన్ కాన్సెట్ అధికారులను సంప్రదించి, మృతదేహాన్ని త్వరగా ఇండియాకు పంపించేలా తగిన కృషి చేశారు.

ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థి చంద్రశేఖర్ మృతి చెందడం కుటుంబ సభ్యులందరికీ జీర్ణించుకోలేని విషయం అని అన్నారు. అమెరికాలో గన్ కల్చర్ ఈ మధ్య కాలంలో మరింత పెరిగిందన్నారు. పెట్రోల్ బంకులో కాల్పుల ఘటనకు సంబంధించి సీసీ కెమెరా రికార్డులను ఇప్పించేలా చూడాలని కుటుంబ సభ్యులు కోరారు. కాగా ఘటన జరిగిన పెట్రోల్ బంకులో ముందస్తుగా చంద్రశేఖర్ తో దుండగుడి తో ఎలాంటి పెనుగులాట కానీ, వాదన కానీ జరగలేదు అని నేరుగా వచ్చి కాల్పులు జరిపాడని తెలిసిందన్నారు. చంద్రశేఖర్ మృతి కుటుంబానికి భరించలేని దుఃఖాన్ని మిగిల్చిందని వారు అన్నారు. కుటుంబ సభ్యులకూ తన సానుభూతిని తెలిపారు. చంద్రశేఖర్ కుటుంబానికి తాము అండగా ఉంటామని, ప్రభుత్వం తరఫున తగిన సహకారం అందించేలా చూస్తామన్నారు. కార్యక్రమం లో కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, నాయకులు పర్వతి గణేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వినయ్ పటేల్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, దేరంగుల కృష్ణ, రమేష్ నాయక్, అంతటి శ్రీనివాస్, రేణు గౌడ్, కొండోజు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, అనసూయ, భాను, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## మనకెంతో మనకంత వాటా కోసం కదలిరండి




హైదరాబాద్ **అక్టోబర్ 13( మనసులో మాట)**దళిత సంఘాల,బీసీ సంఘాల బి ఎల్ పి పార్టీ ఆధ్వర్యంలో సిద్దిపేట లో బంధు విజయవంతం ఈ సందర్భంగా దళిత సంఘాల ఐకాస రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం , బీసీ సంఘాల సీనియర్ సత్తయ్య గ ,బీసీ సంక్షేమ సంఘం నవీన్ గౌడ్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ బీసీలకు ఎంత అన్యాయం జరుగుతున్నాదో చూడండి మార్క సతీష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ బైరి శంకర్ ముదిరాజ్ బాసన్ వెంకట్ బిజెపి జిల్లా అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు పాల్గొన్నారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ఎన్నో తంటాలు బడి 42 శాతం రిజర్వేషన్ల గురించి ప్రయత్నం చేస్తుంటే !రెడ్డి జాగృతి సంఘం పేరిట మాధవ రెడ్డి కోర్టులో కేసు వేసి లా నోటి కాడి బుక్కను లాక్కున్నారు.ఇది మనము ప్రతిఘటించవలసిన అవసరం ఉన్నది. ఇక చివరి అంకముకు వచ్చినది. కేంద్ర బిజెపి ప్రభుత్వానికి చురుకు తగిలిద్దాము.గవర్నర్ గారు బిల్లులు ఆమోదించకుండా తాత్సారం చేస్తున్నందుకు గవర్నర్ గారి పైన కూడా ఒత్తిడి తీసుకొద్దాం అందుకే బీసీ కులాల వారు ఏకం కావలసిన సమయం ఆసన్నమైంది బీసీ ఎస్సీ ఎస్టీ ఐక్యత వర్ధిల్లాలి అని అన్నారు అదేవిధంగా మేము ఎంతో మాకు అంత వాటా రావాలని డిమాండ్ చేశారు.

# నవంబర్ 23 న, మాలల రణభేరి

## మహాసభ ను జయప్రదం చేయండి

**మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య**



శామీర్ పేట, ఉప్పరపల్లి **అక్టోబర్ 13 మనసులో మాట** మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద రంజిత్ కుమార్, మాల మహానాడు మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి సరళ బృందానికి బైక్ ర్యాలీ తో ఘన స్వాగతంలి మాలల రణభేరి మహాసభ విజయవంతం కోసం మాలల చైతన్య యాత్రలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కు విచ్చేసిన మాల మహానాడు బృందానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు మోహన కృష్ణ నాయకత్వంలో శామీర్ పేట తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్దఎత్తున ఘన స్వాగతం పలికి యువత బైక్ ర్యాలీ తో ఉప్పర్ పల్లి లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వరకు తోడ్కొని వెళ్ళగా దారి పొడవున అంబేద్కర్ విగ్రహాలకు ఘన నివాళులు అర్పించారు అనంతరం జరిగిన సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే విద్యా సంవత్సరంలో మంథనిలో ఏటీసీ కేంద్రం



మంథని**అక్టోబర్ 13 (మనసులో మాట)**: మంథని ప్రాంతాన్ని సరస్వతి నిలయంగా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంథనిలో రూ.45 కోట్ల వ్యయంతో నూతన ఏటీసీ కేంద్రం, సామాజిక భవనాల నిర్మాణాలకు రూ.10 కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. పరిశ్రమల్లో అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించే దిశగా కేంద్రాలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా ఆధునీకీకరణ చేశామన్నారు. ఏటీసీ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు అభిస్తాయని, ఇటీవలే కాటారంలో రూ.35 కోట్లతో ఏటీసీని ప్రారంభించమన్నారు. రాబోయే విద్యా సంవత్సరం నుంచి మంథనిలో ఏటీసీ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు. రామగిరి, కమాన్పూర్, ముత్తారం, మంథని మండలాలకు చెందిన 87 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 38 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్, మార్కెట్ ఛైర్మన్ వెంకన్న, ఆర్డీవో సురేష్, తహసీల్దార్ కుమారస్వామి పాల్గొన్నారు

## మేడారం జాతర పనులను పరిశీలించిన మంత్రులు



తాడ్వాయి **అక్టోబర్ 13 (మనసులో మాట)** మేడారం సమ్మక్క- సారలమ్మ దేవతలను సోమవారం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క దర్శించుకున్నారు. వారికి అధికారులు, పూజారులు డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు గద్దెల ప్రాంగణ విస్తరణ పనులను పరిశీలించారు. దేవాదాయ రోడ్లు, భవనాల శాఖ ఇంజినీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. మేడారం హరిత హోటల్‌లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశమై మహా జాతరలో తాగునీరు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, దేవతల దర్శనం తదితర అంశాలపై చర్చించారు.

# నల్లగొండ జిల్లాలో ఇసుక తవ్వకాలపై సమగ్ర నివేదిక..



నల్లగొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠి నల్లగొండ **అక్టోబర్ 13(మనసులో మాట)**ఇసుక తవ్వకాలకు సంబంధించి వివిధ శాఖలు సమర్పించిన నివేదికలను క్రోడీకరించి నల్గొండ జిల్లాకు సంబంధించి రూపొందించిన జిల్లా సమగ్ర నివేదికను వెబ్సైట్ లో పొందుపరిచినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు .జిల్లాలోని ఇసుక తవ్వకాలకు సంబంధించి సాంకేతిక శాఖలైన నీటిపారుదల,గనులు, భూగర్భ జల వనరులు ,టీఎస్ ఎంఐడిసి, అటవీ, రెవెన్యూ, ముఖ్య ప్రణాళిక అధికారి శాఖల నుండి ఇసుక తవ్వకాలపై నివేదికలను కోరడం జరిగిందని ఈ మేరకు ఆయా శాఖలు సమర్పించిన నివేదికలన్నింటిని పూర్తిస్థాయి జిల్లా సమగ్ర నివేదికగా గా మార్చి పైన పేర్కొన్న వెబ్సైట్లో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు.వెబ్ సైట్ లో ఉంచిన జిల్లా సమగ్ర నివేదికపై ఏవైనా సందేహాలు ,సలహాలు అభ్యంతరాలు ఉంటే తేదీ 25.10.2025 లోగా కు పరిశీలనకు పంపవలసిందిగా కలెక్టర్ కోరారు.

## ఆర్టీఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాపోలు లింగస్వామి

**సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిపిస్తాం**



హయత్ నగర్, **అక్టోబర్ 13 (మనసులో మాట)**సమాచార హక్కు చట్టం పై అవగాహన పెంచేందుకు పని చేస్తున్న 'ఆర్టీఐ రక్షక్' సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాపోలు లింగస్వామిని నియమించినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఐ సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ లింగస్వామి చట్టంపై మంచి అవగాహన కలిగిన వ్యక్తి. రాష్ట్ర వ్యాప్తంగా కమిటీల ఏర్పాటు, సభ్యుల సమన్వయ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తారని విశ్వాసం ఉందని వారు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాపోలు లింగస్వామి మాట్లాడుతూ 2005లో అమలులోకి వచ్చిన ఆర్టీఐ చట్టం, పారదర్శక పాలనకు పునాది. చాల చోట్ల అధికారులు ఈ చట్టాన్ని పక్కాగా అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. సమాచారాన్ని ఇవ్వడంలో ఆలస్యం, తప్పుడు కారణాలతో తిరస్కరణలు వస్తున్నాయి. ఇది ప్రజలలో నిస్పృహ కలిగిస్తోందన్నారు. ప్రజలందరికీ ఆర్టీఐ చట్టంపై సరైన అవగాహన కలిగేలా సంస్థ తరఫున కార్యకర్తలతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేపడతాం అని వారు అన్నారు. ప్రజలు తమ హక్కులపై ప్రశ్నించాలి. అధికార వ్యవస్థపై భయపడకుండా సమాచారం అడిగే స్థితికి రావాలని వారు కోరారు. నా నియామకానికి సహకరించిన ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఐ సతీష్, ఆర్టీఐ రక్షక్ సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం సత్యనారాయణ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్ష పదవి ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం




నకిరేకల్ **అక్టోబర్ 13 (మనసులో మాట)** నకిరేకల్ పట్టణంలోని లక్ష్మీ సుజాత పంక్షన్ హాలో నిర్వహించిన నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్ష పదవి ఏంపిక కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాజీ జనరల్ సెక్రటరీ బిస్వరాజన్ మహంతి., నియోజకవర్గ ప్రజాపతినిదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎంపికకు నకిరేకల్ నియోజకవర్గ స్థాయి సమావేశం కు వచ్చిన ప్రతిఒక్కరికిధన్యవాదాలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే, సోనియా గాంధీ ఆదేశాల మేరకు నేడు జిల్లా అధ్యక్ష పదవి కోసం ఎన్నిక ప్రకియ మొదలైంది కాంగ్రెస్ పార్టీలోఏఎన్నిక జరిగిన,పారదర్శకంగానిర్వహించుకోవడంజరుగుతుంది..నల్ల గొండ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల కార్యకర్తల అభిప్రాయం తీసుకున్న తర్వాత, అధిష్టానం నిర్ణయం ప్రకటించడం జరుగుతుంది..మా నియెజకవర్గంకి ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరుతున్నా..అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా ఆ నిర్ణయం మేరకు మేము పనిచేస్తాం అని అన్నారు.

# సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి



హైదరాబాద్**అక్టోబర్ 13 (మనసులో మాట)** సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. హాస్టళ్లలో బోధన, బోధనేతర సిబ్బందికి ముఖ గుర్తింపు హాజరు విధానం అమలు చేయాలన్నారు. పూర్తి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో జవాబుదారీతనం కనిపించాలని స్పష్టం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సంక్షేమశాఖలపై కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు, వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని చెప్పారు. ప్రతి హాస్టల్‌లో మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయి డేటాను సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలని, హాస్టళ్లను సమీపంలోని వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. అధికారులు తరచూ హాస్టళ్లను సందర్శించి ఆరోగ్య తనిఖీలు చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి ప్రతినెలా గ్రీన్ ఛానెల్‌లో నిధులు అందేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

# ఆలస్యమైనా ప్రయోజనమే

ఖమ్మం **అక్టోబర్ 13 (మనసులో మాట)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో సెప్టెంబర్ 12న చేపపిల్లల టెండర్ల ప్రక్రియ పూర్తయ్యింది. టెండర్లను ఏపీలోని మచిలీపట్నం, ఆకివీడు, కైకలూరుకు చెందిన గుత్తేదారులు దక్కించుకున్నారు. ప్రభుత్వం తేదీ ప్రకటించగానే అక్కడి నుంచి చేపపిల్లలను సరఫరా చేయనున్నారు. ఖమ్మం జిల్లాలోని వైరా మత్స్యశాఖ ఆధ్వర్యంలో 14లక్షల చేపపిల్లలను పెంచుతున్నారు. ఇవీ ప్రస్తుతం పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. 'వారం రోజుల్లో చెరువులు, రిజర్వాయర్లలోకి చేపపిల్లలు వదులుతాం. అక్రమాలకు తావివ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటాం' అని ఖమ్మం జిల్లా మత్స్యశాఖ అధికారి జి.శివప్రసాద్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. మత్స్యకారులకు మేలు గతేడాది అక్టోబర్ మొదటి వారంలోనే చేపపిల్లలను పంపిణీ చేశారు. టెండర్ల ప్రక్రియ వల్ల ఈసారి కొంత ఆలస్యమైంది. ఈసారి అధిక వర్షాలే దీనికి కారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. వాగులు, వంకలు పొంగటం, చెరువులు, రిజర్వాయర్లు అలుగులు పారిన విషయం విదితమే. ఇప్పటికే చేపపిల్లలు పోసి ఉంటే చెరువుల నుంచి బయటికి వెళ్లేవి. తద్వారా మత్స్యకారులు నష్టపోయేవారు.

# పాతవే కదా.. 'ఫోన్లే' అనుకోవద్దు

కొత్తగూడెం **అక్టోబర్ 13 (మనసులో మాట)**: పాత ఫోన్ల సేకరణకు సైబర్ నేరగాళ్లు పల్లెలనే లక్ష్యంగా చేసుకుంటున్నారు. అక్కడి ప్రజలు పాత, పాడైపోయిన ఫోన్లను నిరుపయోగంగా భావిస్తారు. పట్టణాల్లో మాదిరిగా రీసైక్లింగ్ కేంద్రాలకు లేదా గుర్తింపు పొందిన డీలర్లకు అమ్మేయాలనే అంశంపై అవగాహన ఉండదు. ప్లాస్టిక్, స్టీల్ పాత్రలకు లేదా తక్కువ మొత్తంలో డబ్బుకు ఆశపడి పాత ఫోన్లను అప్పగిస్తారు. చరవాణి ఒకరిది.. నేరం వేరొకరిదిప్రతి మొబైల్ ఫోన్‌కు ఇంటర్నేషనల్ మొబైల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ(ఐఎంఈఐ) నంబర్ ఉంటుంది. సైబర్ నేరం జరిగినప్పుడు పోలీసులు ఆ నంబర్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభిస్తారు. పాత ఫోన్ అమ్మిన వ్యక్తి అపరాధిగా తేలుతారు. అసలు నేరం చేసినవారు తప్పించుకుంటారు. పల్లెల్లో సేకరించిన పాత ఫోన్లను చాలావరకు ఝార?ండ్, బిహార్ వంటి రాష్ట్రాల్లోని సైబర్ నేరాల కేంద్రాలకు తరలిస్తారు. మరమ్మతులు చేసి నకిలీ



పేర్లతో తీసుకున్న సిమ్‌కార్డులను వేసి మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ నేరాల ద్వారా వచ్చిన సొమ్ములో కొంతభాగాన్ని పాత ఫోన్లు సేకరించిన వారికి కమీషన్‌గా చెల్లిస్తున్నారు. ప్రమాదం పొంచి ఉందిలా..పాడైన ఫోన్లలో సిమ్‌కార్డు మరిచిపోయినా.. డేటాను ఫార్మాట్ చేయకపోయినా ఇబ్బందులు తప్పవు. వ్యక్తిగత చిత్రాలు, వీడియోలు, నంబర్లు నేరగాళ్లకు చిక్కితే వారి నుంచి ఆర్థిక వేధింపులకు గురయ్యే ప్రమాదముంది. పాత ఫోన్‌లో బ్యాంకింగ్ యాప్‌లు, చెల్లింపుల వివరాలు కనిపిస్తే ఆర్థికపరమైన మోసాలు జరగవచ్చు. నేరం చేయకపోయినా, నేరానికి సహకరించినట్లుగా భావించే అవకాశముంది. పోలీసు విచారణ ఎదుర్కోవాల్సి రావచ్చు.ఇవిగో జాగ్రత్తలు ఎవరైనా వ్యక్తికి లేదా డీలర్‌కు ఫోన్ విక్రయిస్తే వారి చిరునామా, ఆధార్ వివరాలు సేకరించాలి. ఫోన్ అమ్మినట్లుగా (ఐఎంఈఐ నంబర్, విక్రయించిన తేదీ పేర్కొంటూ) రసీదు పొందాలి. ఏరోజు, ఎవరికి విక్రయించారనే సమాచారం ఉంటే భవిష్యత్తులో ఆ ఫోన్ ద్వారా నేరం జరిగినా పోలీసుల దర్యాప్తు నుంచి సురక్షితంగా బయటపడవచ్చు.పాత సామాన్లు కొనే అపరిచితులకు ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైళ్లు విక్రయించవద్దు. అలాంటి వారి ద్వారా సైబర్ కేటుగాళ్లకు ఫోన్లు చేరుతున్నాయి. పాత ఫోన్లు అమ్మేటప్పుడు జాగ్రత్తలు తీసుకోకపోతే చట్టపరంగా ఇబ్బందులు ఎదు ర్కోవాల్సి వస్తుంది.

# అశోకుడు కుంచె పడితే అద్భుతమే



కాశీబుగ్గ **అక్టోబర్ 13 (మనసులో మాట)**:చిత్రలేఖనంలో రాణిస్తూ.. అంచెలంచెలుగా ఎదుగుతున్నారు వరంగల్ నగరంలోని గిర్మాజీపేటకు చెందిన బలభద్ర అశోక్‌కుమార్. సినీ హాస్య నటుడు బ్రహ్మానందం జీవిత కథాంశంతో వెలువడిన 'నేను బ్రహ్మానందం' అనే పుస్తకానికి తాజాగా తమిళం, కన్నడ, మళయాల భాషల్లో ముఖచిత్రాలు(కవర్ పేజీ) తీర్చిదిద్ది.. విమర్శకుల ప్రశంసలు పొందారు. తెలుగులో నేను బ్రహ్మానందం అనే పుస్తకం గతంలోనే ముద్రించినా.. బ్రహ్మానందానికి ముఖచిత్రం(కవర్ పేజీ)పై అసంతృప్తి ఉండేది. ఈక్రమంలో వరంగల్‌కు చెందిన అశోక్ చక్కగా బొమ్మలు వేయగలడు.. ముఖచిత్రం అద్భుతంగా రూపొందించగలడని వరంగల్ రాంకీ కాలనీకి చెందిన సూక్ష్మ చిత్రకారుడు మట్టెవాడ అజయ్ ద్వారా తెలుసుకున్నారు బ్రహ్మానందం. గత నెలలో అశోక్‌ను హైదరాబాద్‌లోని తన ఇంటికి పిలిపించుకున్నారు. మూడు భాషల్లో ముఖచిత్రాలు వేయమని స్వయంగా కోరడంతో అశోక్ చక్కగా బ్రహ్మానందం ఫొటోతో ముఖచిత్రం తీర్చిదిద్దారు. దాన్ని చూసిన హాస్యబ్రహ్మ బాగుందని అభినందించారు. బాల్యం నుంచే..వరంగల్ నగరం ఉర్సు కరీమాబాద్ ప్రాంతానికి చెందిన బలభద్ర లలిత- లక్ష్మీనారాయణ ఏడుగురు సంతానంలో అశోక్‌కుమార్ అయిదోవాడు. బాల్యం నుంచే చిత్రకారుడిగా పేరు తెచ్చుకున్నారు. ఎంఏ సామాజిక శాస్త్రంతోపాటు చిత్రలేఖనంలో పట్టా పొందారు. ఓరుగల్లు నగరానికి చెందిన గుండు మధుసూదన్ శిష్యరికంలో చిత్రలేఖనంలో మరింత రాటుదేలారు. 1990లో వరంగల్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ డ్రాయింగ్ టీచర్‌గా పనిచేస్తూనే.. స్క్రీన్ ప్రింటింగ్ రంగంలో అడుగుపెట్టాడు. 1993లో వరంగల్ భగవద్గీత విద్యాలయంలో డ్రాయింగ్ టీచర్‌గా అవకాశం వచ్చింది. అటు పిల్లలకు మెలకువలు నేర్పిస్తూనే సూక్ష్మ చిత్రకారుడిగా తన ప్రతిభకు పదునుపెట్టాడు. 1994లో 2.5 స్క్వేర్ మిల్లీమీటర్ల పేపర్‌తో 28 మడతలుగా హంసను తయారు చేసి "లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్"లో స్థానం సంపాదించారు. గ్రాఫిక్స్ డిజైనర్‌గా..స్క్రీన్ ప్రింటర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన అశోక్‌కుమార్ అనంతరం గ్రాఫిక్ డిజైనర్‌గా సత్తా చాటారు. కంప్యూటర్ ద్వారా లోగోలను వేయగల సమర్థుడు అశోక్. ఇప్పటి వరకు 1200కు పైగా లోగోలను తీర్చిదిద్ది రికార్డు సృష్టించారు. 35 ఏళ్లుగా డిజైనింగ్ రంగంలో ఉన్న అశోక్ 50 మంది శిష్యులకు తనకు తెలిసిన గ్రాఫిక్స్ గురించి నేర్పించారు. 2012లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కాకతీయ ఉత్సవాల లోగో రూపొందించారు. ప్రస్తుతం వరంగల్ మహానగర పాలక సంస్థ ఉపయోగిస్తున్న లోగో అశోక్ తీర్చిదిద్దిందే కావడం గమనార్హం.

# ఎక్కడి పనులు అక్కడే

ఖమ్మం **అక్టోబర్ 13 (మనసులో మాట)**: సామాజికవర్గాల వారీగా స్థాపించిన గురుకుల పాఠశాలలన్నింటినీ ఒకే గొడుకు కిందికి తీసుకొచ్చి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుచేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. అందుకు అనుగుణంగా జిల్లాలో ఒక్కో నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలను మంజూరు చేసింది. ఐదు శాసనసభ స్థానాలు ఉండగా.. ఐదుచోట్ల భవన నిర్మాణానికి స్థలాలను అధికారులు గుర్తించారు. ఒక్కో పాఠశాలను రూ.200 కోట్లతో అత్యాధునికంగా నిర్మించాల్సి ఉంది. గురుకులాలకు అంకురార్పణ జరిగి ఏడాదవుతున్నా.. ఎక్కడా తుది దశకు చేరుకోలేదు. ఒక్కోచోట స్థలాల గుర్తింపు, శంకుస్థాపన, పునాది పనులతో సరిపుచ్చారు. ఒక్కచోటే ముందడుగుమధిర నియోజకవర్గానికి సంబంధించి బోనకల్లులో గురుకుల నిర్మాణానికి స్థలాన్ని గుర్తించారు. గతేడాది శంకుస్థాపన చేశారు. రెండు నెలల క్రితం పనులు మొదలుపెట్టారు. ఇప్పటివరకు పునాది పనులు పూర్తికాగా.. మూడు, నాలుగు బ్లాక్‌లకు పిల్లర్లు వేశారు. గుట్ట ప్రాంతంలో స్థలాన్ని గుర్తించటంతో చదును చేయటం ఆలస్యమైంది. ఇటీవల కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పనులను పరిశీలించి దిశానిర్దేశం చేశారు. ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి రఘునాథపాలెంలో యంగ్ ఇండియా గురుకులాన్ని



నిర్మించాలని భావించారు. స్థలాన్ని గుర్తించినా పనులు మొదలుపెట్టలేదు. సత్తుపల్లి నియోజకవర్గంలో కల్లూరు మండలం చెన్నూరులో నిర్మించాలని నిర్ణయించారు. ఇక్కడ టెండర్లు ఖరారు కాలేదని తెలిసింది. వైరా నియోజకవర్గంలో తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో స్థలాన్ని ఎంపిక చేశారు. శంకుస్థాపన జరగలేదు. పాలేరు నియోజకవర్గానికి మంజూరైన గురుకులానికి ఖమ్మం గ్రామీణ మండలం పొన్నెకల్లులో గతేడాది అక్టోబరు 11న శంకుస్థాపన చేశారు. ఏడాది పూర్తయినా.. పునాది పనులూ మొదలుకాలేదు. ఎంపిక చేసిన స్థలాల్లో చెట్లు పెరిగాయి. వచ్చే విద్యాసంవత్సరానికి భవనాలు పూర్తిచేయాలని భావించినా.. ఒక్కచోట మినహా ఎక్కడా పనులు పట్టాలెక్కలేదు. 2026-27 విద్యాసంవత్సరంలో సకల వసతులతో కూడిన ప్రాంగణంలో చదువుకోవాలనుకున్న విద్యార్థుల కల నెరవేరని పరిస్థితి నెలకొంది.

# సత్ఫలితాల సాధనకు చర్యలు



కామారెడ్డి విద్యావిభాగం **అక్టోబర్ 13 (మనసులో మాట)**: గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమీప మండల కేంద్రాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్నారు. కొవిడ్‌కు ముందు, తర్వాత విద్యార్థుల ప్రతిభా సామర్థ్యాలు దెబ్బతిన్నాయి. రెండేళ్ల నుంచి విద్యార్థుల చదువులు కాస్తా గాడిలో పడుతున్నాయి. ఉత్తీర్ణత శాతం పెరిగినా ఇంటర్ ఫలితాల్లో జిల్లా.. రాష్ట్రస్థాయిలో అట్టడుగు స్థానానికి చేరింది. 2023-24, 2024-25 విద్యాసంవత్సరాల్లో జిల్లా చివరి స్థానంలో నిలిచింది. దీంతో జిల్లా అధికారులు మేల్కొన్నారు. ఈ విద్యాసంవత్సరం ఎలాగైనా ఇంటర్ వార్షికపరీక్షల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచి జిల్లాపేరును నిలబెట్టాలని సంకల్పించారు. అందుకు పిల్లల చదువు తీరును, వారి ప్రతిభా సామర్థ్యాలను ఎప్పటికప్పుడు వారి తల్లిదండ్రులకు చేరవేస్తున్నారు. ప్రత్యేక తరగతుల్లో విద్యార్థుల సరళిపై వివరాలు సేకరిస్తున్నారుగ్రూపులుగా విభజించి..ఇప్పటికే జిల్లాలోని 60 శాతం కళాశాలల్లో ప్రత్యేక తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ వారంలో మిగిలిన అన్ని కళాశాలల్లో ప్రారంభించాలని అధికారులు ప్రణాళిక రూపొందించుకున్నారు. జిల్లాలో చాలా మంది విద్యార్థులు తల్లిదండ్రులు చేసే పనులకు చేదోడువాదోడుగా ఉంటున్నారు. వ్యవసాయ, ఇతర కూలీ పనులకు వారి వెంట వెళుతున్నారు. రోజూ కళాశాలకు రావడం లేదు. ఇవి ఫలితాలపై ప్రభావం చూపుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకున్న అధికారులు పిల్లలను రోజువారీగా నిర్వహించే తరగతులతోపాటు ప్రత్యేక తరగతులకు పంపించాలని వారి తల్లిదండ్రులకు సూచిస్తున్నారు. ఆయా సబ్జెక్టుల్లో వెనుకబడిన వారి వివరాలను అధికారులు సేకరించారు. గ్రూపులుగా విభజించి అధ్యాపకులు వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. జిల్లాలో ప్రభుత్వ ఇంటర్ కళాశాలలుకళాశాలలు: 20 విద్యార్థులు: 6832మెరుగైన ఫలితాల సాధనకే..ఇంటర్ వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం. విద్యార్థుల ప్రతిభా సామర్థ్యాలను తెలుసుకుంటున్నాం. ప్రత్యేక తరగతుల ద్వారా పిల్లల్లో నైపుణ్యాల పెంపునకు కృషిచేస్తున్నాం. విద్యార్థులు చదువులను నిర్లక్ష్యం చేయొద్దని తల్లిదండ్రులకు



## వాహనదారుల ఎదురుచూపులు



కామారెడ్డి కలెక్టరేట **అక్టోబర్ 13 (మనసులో మాట్**: జిల్లాలో ఎలక్ట్రిక్ వాహనాలు(ఈవీ) రోజురోజుకు పెరుగుతున్నాయి. ప్రజలు ఛార్జింగ్ వాహనాలు కొనుగోలు చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. ఈవీల కొనుగోళ్లపై కేంద్ర ప్రభుత్వం రూ.10 వేల వరకు రాయితీ కూడా ఇస్తోంది. జిల్లాలో సరిపడా ఛార్జింగ్ కేంద్రాలు అందుబాటులోకి రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

జిల్లాలో ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియ ముందుకు పడడం లేదు. రెండున్నరేళ్ల క్రితం టెండర్ల వరకు వెళ్లిన ప్రక్రియ ఆ తర్వాత నిలిచిపోయింది. కామారెడ్డి జిల్లాకు 2023లో తొలి విడతలో 10 ఈ-ఛార్జింగ్ కేంద్రాలను మంజూరు చేశారు. ఇందులో 9 కేంద్రాలను నిర్మించతలపెట్టారు. స్థలాల ఎంపిక పూర్తికావడంతో టెండర్ల ప్రక్రియ చేపట్టారు. ఆ తర్వాత టెండర్ల గురించి అస్సలు పట్టించుకోవడం లేదు. దీంతో ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలుచేసిన వారు ఛార్జింగ్‌కు ఇబ్బందులు పడుతున్నారు. వాటిపై ఆసక్తి చూపుతున్న వారు డోలాయమానంలో పడ్డారు.మార్ట్‌గేజ్ చేసినా..ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగం రోజురోజుకు పెరుగుతుండటంతో జిల్లాలో ఈ-ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటుకు అప్పటి కలెక్టర్ జితేశ్ వి పాటిల్ చొరవతో అధికారులు ప్రభుత్వ స్థలాలను ఎంపిక చేశారు. 9 కేంద్రాలను ఏర్పాటుచేయాలని భావించారు. వీటిని నడిపినందుకు రెడ్కో. రెవెన్యూ శాఖకు కొంత మొత్తంలో అద్దె చెల్లించేందుకు అంగీకారం కూడా కుదిరింది. ఆ స్థలాలను రెడ్కో పేరిట మార్ట్‌గేజ్ చేయించారు. తొమ్మిది కేంద్రాల్లో ఏడింటిని జాతీయ రహదారులకు ఇరువైపులా నిర్మించాలని నిర్ణయించారు. తర్వాత వాటి ఏర్పాటు విషయాన్ని పట్టించుకోవడం లేదు. దీంతో తమ ఈవీలకు ఛార్జింగ్ ఎలా చేయించాలని వాటి యజమానులు ఆందోళన చెందుతున్నారు. ఛార్జింగ్ కేంద్రాలు లేకపోతే కొత్తగా ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలుచేసే వారు తగ్గిపోతారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఎంపిక చేసింది ఇక్కడే..భిక్కనూరు మండలంలో 2, కామారెడ్డిలో 2, సదాశివనగర్‌లో 3 కేంద్రాలు జాతీయ రహదారుల పక్కన, కామారెడ్డి(కలెక్టరేట్), ఎల్లారెడ్డి పట్టణంలో ఒక్కో కేంద్రం చొప్పున.

## బాణసంచా అక్రమ నిల్వలపై దాడులు



హైదరాబాద్**అక్టోబర్ 13 (మనసులో మాట)**: నగరంలోని మలక్‌పేటలో బాణసంచా అక్రమ నిల్వపై పోలీసులు దాడులు నిర్వహించారు. శాలివాహననగర్‌లోని ఓ దుకాణంలో మందుగుండు సామగ్రి నిల్వచేస్తున్న వ్యక్తిని అరెస్టు చేశారు. రూ.8 లక్షల విలువైన బాణసంచాను స్వాధీనం చేసుకున్నారు.

# బంగారం మన దీప్తి

పర్వతగిరి,**అక్టోబర్ 13 (మనసులో మాట)**: వరంగల్ జిల్లాకు చెందిన పారా అథ్లెట్ జీవాంజి దీప్తి పరుగు పందెంలో ఇప్పటికే ఎన్నో విజయాలు సాధించింది. జపాన్‌లో జరిగిన పారా అథ్లెటిక్స్ పోటీల తర్వాత ప్రతీసారి పసిడికి చేరువగా వచ్చి.. ఆగిపోతోంది. అయినా పట్టువదలకుండా ప్రయత్నిస్తూనే ఉంది. ఎట్టకేలకు తాజాగా ఆస్ట్రేలియా దేశంలోని బ్రిస్బేన్‌లో జరిగిన 'విర్టస్ వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025'లో బంగారు పతకం సాధించింది. దీంతో స్వగ్రామం కల్లెడలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మారుమూల గ్రామం నుంచి అంతర్జాతీయ వేదికలపై దేశ కీర్తిని ఇనుమడింపజేస్తున్న దీప్తి ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తోంది. 'లక్ష్య' అండదండలతో..వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబం నుంచి వచ్చిన దీప్తి దివ్యాంగురాలు. తనకున్న వైకల్యాన్ని ఐక్యూ(ఇంటెలిజెన్స్ కోషియంట్)ను లెక్కచేయకుండా క్రీడల్లో రాణిస్తోంది. మొదట గ్రామంలోని ఆర్డీఎఫ్ పాఠశాల పీఈటీ సూచనతో క్రీడారంగంలో అడుగుపెట్టింది. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియానికి రావడంతో ఆమె ప్రతిభను ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేశ్ గుర్తించారు. హైదరాబాద్‌లో మెరుగైన శిక్షణ ఇప్పించారు. అనంతరం ఈనాడు సీఎస్ఆర్ కార్యక్రమం 'లక్ష్య' అండదండలతో అంతర్జాతీయ స్థాయిలో పతకాల పంట పండిస్తోంది.కాంస్యం, రజతం, పసిడి..దీప్తి మొదటి నుంచి ఫలితాలను దృష్టిలో పెట్టుకోకుండా అత్యుత్తమ ప్రదర్శనే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. గతేడాది జపాన్‌లో జరిగిన పారా అథ్లెటిక్స్‌లో ప్రపంచ రికార్డు తిరగ రాసింది. టీ-20 400 మీటర్ల పరుగులో స్వర్ణం కైవసం చేసుకోవడంతో పారా ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. పారిస్ పారా ఒలింపిక్స్‌లో కాంస్య పతకం



సాధించడంతో తన ప్రస్థానాన్ని ఘనంగా చాటింది. ఆమె ప్రతిభను గుర్తించిన భారత ప్రభుత్వం అర్జున అవార్డుతో సత్కరించింది. గత నెల 27 నుంచి అక్టోబరు 5 వరకు దిల్లీలో జరిగిన ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో టీ-20 400 మీటర్ల పరుగు విభాగంలో బరిలోకి దిగిన దీప్తి అద్భుతమైన ప్రదర్శనతో రజత పతకం సాధించింది. తాజాగా 'విర్టస్ వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025'లో బంగారు పతకం అందుకుంది.ఈ సందర్భంగా దీప్తి 'న్యూస్‌టుడే'తో చరవాణిలో మాట్లాడుతూ.. సోమవారం 200 మీటర్ల పరుగు పందెం ఉందని, ఆ పోటీల్లోనూ పసిడి పతకమే లక్ష్యంగా బరిలోకి దిగుతానని ధీమా వ్యక్తం చేశారు.

ఈ విషయం తెలియడంతో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వేర్వేరు ప్రకటనల్లో జీవాంజి దీప్తికి అభినందనలు తెలిపారు.

## క్రీడా స్థలం ఉన్నా పీఈటీ లేని మహబూబాబాద్ మండలం మాధవాపురం ఉన్నత పాఠశాల



మానుకోట **అక్టోబర్ 13 (మనసులో మాట)**: చదువుతోపాటు క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి తోడ్పతుతాయి. అందువల్లే క్రీడల ప్రాధాన్యం గుర్తించాలని విద్యావేత్తలు కోరుతారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యాశాఖకు తాజాగా చేసిన సూచనతో ఇక ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయుల కొరత తీరేందుకు మార్గం సుగమం అవుతుందనే ఆశలు విద్యార్థుల్లో రేకెత్తాయి.తర్ఫీదు లేక..ఉమ్మడి జిల్లా వివిధ క్రీడలకు నిలయంగా ఉంటోంది. ఒక్కో జిల్లా ఒక్కో క్రీడలో పేరొందింది. ఎంతోమంది పీఈటీలు ఆయా క్రీడల్లో పాఠశాల స్థాయిల్లోనే మెరికల్లాంటి, ప్రతిభ కలిగిన విద్యార్థులకు శిక్షణ ఇస్తూ జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్నారు. విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి ఉంటేనే సరిపోదు. అందుకు అనుగుణంగా తర్ఫీదునిచ్చే పీఈటీలు అవసరం. వారి శిక్షణలోనే క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోగలరు. మెలకువలు నేర్చుకుంటేనే క్రీడల్లో రాణించగలరు. నామమాత్రంగా నిర్వహణ ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో పీఈటీలు ఉన్నప్పటికీ పలు ప్రభుత్వ, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఏళ్ల తరబడి లేక క్రీడల నిర్వహణ నామమాత్రంగా సాగుతోంది. జాతీయ పండగల సందర్భంలోనే ఆటలు ఆడిస్తున్నారు. ఎస్జీఎఫ్ క్రీడలను మండల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు నిర్వహించినా చాలా మంది విద్యార్థులు మండల లేదా జిల్లాస్థాయికే పరిమితమవుతున్నారు. ప్రతిభ ఉన్నా.. సరైన సాధన లేక జాతీయ స్థాయికి చేరుకోలేక పోతున్నారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లోనూ పీఈటీ పోస్టులు లేవు. కొన్ని ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నతీకరించినా అక్కడా ఈ పోస్టులను మంజూరు చేయడం లేదు. ఉన్నత పాఠశాలల్లో క్రీడాపరికరాల కొనుగోలుకు సమగ్రశిక్ష నిధులు మంజూరు చేస్తున్నా పీఈటీలు లేక కేవలం క్రీడా పరికరాలు అలంకార ప్రాయంగా మిగిలిపోతున్నాయి.

# కళ్లు కామంతో మూసుకుపోతున్నాయి

నిజామాబాద్ నేరవిభాగం: అభం శుభం తెలియని టీనేజర్లపై అఘాయిత్యాలకు అడ్డుకట్ట పడటం లేదు. కొందరి కళ్లు కామంతో మూసుకుపోతున్నాయి. వావి వరుసలు మరిచి పసికందులపైనా దాష్టీకాలకు తెగబడుతున్నారు. ఇలాంటి ఘటనలు జిల్లాలో తరచూ చోటు చేసుకుంటున్నాయి. దోషులకు సత్వరం కఠిన శిక్షలు పడేలా చూడటంతో పాటు తల్లిదండ్రులు అప్రమత్తమైతేనే దారుణాలకు అడ్డుకట్ట పడుతుంది.ఇటీవల నవీపేట్ మండలంలో ఓ మైనర్‌పై కన్నతండ్రే పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఇది ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించిన ఘటన మాయని మచ్చగా మిగిలింది. విద్యాబుద్ధులు నేర్పించి కన్నబిడ్డల్లా చూసుకోవాల్సిన ఓ ఉపాధ్యాయుడు తన విద్యార్థినితో పలుమార్లు అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ ఉదంతం కొద్దిరోజుల క్రితం కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకోగా.. తల్లిదండ్రుల ఫిర్యాదుతో ప్రబుద్ధుడిపై పోక్సో కేసు నమోదైంది. చాలా కేసుల్లో బంధువులో.. పరిచయస్థులో నిందితులుగా పట్టుబడుతున్నారు. మరికొందరు మద్యం మత్తులో ఆడపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇటీవల వెల్లడైన 'జాతీయ నేర గణాంక సంస్థ-2023 (ఎన్‌సీఆర్‌బీ)' నివేదిక ప్రకారం జిల్లాలో పోక్సో కేసులు పెరుగుతున్నాయి. 2022లో 64 కేసులు నమోదుకాగా 2023లో ఆ సంఖ్య 72కి పెరిగింది. ఇవికాకుండా కేసులు నమోదు కాని, బయటకు పొక్కని ఉదంతాలు ఇంకెన్నో ఉన్నాయి. పోక్సో కేసుల నిందితులిలా (శాతాల్లో) కుటుంబీకులు, బంధువులు: 25 స్థానికులు/పరిచయస్థులు: 55 ప్రేమపేరుతో మోసం



చేసేవారు: 20 తెలియజెప్పాలి.. అండగా నిలవాలి..యుక్త వయసు బాలికలకు ఇళ్లల్లో పాఠశాలల్లో గుడ్‌టచ్ - బ్యాడ్ టచ్ (మంచి స్పర్శ, చెడు స్పర్శ)ల గురించి అవగాహన కల్పించాలి. బాలికలు తమ బాధలు తెలిపేలా 'ఫిర్యాదుల పెట్టె'లను సక్రమంగా నిర్వహించాలి.18 ఏళ్లలోపు వారిని ఒంటరిగా ఇళ్లల్లో, లేదా పొరుగు వారి వద్ద ఎట్టి పరిస్థితుల్లో వదిలి వెళ్లొద్దు. అత్యవసరమైతే తప్ప ఆడపిల్లలను వెంట తీసుకెళ్లడమే మేల చదువుకునే చోట, బయట ప్రదేశాల్లో ఎవరైనా వేధిస్తున్నారేమో సున్నితంగా ఆరా తీస్తుండాలి.

ఈవ్‌టీజింగ్, వేధింపులపై నమోదయ్యే కేసులు, శిక్షల గురించి విద్యాలయాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలి. సత్ప్రవర్తన గురించి తెలియజెప్పాలి.అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన 181, 100, 1098 వంటి టోల్‌ఫ్రీ నంబర్లు, సహాయ కేంద్రాల సమాచారం గురించి ఐదేళ్లు పైబడిన పిల్లలకు అవగాహన కల్పించాలి. ఆకతాయిల వేధింపులపై షీ టీంను 87126 59795 నంబరులో సంప్రదిస్తే సత్వరం చర్యలు తీసుకుంటారు.

# డిగ్రీ, పీజీ అడ్మిషన్లలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానం

నిజామాబాద్**అక్టోబర్ 13 (మనసులో మాట్**: సాంస్కృతికం, ఇందూర్ సిటీ: ఆ కళాశాల ఘన చరిత ఎంతో. ఇక్కడ విద్యాబుద్ధులు నేర్చిన వారిలో ఐఏఎస్, ఐపీఎస్‌లే కాకుండా రాజకీయ ప్రముఖులు ఎందరో ఉన్నారు. దీనికి తోడు తాజాగా మరో మైలురాయిని అందుకుంది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ కోర్సుల్లో రాష్ట్రంలోనే అత్యధిక ప్రవేశాలు కల్పించి అగ్రభాగాన నిలిచింది. కాలానుగుణంగా కొత్త కోర్సులు, ఆధునిక బోధనా పద్ధతులతో ఈ ఘనత సొంతం చేసుకుంది.. నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ స్వయం ప్రతిపత్తి కళాశాల. నిజామాబాద్ నగరం ఖిల్లా ప్రాంగణంలో 1956లో ఈ కళాశాలను ప్రారంభించారు. అక్కడ్నుంచి ప్రాంగణాన్ని దుబ్బ ఏరియాకు మార్చారు. ప్రస్తుతం డిగ్రీలో 18, పీజీలో 11 కోర్సులు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో '2025-26' సంవత్సరానికి 1,685 మంది ప్రవేశాలు పొందారు. ప్రస్తుతం అన్ని సంవత్సరాల వారు కలిపి డిగ్రీలో 4800, పీజీలో 1500 మంది విద్యనభ్యసిస్తున్నారు. కళాశాల వేదికగా నిర్వహించే అంబేడ్కర్, ఉస్మానియా దూరవిద్య అధ్యయన కేంద్రాల్లో మరో 2000 మంది చదువుతున్నారు. డిజిటల్ క్లాస్ రూంలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, అత్యాధునిక ప్రయోగశాలలు ఇక్కడి మరో ప్రత్యేకత. అన్ని విభాగాల్లో 106 మంది అధ్యాపకులు పనిచేస్తుండగా, వీరిలో 30 మంది డాక్టరేట్ పొందిన వారే. గత 69 ఏళ్లలో లక్షలాది మందిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దారు. ఐఏఎస్‌లు అంబరీష్, చిరంజీవులు, వినోద్‌కుమార్ అగర్వాల్, జగదీశ్వర్, ఐఆర్ఎస్ మదన్, ఐపీఎస్ ఫయీం అహ్మద్, కాకతీయ విశ్వ విద్యాలయం మాజీ ఉపకులపతి చంద్రకాంత్ కుకుటే, ప్రస్తుత వీసీ ఆర్ సాయన్న, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, మాజీ మంత్రులు డి.సత్యనారాయణ, సంతోశ్‌రెడ్డి, మండవ వెంకటేశ్వరరావు తదితరులంతా 'గిరిరాజ్' పూర్వ విద్యార్థులే కావడం విశేషం.'ప్రవేశాల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం వెనుక అన్ని విభాగాల అధిపతుల సమన్వయం దాగి ఉంది. మంచి ఉత్తీర్ణతా శాతాలే మా పనితీరుకు కొలమానం. టాస్క్ ముఖాముఖిలతో ప్రాంగణ ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కృషిచేస్తున్నాం. తరగతి గదుల కొరతతో ప్రస్తుతం ఉదయం, సాయంత్రం వేళల్లో రెండుపూటలా తరగతులు నిర్వహిస్తున్నాం. పాత భవనం స్థానంలో కొత్తదానిని నిర్మించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలి'

# వాణిజ్య చర్చలు.. అమెరికా పర్యటనకు భారత ప్రతినిధి బృందం

**దిల్లీ,(మనసులో మాట), అక్టోబర్13:** భారత సీనియర్ అధికారిక బృందం ఈ వారం అమెరికా పర్యటనకు వెళ్లనుంది. ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చల కోసం వెళ్లనున్నట్లు సమాచారం. ఈ ఒప్పందంపై భారత్, అమెరికా మధ్య చర్చలు సక్రమంగా కొనసాగు తున్నట్లు తెలుస్తోంఈ ఏడాది ఫిబ్రవరిలో ఉభయదేశాలు ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు ప్రారం భించాలని నిర్ణయించాయి. దీనికి సంబంధించి తొలి దశ చర్చలను ఈ ఏడాది అక్టోబర్, నవంబర్‌లో పూర్తి చేయాలని షెడ్యూల్ చేశారు. ఇప్పటివరకు ఐదు దశల్లో ఈ వాణిజ్య చర్చలు ముగిశాయి. గత నెలలో వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ వాణిజ్య చర్చల కోసం అధికార ప్రతినిధి బృందంతో కలిసి న్యూయార్క్ వెళ్లారు. ఆ సమావేశం తర్వాత పరస్పర ప్రయోజనకరమైన ఒప్పందాన్ని త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో చర్చలను కొనసాగించాలని భారత్, అమెరికా నిర్ణయించుకున్నాయి. ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన వివిధ అంశాలపై నిర్మాణాత్మక చర్చలు జరిగాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. పీయూష్ గోయల్ ఈ పర్యటనలో.. అమెరికా వాణిజ్య ప్రతి నిధి జెమిసన్ గ్రీర్, భారతదేశానికి అమెరికా రాయబారిగా నియమితుడైన సెర్జియో గోర్‌తో సమావేశమయ్యారురష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేసినందుకు అమెరికా భారత నుంచి వచ్చే వస్తువులపై 25 శాతం పరస్పర



సుంకంతో పాటు మరో 25 శాతం అదనపు పన్ను విధించింది. ప్రవేశించే భారత వస్తువులపై మొత్తం 50 శాతం అదనపు దిగుమతి సుంకం అమల్లో ఉంది. ప్రస్తుతం భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం 191 బిలియన్ డాలర్లు కాగా.. ఈ ఒప్పందం ద్వారా 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.

# రికార్డు స్థాయిలో పసిడి ధరలు

**దిల్లీ,(మనసులో మాట), అక్టోబర్13:** బంగారం కొత్త మైలురాయిని చేరుకుంది. బుధవారం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో 10 గ్రాములకు రూ.1.22 లక్షల మార్కును దాటాయి. ప్రపంచ అనిశ్చితి, బలహీనమైన డాలర్, యూఎస్ వడ్డీ రేటు తగ్గింపుల అంచనాలు పెట్టుబడి దారులను సురక్షితమైన స్వర్గధామమైన బంగారం వైపు నెట్టడంతో ఈ పెరుగుదల సంభవించిందని నిపుణులు అంచనా వేస్తున్నారు.గరిష్ట స్థాయికి చేరుకున్న బంగారం ధంఇవాళ ఉదయం ట్రేడింగ్ సమయంలో ఎంసీఎక్స్ గోల్డ్ డిసెంబర్ ఫ్యూచర్స్ 10 గ్రాములకు రికార్డు స్థాయిలో 0.86% పెరిగి రూ.1,22,165కి, అలాగే వెండి ఫ్యూచర్స్ కూడా 1.14% పెరిగి కిలోకు రూ.1,47,450కి చేరుకుంది. సెంట్రల్ బ్యాంకుల నుండి డిమాండ్ పెరగడం, బంగారు ఇటీఎఫ్‌లలోకి స్థిరమైన పెట్టుబడులు రావడం, అక్టోబర్‌లో ఒకటి, డిసెంబర్‌లో మరొకటి యుఎస్ ఫెడరల్ రిజర్వ్ మరో రెండు రేటు కోతలను ప్రకటించనుండటం ఈ ర్యాలీకి కారణమని వ్యాపారులు చెబుతున్నారు బంగారం ధర ఇంత వేగంగా ఎందుకు పెరుగు తోంబంగారం రికార్డు స్థాయిలో ర్యాలీకి అనేక అంశాలు కారణమయ్యాయి. రెండవ వారంలో ఉన్న అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ కీలక ఆర్థిక డేటాను ఆలస్యం చేసింది. కేంద్ర బ్యాంకు కొనుగోళ్లు, తక్కువ వడ్డీ రేట్ల అంచనాలు పెట్టుబడిదారులకు బంగారాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చాయి. అలాగే, ఈ ఏడాదిలో దేశీయ స్పాట్ బంగారం ధరలు 55% పైగా పెరిగాయిఇప్పుడే



కొనాలా లేదా అమ్మాలా..చాలా మంది పెట్టుబడిదారులకు అదే పెద్ద ప్రశ్న. లాభాల బుకింగ్ కారణంగా స్వల్పకాలిక దిద్దుబాట్లు సంభవించినప్పటికీ, ఈ సంవత్సరం బంగారం ధరలు మరింత పెరగవచ్చని నిపుణులు భావి స్తున్నారు. అక్టోబర్ మరియు డిసెంబర్‌లలో ఫెడ్ 25 బేసిస్ పాయింట్లు చొప్పున రేట్లను తగ్గిస్తుందని మార్కెట్ పరిశీలకులు వెల్లడిస్తున్నారుఈ సంవత్సరం ప్రారంభంలో బంగారం కొనుగోలు చేసిన వారు పాక్షిక లాభాలను బుక్ చేసుకోవడాన్ని పరిగణిం చవచ్చు. రికార్డు ధరలు భారతదేశ బంగారు రుణ మార్కెట్‌ను కూడా పెంచాయి. ఐసీఆర్ఏ ప్రకారం.. "వ్యవస్థీకృత బంగారు రుణ పరిశ్రమ మార్చి 2026 నాటికి రూ.15 ట్రిలియన్లకు చేరుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కానీ మునుపటి అంచనాల కంటే ఒక సంవత్సరం ముందుంది. కాబట్టి ఇది మార్చి 2027 నాటికి రూ. 18 ట్రిలియన్లకు విస్తరించవచ్చు."

# 2030కి ఉద్యోగుల్లో శాతం మహిళలే: ఎస్‌బీఐ




**దిల్లీ,(మనసులో మాట), అక్టోబర్13:** దేశంలోనే అతిపెద్ద బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ).. సిబ్బందిలో లింగ వైవిధ్యాన్ని పెంచనుంది. 2030 నాటికి మొత్తం ఉద్యోగుల్లో మహిళల వాటాను 30 శాతానికి పెంచాలని బ్యాంక్ లక్ష్యంగా పెట్టుకుంది. 'ప్రస్తుతం ఫ్రంట్‌లైన్ ఉద్యోగుల్లో దాదాపు 33% మంది మహిళలు ఉన్నారు. మొత్తం సిబ్బంది 2.40 లక్షల మందిలో చూస్తే వీరి వాటా 27 శాతంగా ఉంది. భవిష్యత్తులో మహిళా ఉద్యోగుల సంఖ్యను పెంచడానికి కృషి చేయనున్నాం' అని ఎస్‌బీఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ (హెచ్‌ఆర్), చీఫ్ డెవలప్‌మెంట్ అధికారి కిశోర్ కుమార్ పొలుదాసు తెలిపారు. మొత్తం ఉద్యోగుల్లో మహిళలు 30% ఉండాలన్న మధ్యకాల లక్ష్యం కోసం బ్యాంక్ చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. దేశీయ బ్యాంకింగ్ రంగంలో అత్యధిక ఉద్యోగులు ఉంది ఎస్‌బీఐ లోనే మహిళలకు అనువైన పని వాతావరణం కల్పించేందుకు బ్యాంక్ కట్టుబడి ఉందని.. ప్రత్యేక కార్యక్రమాలు, ఎస్‌బీఐ నాయకత్వ నిర్ణయాలు, వృత్తి-వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యత, పనిలో గౌరవం కల్పించడం ద్వారా ముందుకు వెళ్తామని కిశోర్ కుమార్ పేర్కొన్నారు. మహిళా ఉద్యోగుల కోసం క్రెష్ అలవెన్సులు, ఫ్యామిలీ కనెక్ట్ కార్యక్రమం, మాతృత్వ సెలవుల నుంచి వచ్చిన మహిళా సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. 'ఎంపవర్ హర్' కింద మహిళలకు నాయకత్వ శిక్షణ తరగ తులు నిర్వహిస్తామని, భవిష్యత్‌లో మహిళా ఎగ్జిక్యూ టివ్‌లు పెరగడానికి ఇది దోహదప డుతుందన్నాం రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు, పోషకాహార అలవెన్సులు, గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాలపై కూడా బ్యాంక్ దృష్టి పెట్టిందని, తద్వారా మహిళా ఉద్యోగుల ఆరోగ్య పరిస్థితిపైనా

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్



**దిల్లీ,(మనసులో మాట), అక్టోబర్13:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లోని ప్రతికూల సంకేతాల నడుమ మన సూచీలు నష్టాల బాటపట్టాయి. చైనా ఉత్పత్తులపై అదనంగా 100 శాతం సుంకాలు విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో మదుపర్లు అత్యంత అప్రమత్తత పాటించారు. దీంతో సెన్సెక్స్ 173 పాయింట్ల మేర పడిపోగా.. నిఫ్టీ 58 పాయింట్లు క్షీణించింది.ఉదయం 82,049.16 వద్ద నష్టాల్లో ప్రారంభమైన సూచీ ఒక దశలో 82,438.50 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 173.77 పాయింట్లు నష్టపోయి 82,327.05 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 58 పాయింట్లు క్షీణించి 25,227.35 వద్దకు చేరింది. రూపాయి మారకం విలువ డాలరుతో పోలిస్తే 88.66 వద్ద ఉంది. నిఫ్టీ సూచీలో టాటా మోటర్స్, ఇన్ఫోసిస్, హెచ్‌యూఎల్, విప్రో, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టాల్లో ట్రేడయ్యాయి. అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఆటో, శ్రీరామ్ ఫైనాన్స్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేర్లు లాభపడ్డాయి.

# హెచ్-1బీ ఉద్యోగులను నియమించుకోబోం

## టీసీఎస్ సీఈఓ కీలక వ్యాఖ్యలు




**అమెరికా(మనసులో మాట), అక్టోబర్13:** హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లుకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం టెక్ కంపెనీల్లో గందరగోళానికి దారితీసింది. ఈ భారీ మొత్తం ఫీజుతో సంస్థలపై అదనపు భారం పడనుంది. ఈ పరిణామాల వేళ టీసీఎస్ సీఈఓ కె.కృతివాసన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది హెచ్-1బీ కింద కొత్త నియామకాలు చేపట్టబోమని తెలిపారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన దీనిపై స్పందించారు"అమెరికా లో మాకు సరిపడా హెచ్-1బీ ఉద్యోగులు ఉన్నారు. అగ్రరాజ్యంలో మా కంపెనీలో 32,000-33,000 సిబ్బంది ఉండగా.. ఇందులో దాదాపు 11వేల మంది హెచ్-1బీ పైన వచ్చినవారే. ఈ ఏడాది ఇప్పటికే 500 మందిని ఈ వీసాలతో భారత్ నుంచి అమెరికాకు పంపించాం. అయితే, ప్రస్తుత ఏడాదిలో హెచ్-1బీ కింద కొత్త ఉద్యోగులను నియమించుకునే ప్రణాళిక లేదు. స్థానిక ఉద్యోగుల (అమెరికన్లను ఉద్దేశిస్తూ) నియామకాలే కొనసాగిస్తాం. హెచ్-1బీ వీసా ఉద్యోగులపై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గించాలనుకుంటున్నాం. ఎల్-1 వీసాల సదుపాయం కూడా ఉంది. అయితే, అవి పూర్తిగా హెచ్-1బీని భర్తీ చేయలేవు" అని కృతివాసన్ వెల్లడించారుఇటీవల టీసీఎస్‌లో 2శాతం మేర ఉద్యోగుల తొలగింపులు చేపట్టిన సంగతి తెలిసిందే. దీనిపైనా కంపెనీ సీఈఓ స్పందించారు. కంపెనీ భవిష్యత్తును దృష్టిలోఉంచుకొని, తప్పనిసరి పరిస్థితుల్లో ఆ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందన్నారు. బాధిత ఉద్యోగులకు మెరుగైన తొలగింపు ప్యాకేజీని అందించినట్లు వెల్లడించారు. ఇక, ఏఐ డేటా కేంద్రాల్లో దాదాపు 7 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు కృతివాసన్ తెలిపారుఅమెరికాలో హెచ్-1బీ ఉద్యోగులను అత్యధికంగా నియమించుకుంటున్న కంపెనీల జాబితాల్లో టీసీఎస్ మొదటివరుసలోనే ఉంది. 2009 నుంచి 2025 మధ్య 98,259 మంది హెచ్-1బీ ఉద్యోగులను నియమించుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే 5,505 మందిని తీసుకుంది.

# ఓఎన్‌జీసీ.. ఏమిటీ స్థితి

**దిల్లీ,(మనసులో మాట), అక్టోబర్13:** ఓఎన్‌జీసీ.. ప్రభుత్వ రంగంలోని దిగ్గజ చమురు అన్వేషణ సంస్థ. లాభాలను ఆర్జించడమే కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థలోనూ కీలక పాత్ర పోషిస్తోంది. వాటాదార్లకు మంచి డివిడెండునూ పంచుతోంది. పుష్కరం క్రితం దేశంలోనే అత్యధిక మార్కెట్ విలువ (రూ.2.44 లక్షల కోట్లు) కలిగిన సంస్థగా ఠీవిగా నిలిచిన ఓఎన్‌జీసీ, తదుపరి ఆ ఘనతకు కోల్పోయింది. 2021లో స్టాక్ మార్కెట్లో అడుగుపెట్టిన జొమాటో (ప్రస్తుతం ఎటర్నల్-రూ.3.36 లక్షల కోట్లు) కంటే కూడా ఓఎన్‌జీసీ ప్రస్తుత మార్కెట్ విలువ (రూ.3.10 లక్షల కోట్లు) తక్కువ కావడం గమనార్హం. గత 13 ఏళ్లలో ఓఎన్‌జీసీ మార్కెట్ విలువ 26 శాతమే పెరగ్గా, ఇతర దిగ్గజ సంస్థల విలువ కొన్ని రెట్లు దూసుకెళ్లడం గమనార్హరూ.లక్ష కోట్లకు పైగా లాభగత మూడు ఆర్థిక సంవత్సరాల్లో ఓఎన్‌జీసీ స్టాండలోన్ పద్ధతిలో రూ.1.16 లక్షల కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. వాటాదార్లకు రూ.5 ముఖ విలువ గల ప్రతి షేరుపై మొత్తంగా రూ.12.25 డివిడెండు చెల్లించింది. తన అనుబంధ సంస్థల్లో, ఇతర నమోదిత సంస్థల్లో సుమారు రూ.1 లక్ష కోట్ల విలువైన వాటాలు ఓఎన్‌జీసీకి ఉన్నాయి. ఓఎన్‌జీసీ ప్రస్తుత మార్కెట్ విలువతో పోలిస్తే ఈ వాటాల విలువే మూడొంతులకు పైగానే ఉంటుంది. ఇన్ని సానుకూలతలున్నా, ఓఎన్‌జీసీ షేర్లకు సరైన స్థాయిలో ఆదరణ లభించకపోవడమే వల్లే మార్కెట్ విలువపరంగా వెనకబడింది. ప్రభుత్వ రంగ చమురు కంపెనీలకు మద్దతు ఇవ్వడంలో మదుపర్లు




'పక్షపాత' వైఖరిని ప్రదర్శిస్తున్నారని.. దీంతో ఈ సంస్థల షేర్లు, మార్కెట్ విలువలు పెరగాల్సిన స్థాయిల్లో పెరగడం లేదని కేంద్ర చమురు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇటీవల ఆందోళనను వెలిబుచ్చిన సంగతి తెలిసిందే.ఇవి కూడా ముందే..ప్రస్తుతం ఓఎన్‌జీసీ మార్కెట మార్కెట్ విలువ రూ.3.36 లక్షల కోట్లతో పోలిస్తే ఇది తక్కువ. మార్కెట్ విలువలో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ (రూ.3.23 లక్షల కోట్లు), టైటన్ కంపెనీ (రూ.3.13 లక్షల కోట్లు) కూడా ఓఎన్‌జీసీ కంటే ముందు ఉన్నాయి2012లో అగ్రస్థానంలోగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా ఓఎన్‌జీసీకి వెనకాలే ఉన్నాయి .



## టీ బ్రేక్ వేళకు వెస్టిండీస్ 361 పరుగులు



న్యూఢిల్లీ : భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఫాలో ఆన్ ఆడుతున్న వెస్టిండీస్ నాలుగో రోజు టీ బ్రేక్ సమయానికి 9 వికెట్లు కోల్పోయి 361 పరుగులు చేసింది. ప్రస్తుతం 91 పరుగుల లీడ్‌లో ఉంది. జస్టిన్ గ్రీవ్స్ (35 లిబీ 55 బంతుల్లో ), జైడెన్ సీల్స్ (18 లిబీ 38 బంతుల్లో) క్రీజులో ఉన్నారు. క్యాంప్ బెల్ (115), షై హెూప్ (103) సెంచరీలు చేయగా.. రోస్టన్ ఛేజ్ (40) రన్స్ చేశాడు. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ 3, సిరాజ్ 2, బుమ్రా 2, జడేజా, వాషింగ్టన్ సుందర్ చెరో వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 518/5 పరుగులకు డిక్లేర్ చేయగా.. వెస్టిండీస్ 248 పరుగులకు ఆలౌటైంది.

## నాలుగో రోజు ముగిసిన ఆట.. విజయానికి 58 పరుగుల దూరంలో భారత్



దిల్లీ: వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో భారత్ విజయానికి 58 పరుగుల దూరంలో నిలిచింది. 121 పరుగుల లక్ష్యఛేదనలో నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి టీమ్‌ఇండియా 63/1తో నిలిచింది. కేఎల్ రాహుల్ (25లి), సాయి సుదర్శన్ (30లి) క్రీజులో ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో భారీ శతకం బాదిన యశస్వి జైస్వాల్ (8) ఈసారి త్వరగా పెవిలియన్ చేరాడుఫాలోఆన్‌లో ఓవర్‌నైట్ 173/2 స్కోరుతో నాలుగో రోజును ప్రారంభించిన విండీస్ 390 పరుగులకు ఆలౌటైంది. కాంప్‌బెల్ (115.. ఓవర్‌నైట్ 87), షై హెూప్ (103... ఓవర్‌నైట్ 66) సెంచరీలు చేశారు. జస్టిన్ గ్రీవ్స్ (50లి), రోస్టన్ ఛేజ్ (40), జైడెన్ సీల్స్ (32) రాణించారు. కుల్‌దీప్ యాదవ్ 3, బుమ్రా 3, సిరాజ్ 2, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ చెరో వికెట్ తీశారు.తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 518/5 వద్ద డిక్లేర్ చేయగా.. విండీస్ 248 పరుగులకే కుప్పకూలి 270 పరుగుల లోటుతో ఫాలో ఆన్‌లో పడింది. కాంప్ బెల్, హెూప్ సెంచరీలు చేసి విండీస్‌ను ఇన్నింగ్స్ ఓటమి నుంచి గట్టెక్కించారు. తొలి సెషన్‌లో కాంప్‌బెల్‌ని ఔట్ చేసిన కుల్‌దీప్ భారత్‌కు బ్రేక్ అందించాడు. ఈ క్రమంలో లంచ్ బ్రేక్ సమయానికి వెస్టిండీస్ 252/3తో మెరుగైన స్థితిలోనే కనిపించింది. రెండో సెషన్‌లో భారత బౌలర్లు పుంజుకోవడంతో వరుసగా వికెట్లు కోల్పోయింది. సెంచరీ చేసిన కాసేపటికే షై హెూప్‌ను సిరాజ్ బౌల్డ్ చేశాడు. తర్వాత కుల్‌దీప్ స్వల్ప వ్యవధిలో టెవిన్ ఇమ్లాచ్ (12), రోస్టన్ ఛేజ్, ఖేరీ పియర్ (12)లను ఔట్ చేసి విండీస్‌ను దెబ్బకొట్టాడు.బుమ్రా కూడా జోరందుకుని జోమెల్ వారికన్ (3), అండర్సన్ ఫిలిప్ (2)ని వరుస ఓవర్లలో పెవిలియన్‌కు పంపాడు. ఈ క్రమంలో జస్టిన్ గ్రీవ్స్, జైడెన్ సీల్స్ క్రీజులో పాతుకుపోయారు. భారత బౌలర్లు వికెట్ కోసం ఎంత ప్రయత్నించినా నిలకడగా ఆడారు. దీంతో టీ బ్రేక్ సమయానికి విండీస్ 361/9తో నిలిచింది. చివరి సెషన్‌లో మరో 29 పరుగులు చేసి వెస్టిండీస్ ఆఖరి వికెట్ కోల్పోయింది. బుమ్రా బౌలింగ్‌లో సీల్స్ పదో వికెట్‌గా వెనుదిరిగాడు. గ్రీవ్స్, సీల్స్ పదో వికెట్‌కు 79 పరుగుల భాగస్వామ్యాన్ని (132 బంతుల్లో) నెలకొల్పడం విశేషం.



### భారత్‌కు లక్ష్య ఛేదన తప్పదు..

## లంచ్ బ్రేక్‌కు విండీస్ స్కోరు 252/3

: తొలి టెస్టుతో పోలిస్తే రెండో మ్యాచ్‌లో వెస్టిండీస్ బ్యాటింగ్ మెరుగైంది. మొదటి టెస్టులో చేతులెత్తేసిన ఆ జట్టు బ్యాటర్లు.. దిల్లీ వేదికగా జరుగుతోన్న రెండో మ్యాచ్‌లో మాత్రం అద్భుతంగా పోరాడుతున్నారు. దీంతో మరోసారి ఇన్నింగ్స్ తేడాతో విజయం సాధించాలనే భారత్ ఆశలకు బ్రేక్ పడనుంది. నాలుగో రోజు రెండో సెషన్ ముగిసింది. లంచ్ బ్రేక్ సమయానికి విండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 252 పరుగులు చేసింది. క్రీజ్‌లో షై హెూప్(92లి), రోస్టన్ ఛేజ్ (23లి) ఉన్నారు. భారత్ కంటే ఇంకా 18 పరుగులు మాత్రమే వెనకబడి ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో టీమ్‌ఇండియా 518/5 స్కోరు చేయగా.. విండీస్ 248 రన్స్‌కు ఆలౌటైంది.క్యాంప్‌బెల్ తొలి సెంచఓవర్‌నైట్ 173/2 స్కోరుతో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన విండీస్.. భారత బౌలర్లకు త్వరగా వికెట్ ఇవ్వలేదు. క్యాంప్‌బెల్ (115), షై హెూప్ మూడో వికెట్‌కు 177 పరుగులు జోడించారు. జస్‌ప్రీత్ బుమ్రా అద్భుతంగా బంతు లేసినా వికెట్ మాత్రం రాలేదు. ఈ క్రమంలో టెస్టుల్లో క్యాంప్‌బెల్ తొలి సెంచరీని నమోదు చేసుకున్నాడు. చివరికి ఈ జోడీని రవీంద్ర జడేజా విడగొట్టాడు. అద్భుతమైన డెలివరీతో క్యాంప్‌బెల్‌ను ఎల్బీ చేశాడు. అనంతరం వచ్చిన కెప్టెన్ రోస్టన్ ఛేజ్‌తో కలిసి షైహెూప్ మరో వికెట్ పడనీయకుండా లంచ్ బ్రేక్‌కు వెళ్లాడు. ఈ సెషన్‌లో విండీస్ 29 ఓవర్లలో ఒక వికెట్‌ను కోల్పోయి 79 పరుగులు చేసింది.

## కాస్త పోరాడారు



దిల్లీవెస్టిండీస్ మెరుగైంది. పోరాడుతోంది. కానీ మ్యాచ్ గమనంలో మార్పేమీ లేదు. ఫలితంపై ఆ జట్టు పోరాటం ప్రభావం చూపే అవకాశం లేదు. కరీబియన్లకు ఓటమి తప్పకపోవచ్చు. ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ 270 పరుగుల భారీ ఆధిక్యం సంపాదించిన టీమ్‌ఇండియా.. దిల్లీ టెస్టులో విజయం దిశగా సాగుతోంది. కుల్‌దీప్ తన స్పిన్ మాయాజాలంతో అయిదు వికెట్ల ఘనత సాధించాడు. ఫాలో ఆన్‌లో పడ్డ విండీస్.. క్యాంప్‌బెల్ రాణించడంతో రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్లకు 173 పరుగులు చేసించివరిదైన రెండో టెస్టుపై భారత జట్టు పట్టు కొనసాగుతోంది. కానీ కాస్త పోరాటపటిమను ప్రదర్శించిన వెస్టిండీస్ ఆటను నాలుగో రోజుకు తీసుకెళ్లింది. ఓవర్‌నైట్ స్కోరు 140/4తో మూడో రోజు మొదటి ఇన్నింగ్స్ కొనసాగించిన విండీస్.. కుల్‌దీప్ యాదవ్ (5/82) ధాటికి 248 పరుగులకు ఆలౌటైంది. అనంతరం ఫాలో ఆన్‌లో బరిలోకి దిగిన ఆ జట్టు, ఆదివారం ఆట చివరికి రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్ల నష్టానికి 173 పరుగులు సాధించింది. చక్కగా బ్యాటింగ్ చేసిన ఓపెనర్ క్యాంప్‌బెల్ (87 బ్యాటింగ్‌బీ 145 బంతుల్లో 9ఐ4, 2ఐ6), షై హెూప్ (66 బ్యాటింగ్‌బీ 103 బంతుల్లో 8ఐ4, 2ఐ6) క్రీజులో ఉన్నారు. ఇన్నింగ్స్ ఓటమి తప్పాలంటే వెస్టిండీస్ ఇంకా 97 పరుగులు చేయాలి.మెరిసిన ఆ ఇద్దరు: భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన వెస్టిండీస్‌ను చుట్టేయడానికి భారత బౌలర్లకు ఎంతో సమయం పట్టదని అనుకున్నారంతా! ఆ జట్టు ప్రారంభం కూడా అలాగే ఉంది. మూడో రోజు టీ విరామానికి 35/2తో నిలిచింది. కానీ ఆఖరి సెషన్లో విండీస్ బ్యాటర్లు అదరగొట్టారు. క్యాంప్‌వెల్ తన వ్యూహాన్ని మార్చుకుని భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. జడేజా, కుల్‌దీప్‌లను అలవోకగా ఎదుర్కొన్నాడు. కుల్‌దీప్ ఓవర్లో సిక్స్, ఫోర్ బాది అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. ఈ పర్యటనలో విండీస్ తరఫున నమోదైన తొలి అర్ధశతకం అది. క్రమంగా హెూప్‌లోనూ ఆత్మవిశ్వాసం పెరిగింది. అతడూ ఎదురు దాడి మొదలెట్టాడు. బ్యాటర్లిద్దరూ బ్యాక్‌ఫుట్‌పై స్పిన్నర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. టీ తర్వాత విండీస్ 34.3 ఓవర్లలో 138 పరుగులు రాబట్టింది. తిప్పేసిన కుల్‌దీప్: మూడో రోజు వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో కుల్‌దీప్ యాదవ్ బౌలింగే హైలైట్. 140/4తో ఆటను కొనసాగించిన ఆ జట్టు పతనాన్ని అతడు శాసించాడు. ఓ అద్భుతమైన డెలివరీతో షై హెూప్ (36)ను బౌల్డ్ చేయడం ద్వారా అతడు విండీస్‌ను తొలి దెబ్బతీశాడు. హెూప్ తన ఓవర్‌నైట్ స్కోరుకు అయిదు పరుగులు మాత్రమే జోడించాడు. కుల్‌దీప్ తన తర్వాతి ఓవర్లోనే మరో ఓవర్‌నైట్ బ్యాటర్ ఇమ్లాక్ (21)నూ వెనక్కి పంపాడు. ఇమ్లాక్ వికెట్ల ముందు దొరికిపోయాడు. మాయాజాలాన్ని కొనసాగించిన కుల్‌దీప్.. గ్రీవ్స్ (17)నూ ఎక్కువసేపు నిలువనివ్వలేదు. ఆ తర్వాత సిరాజ్ రంగంలోకి దిగాడు. అతడు వారికన్‌ను ఔట్ చేశాడు. ఈ మ్యాచ్‌లో ఓ ఫాస్ట్‌బౌలర్‌కు దక్కిన తొలి వికెట్ ఇదే. 7 ఓవర్ల వ్యవధిలో నాలుగు వికెట్లు కోల్పోయిన విండీస్ 175/8తో నిలిచింది. ఖారీ పియర్ (23), అండర్సన్ ఫిలిప్ (24 నాటౌట్)ల పోరాటం.. విండీస్ ఫాలోఆన్ తప్పించుకోవడానికి సరిపోలేదటెస్టుల్లో కుల్‌దీప్ అయిదు వికెట్ల ఘనత సాధించడం ఇది అయిదోసారి.భారత్ తొలి ఇన్నింగ్స్: 518/5 డిక్లేర్‌వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్: క్యాంప్‌బెల్ (సి) సాయి సుదర్శన్ (బి) జడేజా 10బీ తేజ్‌నారాయణ్ (సి) రాహుల్ (బి) జడేజా 34బీ అథనేజ్ (సి) జడేజా (బి) కుల్‌దీప్ 41బీ షై హెూప్ (బి) కుల్‌దీప్ 36బీ రోస్టన్ చేజ్ (సి) అండ్ (బి) జడేజా 0బీ టెవిన్ ఇమ్లాక్ ఎల్బీ (బి) కుల్‌దీప్ 21బీ గ్రీవ్స్ ఎల్బీ (ఖి) కుల్‌దీప్ 17బీ ఖారీ పియర్ (బి) బుమ్రా 23బీ వారికన్ (బి) సిరాజ్ 1బీ ఫిలిప్ నాటౌట్ 24బీ సీల్స్ ఎల్బీ (బి) కుల్‌దీప్ 13బీ ఎక్స్‌ట్రాలు 28 మొత్తం: (81.5 ఓవర్లలో ఆలౌట్) 248బీ వికెట్ల పతనం: 1-21, 2-87, 3-106, 4-107, 5-156, 6-163, 7-174, 8-175, 9-221బీ బౌలింగ్: బుమ్రా 14-0-40-1బీ సిరాజ్ 9-2-16-1బీ జడేజా 19-5-46-3బీ కుల్‌దీప్ 26.5-4-82-5బీ వాషింగ్టన్ సుందర్ 13-2-41-వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్: క్యాంప్‌బెల్ బ్యాటింగ్ 87బీ తేజ్‌నారాయణ్ (సి) గిల్ (బి) సిరాజ్ 10బీ అథనేజ్ (బి) సుందర్ 7బీ షై హెూప్ బ్యాటింగ్ 66బీ ఎక్స్‌ట్రాలు 3 మొత్తం: (49 ఓవర్లలో 2 వికెట్లకు) 173బీ వికెట్ల పతనం: 1-17, 2-35బీ బౌలింగ్: సిరాజ్ 6-2-10-1బీ జడేజా 14-3-52-0బీ వాషింగ్టన్ సుందర్ 13-3-44-1బీ కుల్‌దీప్ యాదవ్ 11-0-53-0బీ బుమ్రా 4-0-2-9-0బీ జైస్వాల్ 1-0-3-0.

## విండీస్ 390 ఆలౌట్.. భారత్ ఎదుట స్వల్ప లక్ష్యం




దిల్లీ: వెస్టిండీస్‌తో రెండో టెస్టులో భారత్ (%×చీఱ జం ఔ×%)కు స్వల్ప లక్ష్యమే ఎదురైంది. తొలి ఇన్నింగ్స్‌లో 248 రన్స్‌కే కుప్పకూలి ఫాలోఆన్ ఆడిన విండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 390 పరుగులకు ఆలౌటైంది. దీంతో టీమ్‌ఇండియాకు 121 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. కాంప్‌బెల్ (115), షై హెూప్ (103) సెంచరీలు చేశారు. జస్టిన్ గ్రీవ్స్ (50లి), రోస్టన్ ఛేజ్ (40), జైడెన్ సీల్స్ (32) రాణించారు. గ్రీవ్స్, సీల్స్ పదో వికెట్‌కు 79 పరుగుల భాగస్వామ్యాన్ని (132 బంతుల్లో) నెలకొల్పడం విశేషం. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ 3, బుమ్రా 3, సిరాజ్ 2, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ చెరో వికెట్ తీశారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 518/5 వద్ద డిక్లేర్ చేసిందిఓవర్‌నైట్ 173/2 స్కోరుతో నాలుగో రోజును ప్రారంభించిన విండీస్ బాగా పోరాడింది. ఆ జట్టు ఓపెనర్ కాంప్‌బెల్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే, తొలి సెషన్‌లో అతడిని ఔట్ చేసిన కుల్‌దీప్ భారత్‌కు బ్రేక్ అందించాడు. లంచ్ బ్రేక్‌కు 252/3 స్కోరుతో వెళ్లిన విండీస్.. రెండో సెషన్‌లో మన బౌలర్లు అదరగొట్టడంతో వరుసగా వికెట్లు కోల్పోయింది. సెంచరీ చేసిన కాసేపటికే షై హెూప్‌ను ఔట్ చేసి సిరాజ్ వికెట్ల పతనానికి నాంది పలికాడు. ఆ తర్వాత రోస్టన్ ఛేజ్ దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. మరోవైపు క్రీజ్‌లోకి వచ్చిన బ్యాటర్లను భారత బౌలర్లు పెవిలియన్‌కు చేర్చారు. కుల్‌దీప్ ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీసి దెబ్బ కొట్టాడు. ఈ దశలో గ్రీవ్స్, జైడెన్ సీల్స్ క్రీజులోకి పాతుకుపోయి నిలకడగా పరుగులు రాబట్టారు. దీంతో టీ బ్రేక్ సమయానికి విండీస్ 361/9తో నిలిచింది. చివరి సెషన్ మొదలయ్యాక బుమ్రా బౌలింగ్‌లో సీల్స్ ఆఖరి వికెట్‌గా వెనుదిరిగాడ

### నీరజ్ మరో మెడల్ తెస్తాడు.. సచిన్

## 95 మీటర్లు విసిరేస్తాడు: క్లాస్ బార్టోనిట్జ్

భారత ఒలింపిక్స్ చరిత్రలో జావెలిన్ త్రోలో రెండు పతకాలు సాధించిన అథ్లెట్‌గా నీరజ్ చోప్రా నిలిచాడు. 2020, 2024 ఒలింపిక్స్‌ల్లో స్వర్ణ, రజత పతకాలను సొంతం చేసుకున్నాడు. కానీ, ఆ తర్వాత అతడి ప్రదర్శన అనుకున్నంత స్థాయిలో లేదు. ఇటీవల ముగిసిన వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో కేవలం 84.03 మీటర్లే విసిరాడు. అదే టోర్నీలో సచిన్ యాదవ్ (%ూఞషష్ట్రఱఅ ్ఖఱఱజ%) మాత్రం అద్భుతమైన ప్రదర్శన చేశాడు. కేవలం 40 సెం.మీల వ్యత్యాసంతో పతకాన్ని కోల్పోయి నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఈ క్రమంలో నీరజ్ మాజీ కోచ్ క్లాస్ బార్టోనిట్జ్ మాత్రం వీరిద్దరిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. నీరజ్ నుంచి తప్పకుండా మరో ఒలింపిక్ పతకం ఆశించవచ్చని.. సచిన్ యాదవ్ కూడా ఈ రేసులో ఉంటాడని తెలిపాడు"వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో సచిన్ యాదవ్ పతకం గెలుస్తాడని అనుకున్నా. ఒకవేళ అలాచేసి ఉంటే నేనేమీ ఆశ్చర్యపోను. అతడు దాదాపు 86 మీటర్ల దూరం విసిరాడు. చాలా ఎత్తుగా ఉండడం సచిన్‌కు బెనిఫిట్‌గా మారనుంది. టెక్నికల్‌గానూ మెరుగైన అథ్లెట్. నీరజ్, సచిన్ మానసికంగా బలమైన వ్యక్తులు. సచిన్ తప్పకుండా 90 మీటర్ల టార్గెట్‌ను చేరుకోగలడని భావిస్తున్నా. 95 మీటర్లు కూడా అసాధ్యమేమీ కాదు. మనం వాస్తవిక పరిస్థితుల గురించి మాట్లాడుకుందాం. 2016లో నీరజ్ 18 ఏళ్ల వయసులో తొలిసారి 86 మీటర్లు విసిరాడు. దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత 90 మీటర్లకు చేరువగా వచ్చాడు. ఇప్పుడు సచిన్‌కు 24 ఏళ్లు ఉంటాయి. అతడు 95 మీటర్ల దిశగా సాగుతున్నాడు. ఈ మార్గం చాలా కష్టమైందే. జోహెన్నెస్ వెటర్ 97 మీటర్ల దూరాన్ని కూడా ఛేదించాడు. ఈ నంబర్ తప్పకుండా మిగతా అథ్లెట్ల మదిలో కదులుతూనే ఉంటుంది. రాబోయే ఒలింపిక్స్‌లో తప్పకుండా నీరజ్ొమూడో పతకాన్ని సాధించగలడని భావిస్తున్నా. గతంలో జాన్ జెలెన్నీ కూడా మూడు పతకాలను తన ఖాతాలో వేసుకున్నాడు. సచిన్ కూడా ఇలాగే కొనసాగితే తప్పకుండా ఒలింపిక్స్‌లో అడుగు పెడతాడు" అని వ్యాఖ్యానించాడు.






## జట్టుకు ఎంపిక కాకపోతే బాధే మరి.. వారిద్దరే నాకు స్ఫూర్తి: అభిమన్యు

భారత జట్టులో ఆడాలనేది ప్రతి క్రికెటర్ కల. అందుకోసం దేశవాళీలో భారీగా పరుగులు చేస్తే అవకాశం వస్తుందనేది వారి ఆలోచన. కానీ, ఓ క్రికెటర్‌కు మాత్రం నిరీక్షణ తప్పడం లేదు. అతడేమన్నా సరైన ఆటతీరు ప్రదర్శించడం లేదా? అంటే అదేం కాదు. దేశవాళీలో అభిమన్యు ఈశ్వరన్ (%ూఎష్ట్రఱఅఝఱఅఎబ జుఖంఝఱతీఱఅ%) పేరు చెబితే ఠక్కున గుర్తుపడతారు. భారత్ %ూ% జట్టుకూ సారథ్యం వహించిన అనుభవం ఉంది. అలాగని అతడిని జాతీయ జట్టులోకి తీసుకోవడం లేదా? అంటే అదీ కాదు. సిరీస్‌లకు ఎంపికైనా సరే తుది జట్టులో మాత్రం ఛాన్స్ రాలేదు. ఇప్పుడు ఆ అవకాశం కూడా లేకుండా పోయింది. స్వదేశంలో విండీస్‌తో టెస్టు సిరీస్‌కు ఎంపిక కాలేదు. ఇప్పటికే అభిమన్యు తండ్రి తీవ్ర అసహనం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అభిమన్యు తన ఆవేదనను వ్యక్తంచేశాడు."కొన్నిసార్లు ఇలాంటి నిర్ణయాలు తీవ్రంగా బాధిస్తాయి. బాగా ఆడి.. కఠినంగా శ్రమించినా సరే కల నెరవేరకపోతే పరిస్థితి దారుణంగా ఉంటుంది. అయితే, మద్దతుగా నిలిచే కుటుంబం, స్నేహితులు, కోచ్ ఉండటం వల్ల ఆ బాధ నుంచి కోలుకోలుగుతున్నా. నన్ను ఎప్పటికప్పుడు ఉత్సాహపరుస్తూ ఉంటారు. అలా ఉండటం కూడా అదృష్టమే. రాబోయే రంజీ సీజన్ కోసం ఇప్పట్నుంచే సాధన మొదలుపెట్టా. నా చేతుల్లో ఏముందనే దానిపై దృష్టిపెట్టా. కష్టపడతా. ఎక్కువగా ప్రాక్టీస్ చేస్తా. నన్ను నేను మెరుగుపర్చుకొనేందుకు చూస్తా. ఈ సీజన్ కోసం కొత్త షాట్లను ఆడటంపై దృష్టిపెట్టా. అవేంటనేది ఇప్పుడే చెప్పలేను. తప్పకుండా నాతోపాటు మా జట్టుకు ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నా. భారత జట్టుకు ఆడటం ఎప్పటికీ మోటివేషన్. అయితే, బెంగాల్ తరఫున ఆడుతున్నా సరే అలాగే గర్వపడతా" అని అభిమన్యు తెలిపాడు.అతడికి బిగ్ ఫ్యాన్‌ను.30 ఏళ్ల వయసులోనూ అవకాశాలు దక్కించుకున్న మైకెల్ హస్సీ, సూర్యకుమార్ యాదవ్ తనకు స్ఫూర్తి అని అభిమన్యు వ్యాఖ్యానించాడు. "నేను ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు మైకెల్ హస్సీకు పెద్ద ఫ్యాన్‌ను. అతడు ఆసీస్‌కు డెబ్యూ చేయకముందు దేశవాళీలో భారీగా పరుగులు చేశాడు.

## ఇప్పుడు బాబర్ డ్రామా చేస్తాడు చూడు'..

సొంత జట్టు ఆటగాడు సరిగా ఆడకపోతే సీనియర్లు విమర్శలు చేయడం సహజం. నాణ్యమైన ఆటతీరు ప్రదర్శించాలని అలా మాట్లాడతారు. కానీ, పాకిస్థాన్ టీమ్‌లో పరిస్థితి భిన్నమైంది. తమకు నచ్చని క్రికెటర్ ఎంత బాగా ఆడినా సరే.. ఏదోఒక సాకు చూపి విమర్శించడం వారికి అలవాటు. తాజాగా అలాంటి సంఘటనే పాక్ క్రికెట్‌లో చోటుచేసుకుంది. ఆ బాధిత క్రికెటర్ బాబర్ అజామ్ కాగా.. అవమానించినది మాజీ క్రికెటర్ రమీజ్ రజా. ఒకప్పుడు రమీజ్ పీసీబీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు బాబర్ పాక్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. అప్పుడు వెనకేసుకొచ్చినప్పటికీ ఇప్పుడు మాత్రం అవమానించడం గమనార్హం. అసలు ఇంతకీ ఏం జరిగిందంటేలాహెూర్ వేదికగా పాకిస్థాన్ - దక్షిణాఫ్రికా మధ్య తొలి టెస్టు జరుగుతోంది.కి ఐదు వికెట్ల నష్టానికి 313 పరుగులు చేసింది. ఓపెనర్ ఇమామ్ ఉల్ హక్ (93), కెప్టెన్ షాన్ మసూద్ (76) హాఫ్ సెంచరీలు చేశారు. సీనియర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్ (62లి), సల్మాన్ అఘా (52లి) శతక భాగస్వామ్యం నిర్మించారు. మరో సీనియర్ ఆటగాడు బాబర్ అజామ్ (23)కు మంచి ఆరంభం దక్కినా.. దానిని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఈ క్రమంలో ఆసియా దేశాల తరఫున ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో 3వేలకు పైగా పరుగులు చేసిన తొలి క్రికెటర్‌గా ఘనత సాధించాడుబాబర్ 1 పరుగు వద్ద ఉన్నప్పుడు రివ్యూతో బతికిపోయాడు. దక్షిణాఫ్రికా బౌలర్ ముతుసామి (48.1వ ఓవర్) వేసిన బంతిని ఆడటంలో విఫలమయ్యాడు.



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# యాచక ముసుగులో నేరస్థులు

### తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 13:** నేర చరిత్ర కలిగిన వారు యధేచ్ఛగా తిరుగుతున్నారా?, యాచక వేషంలో ఎందుకు సంచరిస్తున్నారు?, వారి లక్ష్యం ఏమిటి?..ఇలాంటి ప్రశ్నలు ఇప్పుడు తూర్పు గోదావరి జిల్లా వాసులలో కలుగుతున్న సందేహం. జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్..ఈ వాస్తవాన్ని ప్రకటించగానే ఒక్కసారిగా నగర వాసుల్లో ఒకింత అలజడి నెలకొంది. వివరాల్లోకి వెళితే..జిల్లా వ్యాప్తంగా యాచకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, నేర చరిత్ర కలిగిన 18 మందిని తూర్పు గోదావరి జిల్లా పోలీసులు గుర్తించారు. జిల్లా అంతట ఘాట్లు, చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో కొంత మంది యాచకులు ఎక్కడపడితే అక్కడ రోడ్లపై మద్యం సేవించి ఉంటూ నేరాలకు పాల్పడుతున్న నేపథ్యంలో..తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు రానున్న పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని, వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 193 మందిని జిల్లా పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... గుర్తించిన 193 మంది యాచకులలో 18 మందిపై నేర చరిత్ర ఉన్నట్లుగా గుర్తించామని, విచారణ అనంతరం వీరిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, మిగిలిన 175 మందికి కౌన్సెలింగ్ నిర్వహించి వారి స్వగ్రామాలకు పంపించడం జరిగిందని తెలియజేశారు.

ఈ స్పెషల్ డ్రైవ్ ఇంకా కొనసాగిస్తామని, ఇకపై అటువంటి వ్యక్తులను గుర్తించినచో వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### పిఠాపురం పాదగయా క్షేత్రాన్ని సందర్శించిన సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి

# జస్టిస్ ఎన్ వీ రమణ దంపతులు...





**పిఠాపురం (మనసులో మాట), అక్టోబరు 13:** సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వీ రమణ దంపతులు, తూర్పు గోదావరి జిల్లా జడ్జి గంధం సునీత తదితరులు పిఠాపురం శ్రీ పాదగయా క్షేత్రాన్ని ఈ సందర్శించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్, ఈవో కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ వారిని సాదరంగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పదవ శక్తి పీఠం శ్రీ పురుహూతికా అమ్మవారిని, శ్రీ కుక్కుటేశ్వర స్వామివారిని, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని, శ్రీ దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు పాదగయా క్షేత్ర విశిష్టతను వారికి వివరించారు. అనంతరం ఈవో వారిని శ్రీ స్వామివారి శేష వస్త్రములతో సత్కరించి, చిత్రపటాలు, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం అదనపు జిల్లా జడ్జి ఎం శ్రీహరి, సబ్ జడ్జి ఎం బాబు, జూనియర్ సివిల్ జడ్జి ఎం విజయ రామేశ్వరి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వీ వెంకట అపర్ణ, సీఐ జీ శ్రీనివాస్, ఎస్ఐ వీ మణికుమార్, అర్చకులు, దేవస్థానం సూపరింటెండెంట్ బొల్లం వీరభద్రరావు, రెడ్నం ప్రసాద్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కే దత్తాత్రేయ, సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లాలో వివిధ ఫ్యాక్టరీల భద్రతా ప్రమాణాలపై సమీక్ష

- ప్రమాద నివారణకు సమగ్ర చర్యలు, మాక్ డ్రిల్లులు, భద్రతా మాన్యువల్ తప్పనిసరి
- ఫ్యాక్టరీల భద్రతా ప్రమాణాల పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు, నోడల్ ఏజెన్సీస్ ఏర్పాటు చేయాలి
- కలెక్టర్ కీర్తి చేకూరి సూచనలు



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 13:** తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన సోమవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి పారిశ్రామిక భద్రతా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ ఆధ్వర్యంలో కమిటీ నిర్వహించింది. సమావేశంలో ఎంఏహెచ్ (మేజర్ యాక్సిడెంట్ హజార్డ్) ఫ్యాక్టరీలు-పెద్ద ప్రమాదాల సంభావ్యత ఉన్న కర్మాగారాలు సమీక్షకు వచ్చాయి. జిల్లాలో మొత్తం 35 ఎంఏహెచ్ ఫ్యాక్టరీలు ఉన్నాయి, ఇందులో ఏ-కేటగిరీ 9, బీ1-కేటగిరీ 13, బీ2-కేటగిరీ 13 ఉన్నాయి. గత సమావేశం తర్వాత తీసుకున్న భద్రతా చర్యలను సమీక్షించారు.

కలెక్టర్ కీర్తి చేకూరి నేతృత్వంలో ప్రతి ఫ్యాక్టరీ తప్పకుండా భద్రతా అధికారి నియమించి, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలను అమలు చేయాలని, రొటీన్ గా మాక్ డ్రిల్‌లు నిర్వహించాలన్నారు. భద్రతా వృత్తాలు, జోన్లు ఏర్పాటు చేయాలని, ప్రజలు కూడా ప్రమాదాలు జరిగే సమయంలో అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. వార్షిక భద్రతా శిక్షణ క్యాలెండర్ విడుదల చేయడం, భద్రతా మాన్యువల్, భద్రతా బుక్‌లెట్ ద్వారా కార్మికులకు అవగాహన కల్పించడం, ప్రక్రియ భద్రతా నిర్వహణను కచ్చితంగా పాటించడం, ఎమర్జెన్సీ అలారం సిస్టమ్ సజావుగా పనిచేయడం, సెన్సర్ యాక్టివేషన్ ద్వారా జిల్లా అధికారులను అప్రమత్తం చేయడం వంటి అంశాలను అమలు చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచనలు చేశారు. భద్రతా చర్యలపై ప్రతీ ఫ్యాక్టరీ 45 రోజుల్లో పూర్తి రిపోర్ట్ సమర్పించాలని కలెక్టర్ తెలియజేశారు. ఇందులో ఆన్-సైట్, ఆఫ్-సైట్ భద్రతా చర్యలు, మాక్ డ్రిల్ ఫలితాలు, హెచ్చరిక వ్యవస్థ పనితీరుపై సమీక్షించారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఆటోమేటిక్ అలారం, ఎస్ఎంఎస్ సిస్టమ్ ద్వారా సంబంధించిన అధికారులు వెంటనే అప్రమత్తం కావలసిన వ్యవస్థను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా హాజరు కాకపోవడంపై ప్రశ్నిస్తూ, ఇటువంటివి పునరావృతం కారాదన్నారు. భవిష్యత్తులో అన్ని ప్రధాన భద్రతా, పరిశ్రమలకు సంబంధించిన సమావేశాలలో అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. ఈ సమావేశం ద్వారా జిల్లాలోని ఎంఏహెచ్ ఫ్యాక్టరీల భద్రతా ప్రమాణాలను మరింత పెంపొందించి, అత్యవసర పరిస్థితులలో సమర్థవంతమైన ఏర్పాటు చేయడం ప్రధాన లక్ష్యంగా పనితీరు ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కే కృష్ణమూర్తి, ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, డీఐసీ జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిధర్ రామన్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవ రావు, జిల్లా అగ్ని మాపక అధికారి ఎం మార్టిన్ లూథరన్ కింగ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కే వెంకటేశ్వర రావు, ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ఈ కే తిలక్ కుమార్, సహాయ్ కార్మిక కమిషనర్ బీఎస్ఎం వలీ, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సంపత్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఇతర శాఖల అధికారులు, వివిధ కంపెనీలకు చెందిన విజన్ డ్రగ్ ఎస్ అలీ, విశాఖ డెయిరీ ఏ రవికుమార్, కేవస్వీ హరీష్, శ్రావ్య షుగర్ యుకే శ్రీతేజ, గెయిల్ సీనియర్ అధికారి అభిషేక్ కుమార్, శుభోదయ కెమికల్స్ ఏ భాను, టాగోర్ లేబొరేటరీస్ ఎస్ సుబ్బరాజు, ఐటీసీకి చెందిన ఎం భాస్కర్ రావు, ఆంధ్రా షుగర్ జీ రమేష్, ఆర్ నరేష్ రాజు, ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, ఎం శ్రీనివాస్, ఆంధ్రా పేపర్ మిల్లు గోపినాథ్ దాస్, గ్రాసం పరిశ్రమలు విజయ్ కుమార్ రాజు, హెచ్‌పిసిఎల్ శివమ్ ఆనంద్, ఎపి ఐఐసి జూనియర్ మేనేజర్ వీ విజయ పాల్, సుభోదయ కెమికల్స్ కే వెంకటబాబు, సుమారు 60 కి పైగా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేటి యువతకు పెద్దలు మార్గదర్శనం చేయాలి

### - కొత్తపల్లి సీతారామారావు, జానకీరత్న దంపతులకు ఆత్మీయ సత్కార సభలో మహామహోపాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణ



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 13:** స్వామి వివేకనందుడి బోధనలతో నేటి యువతకు పెద్దలు మార్గదర్శనం చేయాలని మహామహోపాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణ కోరారు. తాడితోట సెంటరులోని సంహిత కళాశాల ఆడిటోరియంలో ఆదివారం శ్రీ వాగ్దేవి కళాపీఠం ఆధ్వర్యంలో సామాజిక సేవకుడు, మార్గదర్శకులు కొత్తపల్లి సీతారామారావు, జానకీరత్న దంపతులకు ఆత్మీయ సత్కార మహోత్సవాన్ని నిర్వహించారు. కళాపీఠం వ్యవస్థాపకుడు డాక్టర్ వెంపరాల వెంకట లక్ష్మి శ్రీనివాసమూర్తి అధ్యక్షతన నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన విశ్వనాథ గోపాలకృష్ణ మాట్లాడుతూ నేటి చదువులు విజ్ఞానంతో సంబంధం లేకుండా డబ్బు చుట్టూ తిరుగుతున్నాయని, అయితే ధనం తాత్కాలికమని అన్నారు. నేటి యువతకు మన సంస్కృతి సంప్రదాయాలను, కుటుంబ బంధాలను, పెద్దల పట్ల వినయ విధేయతలను, గౌరవించడం నేర్పించాలని ఆయన సూచించారు. బీఎస్ఎన్ఎల్ ఉద్యోగిగా పదవీ విరమణ చేసిన కొత్తపల్లి సీతారామారావు సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు యువత-భవిత అనే అంశంపై ఆలిండియా రేడియో ద్వారా స్ఫూర్తివంతమైన ప్రసంగాలు చేస్తుండటం గొప్ప విషయమని విశ్వనాథ గోపాలకృష్ణ అభినందించారు. సభాధ్యక్షుడు డాక్టర్ వెంపరాల వెంకట లక్ష్మి శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ యువత భవిష్యత్తు నిర్మాణానికి కొత్తపల్లి సీతారామారావు జానకీరత్న దంపతులు రచనల ద్వారా అనేక కార్యక్రమాలు చేయటం అభినందనీయమని అన్నారు. మార్పు ఇంటి నుంచే మొదలు కావాలని తమ పిల్లలను క్రమ శిక్షణతో దంపతులు తీర్చిదిద్దారని చెప్పారు. నన్నయ నడయాడిన రాజమహేంద్రవరంలో తమ కళా పీఠం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగటం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా కొత్తపల్లి సీతారామారావు జానకీరత్న దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రచయిత జోరాశర్మ, సహస్రావధాని కడిమిళ్ళ వరప్రసాద్, ఘటి కృష్ణమూర్తి, నఖ చిత్రకారుడు పరస రవి, కొత్తపల్లి రామ్మోహనరావు, టీఎం భ్రమరాంబిక, పరస రాధాకృష్ణ, పరస సత్యనారాయణ, చెరుకుమిల్లి నరసింహారావు, అవధాని సురభి శంకర శర్మ, డాక్టర్ ఇంద్రజిత్, కొత్తపల్లి రవి కుమార్, మాధవి మద్దాలి, జీవీఎస్ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. వెంకట పద్మలత ప్రార్థన చేయగా మహతి తేజశ్రీ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# ప్రైవేట్ రంగంలో 75 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### - ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణ రాజు డిమాండు



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 13:** ప్రభుత్వం నుంచి సబ్సిడీలు, రాయితీలు పొందుతూ పరిశ్రమలు స్థాపిస్తున్న పరిశ్రమలు ప్రైవేట్ రంగంలో 75 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణ రాజు డిమాండు చేశారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, తూర్పు గోదావరి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఉందుర్తి సుబ్బారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర పర్యటనలో భాగంగా రాజమండ్రి విచ్చేసినట్లు తెలిపారు. ప్రజల సొమ్ముతో ప్రభుత్వం ద్వారా భూములు, బ్యాంకు లోన్లు, ఇతర మౌలిక వసతులు పొంది పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్న పారిశ్రామికవేత్తలు తమ పరిశ్రమలలో స్థానికులకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండు చేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ద్వారా పార్లమెంట్ లో చట్టాన్ని తీసుకురావాలని కోరారు. రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉందుర్తి సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దాసరి సువర్ణ రాజు రాష్ట్ర పర్యటనలో భాగంగా రాజమండ్రి విచ్చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఏపీ ఎంఆర్పీఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు తలారి నాని, మాదిగ కోనసీమ జిల్లా అధ్యక్షుడు కన్నిపాముల శ్రీనివాస్ మాదిగ, తూర్పు గోదావరి జిల్లా ఇన్చార్జి బొచ్చు చినబాబు మాదిగ, గుంటూరు జిల్లా ప్రతినిధులు కళ్యాణి జార్జి మాదిగ, కందుల జార్జ్ మాదిగ, వెంకట్ మాదిగ, రామచంద్రాపురం ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ దొమ్మలపాటి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ తూర్పుకాపు సంక్షేమ సంఘం కో-ఆర్డినేటర్ గా కలిశెట్టి

### అభినందనలు తెలిపిన కాపు సంఘం నేతలు



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు13:** ఆంధ్రప్రదేశ్ తూర్పుకాపు సంక్షేమ సంఘం కో ఆర్డినేటర్ గా కలిశెట్టి అచ్చంనాయుడు ఎన్నికయ్యారు. అలాగే సంఘం రాష్ట్ర కార్యదర్శిగా వలిరెడ్డి సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఆల్ ఇండియా తూర్పు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తూర్పు కాపు సంఘం అధ్యక్షుడు ఆకుల అప్పల సూర్య నాయుడు, ఏపీ జాయింటు యాక్షన్ కమిటీ చైర్మన్ గిరిడి అప్పలస్వామి నాయుడు, తూర్పుకాపు జాతీయ గౌరవాధ్యక్షుడు పతివాడ గిరీష్ నాయుడు, జాతీయ కో ఆర్డినేటర్ పల్లా వెంకట్రావు అధ్యక్షతన విజయవాడలో సంఘ మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ మహాసభల్లో రాష్ట్రం, జిల్లాల వారీగా ప్రతినిధులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కలిశెట్టి అచ్చంనాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తూర్పు కాపు సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ గా ఎన్నికయ్యారు. ఆయనను కాపు సంక్షేమ సంఘం జాతీయ, రాష్ట్ర, జిల్లాల ప్రతినిధులు కార్యవర్గ సభ్యులంతా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలిశెట్టి అచ్చంనాయుడు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.

# ప్రాణాలు తీస్తున్న కల్తీ మద్యం'

### - వైసీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిరసన



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 13:** తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం వైఎస్సార్ సీపీ మహిళ విభాగం ఆధ్వర్యంలో కల్తీ మద్యం పై నిరసన కార్యక్రమం నిర్వహించారు. 'నారా వారి నకిలీ మద్యం'తో ప్రజల ప్రాణాలు తీస్తున్న చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకం నినదించారు. అనంతరం ఎక్సైజ్ సూపరింటెండెంటుకి వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా పరిశీలకుడు తిప్పల గురు మూర్తి రెడ్డి, నియోజకవర్గం పరిశీలకుడు నక్కా నగేష్, సీనియర్ నాయకులు నక్కా రాజకీయ బాబు, గిరజాల బాబు, అంగాడ సత్యప్రియ, ఆచంట మారుతీదేవి, దేవులపల్లి సరిత, షేక్ సమీరా, రుఖియా సయ్యద్ ధనమ్మ, వీణం దేవి, దేవా మాతా తదితరులు పాల్గొన్నారు.



# పోటాపోటీగా ఎస్జీఎఫ్ క్రీడా పోటీలు



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 13:** స్థానిక ఎస్ కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో 69వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అంతర్ జిల్లాల బాక్సింగ్ చాంపియన్ షిప్-2025 నాలుగవ రోజు పోటీలు పోటాపోటీగా కొనసాగుతున్నాయి. తూర్పు గోదావరి జిల్లా విద్యా శాఖ అధికారి కంది వాసుదేవరావు ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతున్నాయి. రాత్రి 8 గంటలకు అండర్ 14 బాయ్స్, అండర్ 17 బాలురు, బాలికలు ఫైనల్స్ పోటీలు ముగిశాయి. అనంతరం అండర్ 19 బాల బాలికల బా క్సింగ్ పోటీలు మొదలవుతాయని రీజినల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్.. జోన్ -2 జాన్సన్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అబ్జర్వర్ల సమక్షంలో, శాప్ నుంచి వచ్చిన రిఫరీస్ సమక్షంలో పోటీలు నిర్వహించినట్టుగా జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీలు ఏవీడీ ప్రసాదరావు, వీ భువనేశ్వరి తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం చైర్మన్, ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్ వ్యాయామ ఉపాధ్యాయుల, కోచ్ లు, మేనేజర్లు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### తణుకు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రి కాంట్రాక్టు కార్మికులు

# సమస్యలు పరిష్కారం కోరుతూ ప్రదర్శన...

### హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వి. సాయికిరణ్ కు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం...




**తణుకు (మనసులో మాట), అక్టోబరు 13:** ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోరుతూ ఏపీ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాపిత పిలుపుమేరకు సోమవారం తణుకు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రి కాంటాక్ట్ కార్మికులు ప్రదర్శనగా వెళ్ళి డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వి. సాయికిరణ్ కు సమర్పించారు. ఈసందర్భంగా మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ తణుకు శాఖ అధ్యక్షుడు కోనాల భీమారావు మాట్లాడుతూ కార్మికుల వేతన బకాయిలు, పీఎఫ్ బకాయిలు తక్షణమే చెల్లించాలని, ఇఎస్ఐ అమలు చేయాలని,ప్రతీ వర్కరుకు రెండు జతలు యూనిఫామ్, పనిముట్లు, సేఫ్టీ గ్లౌజులు ఇవ్వాలని, జీఓ 138 ప్రకారం కార్మికులకు 18,600, సూపర్ వైజర్స్ కు 21,000 రూపాయలు ఇవ్వాలని కోరుతూ వినతిపత్రంలో పేర్కొన్నట్టు చెప్పారు. ఏపీ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ధర్మాని పుష్పలత,పి. రామారావు, టి. భారతి, ఎం. వెంకట లక్ష్మి, పి.రేణుక, పి.విజయలక్ష్మి, డి. ప్రసన్న కుమారి, చోళ్ళ మంగమ్మ, వి. సూరమ్మ, డి. లక్ష్మణరావు, ఎన్. చింతాలు, ఎం. శ్రీను, డి. తంబూరు తదితరులు పాల్గొన్నారు.



### నిడదవోలు పట్టణ పరిధిలో ఎక్సైజ్ కార్యాలయం ఎదుట

# వైఎస్సార్సీపీ నాయకుల ఆందోళన

### నిడదవోలు నియోజకవర్గ వైఎస్సార్సీపీ పార్టీ మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో నిరసన



**నిడదవోలు (మనసులో మాట), అక్టోబరు 13:** రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని అరికట్టి, ప్రజల ప్రాణాలు కాపాడాలి అని.నకిలీ మద్యం దందాపై సీబీఐతో దర్యాప్తు జరిగేలా చూడాలి అని నిడదవోలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇంస్పెక్టర్ జయరాజ్ సతీష్ కి వినతిపత్రం అందజేశారు. నిడదవోలు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు, నిడదవోలు కొవ్వూరు పరిశాలికులు గిరజాల బాబు ,పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మహిళా నాయకులు మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు వినతిపత్రం అందించిన అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నకిలీ మద్యం రాష్ట్రం మొత్తం ఏరులై పారుతోంది. చిత్తూరు జిల్లా లో టిడిపి నాయకుడు వారి అనుచరులు నకిలీ మద్యం తయారు చేస్తున్నారన్నారు. శ్రీకాకుళం జిల్లా నుంచి చిత్తూరు జిల్లా వరకు ఈ నకిలీ మద్యం తయారీ చేస్తున్నారన్నారు. టిడిపి నాయకులు నకిలీ మద్యం తయారీ చేసి.. బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి అమ్మకాలు జరుపుతున్నారన్నారు. మీ డబ్బులు కక్కుర్తి కోసం ప్రజల ప్రాణాలు తీసేస్తున్నారని, ఎల్లో మీడియా ఈ నకిలీ మద్యం మకిలి వైఎస్సార్సీపీ పార్టీ కి పులమల్ని తప్పుడు వార్తలు రాస్తున్నారని, మా హయాంలో నకిలీ మద్యం తయారు చెయ్యలేదన్నారు. మహిళల కి మాట ఇచ్చి మద్యాన్ని కంట్రోల్ చేశామన్నారు. నాణ్యమైన మందు అని చెప్పి కూటమి ప్రభుత్వం నకిలీ మద్యం సరఫరా చేస్తున్నారు. ఇప్పటికైనా నకిలీ మద్యం తయారు చేసేవారిని కఠిన చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు కొవ్వూరు పరిశాలికులు గిరజాల బాబు గారు,పట్టణ అధ్యక్షులు కామిశెట్టి సత్తిబాబు , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బూరుగుపల్లి సుబ్బారావు,పట్టణ మునిసిపల్ కౌన్సిలర్లు, మహిళా నాయకురాలు, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## తెరపై జరిగినట్టు వుండదు.. రాశి ఎమోషనల్ కామెంట్స్!

హీరోయిన్ రాశి ఖన్నా త్వరలోనే 'తెలుసు కదా' అనే మూవీతో మన ముందుకు రాబోతోంది.%హీరోయిన్ రాశి ఖన్నా త్వరలోనే 'తెలుసు కదా' అనే మూవీతో మన ముందుకు రాబోతోంది. ఈ సినిమా అక్టోబర్ 17న అంటే మరో నాలుగు రోజుల్లో విడుదలకు సిద్ధంగా ఉండడంతో సినిమా ప్రమోషన్స్ లో బిజీ బిజీగా గడుపుతున్నారు చిత్ర యూనిట్. ఈ నేపథ్యంలోనే రాశిఖన్నా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని సినిమాతో పాటు ప్రేమ గురించి ఎమోషనల్ కామెంట్స్ చేసింది. తెరపై చూపించినట్లుగా అన్ని ప్రేమలు అలా ఉండవు. నిజ జీవితంలో వేరుగా ఉంటాయి అని రాశిఖన్నా మాట్లాడిన మాటలు చాలామందిని ఆకట్టుకున్నాయి.ముఖ్యంగా ప్రేమ గురించి రాశి ఖన్నా ఎందుకు అంత ఎమోషనల్ గా మాట్లాడింది.. ఆమె లైఫ్ లో ఏదైనా చేదు అనుభవాలు ఉన్నాయా అనేది ఇప్పుడు తెలుసుకుందాంసిద్ధు జొన్నలగడ్డ హీరోగా.. శ్రీనిధి శెట్టి,రాశి ఖన్నా హీరోయిన్స్ గా వస్తున్న తాజా మూవీ తెలుసు కదా.. నీరజ కోన దర్శకురాలిగా చేసిన ఈ సినిమా ప్రమోషన్స్ లో తాజాగా రాశి ఖన్నా మాట్లాడుతూ.. "తెలుసు కదా సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండడంతో అందరూ ట్రయాంగిల్ లవ్ స్టోరీ అనుకుంటారు.కానీ ఇది ట్రయాంగిల్ లవ్ స్టోరీ కాదు. ఈ సినిమాలో ఒక మంచి పాయింట్ ఉంది. ఈ సినిమాల ప్రేమ యొక్క వాస్తవికతను ప్రతిబింబిస్తుందిఅలాగే నేను చిన్నతనంలో ఎక్కువగా షారుఖ్ ఖాన్ సినిమాలను ఆస్వాదిస్తూ పెరిగాను. ఆయన సినిమాలను నేను చిన్నప్పటినుండి చూసాను. ఈ సినిమాలను చూసి తెరపై చూపించినట్టు నిజ జీవితంలో కూడా ప్రేమ అలాగే ఉంటుందని నేను అనుకున్నాను.కానీ అది వాస్తవం కాదు.ఎందుకంటే తెరపై చూసే ప్రేమకి మన నిజ జీవితంలో ఉండే ప్రేమకి చాలా తేడాలు ఉంటాయి. తెరపై చూసే ప్రేమ నిజ జీవిత ప్రేమకి భిన్నంగా ఉంటుంది.. సినిమాల్లో వర్ణించలేనివి నిజ జీవితంలో చూస్తాముఅలాగే నేను కొన్ని హృదయ విదారక సంఘటనలు ఎదుర్కొన్న తర్వాతే ఈ విషయాలన్నీ అర్థం చేసుకోగలిగాను. ఇతరుల మీద నా ఆనందం ఎందుకు ఆధారపడి ఉండాలని నన్ను నేను ప్రశ్నించుకున్నాను. నా చేతుల్లో ఉన్నది నేను చేయాలి ఇతరుల నుండి ఏమీ ఆశించకూడదని ఫిక్స్ అయ్యాను" అంటూ రాశి ఖన్నా నిజ జీవితంలో ఉండే ప్రేమల గురించి ఎమోషనల్ కామెంట్స్ చేసిందిఅయితే రాశి ఖన్నా చేసిన కామెంట్లు విన్న చాలా మంది నెటిజన్లు ఆమె లైఫ్ లో ప్రేమ కారణంగా చాలానే ఇబ్బందులు ఫేస్ చేసినట్టు అర్థమవుతుంది. అందుకే రీల్ లైఫ్, రియల్ లైఫ్ ప్రేమలు భిన్నంగా ఉంటాయని చెప్పుకొచ్చింది. తాను రెండుసార్లు ప్రేమలో పడ్డానని, ఒకటి ఇండస్ట్రీలోకి రాకముందు, రెండోది ఇండస్ట్రీలోకి వచ్చాక అని కూడా స్పష్టం చేసిందిరాశి ఖన్నా సినిమాల విషయానికి వస్తే.. తెలుసు కదా మూవీ తో పాటు పవన్ కళ్యాణ్ తో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో కూడా నటిస్తోంది. అలాగే హిందీలో 120 బహదూర్ తో పాటూ మరో 3 చిత్రాలలో నటిస్తోంది.

### మన శంకరవరప్రసాద్ గారు..

## తెలుగు రాష్ట్రాల్లో బిజినెస్ ఎంత?



మెగాస్టార్ చిరంజీవి హీరోగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సంక్రాంతి బరిలో దిగుతున్న ఈ సినిమాపై, ఫ్యామిలీ ఆడియెన్స్ లో గట్టి అంచనాలు నెలకొన్నాయి.తెలుగు సినిమా దిగ్గజ హీరోస్ లో ఒకరైన మెగాస్టార్ చిరంజీవి హీరోగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సంక్రాంతి బరిలో దిగుతున్న ఈ సినిమాపై, ఫ్యామిలీ ఆడియెన్స్ లో గట్టి అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవిని పాత రోజుల్లోని ఎంటర్టైన్మెంట్ స్టైల్లో చూసే అవకాశం దొరకడంతో, ఈ సినిమా బాక్సాఫీస్‌కు తిరుగుండదని అందరూ భావిస్తున్నారుఈ అంచనాలతో పాటు, రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా థియేట్రికల్ హక్కుల కోసం భారీ డిమాండ్ ఏర్పడింది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం పట్ల మంచి బజ్ ఆల్రెడీ ఉంది. చిరంజీవిని మళ్లీ పక్కా ఎంటర్‌టైనర్‌గా చూసి చాలా కాలం కావడంతో, ఈ సినిమా ఫ్యామిలీ ఆడియెన్స్‌లో గట్టిగా వర్కౌట్ అవుతుందని చాలామంది నమ్ముతున్నారు. ఈ సినిమా సంక్రాంతి రేసులో గట్టిగానే ఉంటుంది అని చెప్పవచ్చు.ఇందుకు తగ్గట్టుగానే, ఇప్పుడు ట్రేడ్ వర్గాల్లో ఒక ఆసక్తికరమైన బజ్ వినిపిస్తోంది. మేకర్స్ ఈ సినిమా థియేట్రికల్ హక్కులే ఏకంగా 100 కోట్లకి పైగానే కోట్ చేస్తున్నట్టు టాక్. అనిల్ రావిపూడి గత చిత్రం సంక్రాంతికి 270 కోట్ల గ్రాస్ సాధించిన నేపథ్యంలో, చిరంజీవి లాంటి స్టార్ హీరో సినిమాకు సొంత గడ్డపై 100 కోట్ల టార్గెట్ అనేది ఊహించిందే.అనిల్ రావిపూడి అంటేనే కామెడీ టైమింగ్ మాస్ ఎలివేషన్స్‌ను బ్యాలెన్స్ చేయగల సత్తా. అలాంటి అనిల్, చిరంజీవి ఎనర్జీని వాడుకుంటూ, ఈ సినిమాలో చాలానే సర్ప్రైజ్‌లు ప్లాన్ చేశారని టాక్. అలాగే వెంకటేష్ కూడా ఓ రోల్ లో కనిపించనున్నారు. దీంతో పండగ సీజన్‌లో ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు తిరుగుండదని నిర్మాతలు నమ్ముతున్నారు. అందుకే ఈ రూ.100 కోట్ల కోట్ అనేది ఒక సేఫ్ టార్గెట్ లాంటిదేసినిమాకు ఏమాత్రం పాజిటివ్ టాక్ వచ్చినా, ఈ టార్గెట్‌ను ఈజీగా అధిగమించే ఛాన్స్ ఉంది. అందుకే డిస్ట్రిబ్యూటర్లు కూడా ఈ సినిమాపై భారీగా పెట్టుబడి పెట్టడానికి ఉత్సాహం చూపిస్తున్నారు.

# బేబమ్మ కెరీర్ డిసైడ్ చేసే సినిమాలు..!

తమిళ్ లో మొదట సైన్ చేసిన సినిమా జీనీ. రవి మోహన్ లీడ్ రోల్ లో వస్తున్న ఈ సినిమాలో కృతి శెట్టితో పాటు కళ్యాణి ప్రియదర్శన్ కూడా మరో హీరోయిన్ గా చేస్తుంది.%ఉప్పెన సినిమాతో టాలీవుడ్ లో తొలి సినిమాతోనే పాపులర్ అయ్యింది కృతి శెట్టి. ఆ సినిమా తర్వాత శ్యాం సింగ రాయ్, బంగార్రాజు సినిమాలు సక్సెస్ వచ్చినా ఆ తర్వాత మొదలైంది అసలు సినిమా. అప్పటి నుంచి లాస్ట్ ఇయర్ వచ్చిన మనమే వరకు కూడా కృతి శెట్టి సినిమా అంటే అది ఫ్లాపే అన్న విధంగా రిజల్ట్ ఉండేది. తెలుగులో స్టార్ డం వస్తే ఆ ఇంపాక్ట్ పాన్ ఇండియా లెవెల్ లో ఉంటుందని గుర్తించి ఇక్కడ అవకాశాల కోసం ఎదురుచూస్తుంది అమ్మడు. ఐతే ఈలోగా కోలీవుడ్ నుంచి ఆఫర్స్ రాగా అవి చేస్తూ వస్తుంది కృతి శెట్టి.తమిళ్ లో మొదట సైన్ చేసిన సినిమా జీనీ. రవి మోహన్ లీడ్ రోల్ లో వస్తున్న ఈ సినిమాలో కృతి శెట్టితో పాటు కళ్యాణి ప్రియదర్శన్ కూడా మరో హీరోయిన్ గా చేస్తుంది. ఈ సినిమాతో పాటు %ఎ.×.ఖ% అంటూ ప్రదీప్ రంగనాథన్ తో ఒక యూత్ ఫుల్ మూవీ చేస్తుంది అమ్మడు. విఘ్నేష్ శివన్ ఈ సినిమాను డైరెక్ట్ చేస్తున్నారు. ఇక ఈ సినిమా తర్వాత కార్తితో వా వాతియార్ కూడా చేస్తుంది. ఐతే కృతి శెట్టి లక్కో ఏమో కానీ ఈ 3 సినిమాలు ఒకే మంత్ లో రాబోతున్నాయికార్తి వా వాతియార్ డిసెంబర్ 5 వస్తుంటే.. ప్రదీప్ తో చేసిన ఎల్.ఐ.కె డిసెంబర్ 18న రిలీజ్ అవుతుంది. ఈ రెండిటితో పాటు రవి మోహన్ జీనీ కూడా అటు ఇటుగా డిసెంబర్ లోనే రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. కోలీవుడ్ లో ఈ 3 సినిమాలతో తన టాలెంట్ చూపించబోతుంది అమ్మడు. కృతి శెట్టి కి ఈ 3 సినిమాలే చివరి అవకాశమని చెప్పొచ్చు. వీటిలో ఏది వర్క్ అవుట్ అయినా అమ్మడికి మరిన్ని అవకాశాలు వస్తాయి. ఒకవేళ తేడా వస్తే మాత్రం ఇక కెరీర్ చాలా రిస్క్ లో పడినట్టు అవుతుంది3 సినిమాలు ఒకదానికి మించి మరొకటి అనేలా.ఉప్పెన సినిమా తర్వాత వచ్చిన ప్రతి సినిమా చేస్తూ వచ్చింది కృతి. ఐతే అందులో కథాబలం ఉన్న సినిమాలు ఉన్నా ఎందుకో అమ్మడి బ్యాడ్ లక్ వల్ల వర్క్ అవుట్ కాలేదు. ఐతే తమిళ్ లో రాబోతున్న 3 సినిమాలు ఒకదానికి మించి మరొకటి అనేలా ఉన్నాయి.





## మా నాన్న కంటే ఎక్కువ ప్రియారిటీ మీకే ఇచ్చా - కీర్తి సురేష్

కీర్తి సురేష్.. చైల్డ్ ఆర్టిస్ట్ గా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ.. అతి తక్కువ సమయంలోనే భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. తెలుగులో నేను శైలజా సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి.. 'మహానటి' సినిమాతో ఓవర్ నైట్ లోనే స్టార్ హీరోయిన్ అయిపోయింది. అంతేకాదు ఈ సినిమాతో ఏకంగా ఉత్తమ నటి విభాగంలో జాతీయ అవార్డును అందుకొని అందరినీ ఆశ్చర్యపరిచింది. విభిన్నమైన కథలను ఎంపిక చేసుకుంటూ తన పాత్రలతో ప్రేక్షకులను అబ్బురపరుస్తున్న కీర్తి సురేష్.. తాజాగా జగపతిబాబు హోస్ట్ గా వ్యవహరిస్తున్న జయమ్ము నిశ్చయమ్మురా కార్యక్రమానికి అతిథిగా విచ్చేసింది..ఇందులో ఎన్నో విషయాలను పంచుకున్న ఈమె.. తన తండ్రి కంటే ఎక్కువ ప్రయారిటీ మీకే ఇచ్చాను అంటూ జగపతిబాబుతో చెప్పడమే కాకుండా ఆయనకు క్షమాపణలు కూడా తెలియజేసింది. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.తాజాగా తన ప్రేమ గురించి చెబుతూ.." నేను ఆంథోనీ తట్టిల్ తో ప్రేమలో పడ్డాను. అయితే ఇంట్లో వాళ్ళు ఒప్పుకున్న తర్వాతే పెళ్లి చేసుకోవాలని అనుకున్నాము. 15 సంవత్సరాలు ఇద్దరం ఒకరికొకరు ఇష్టపడ్డాము. ఆరేళ్లు తను ఖతార్ లో ఉన్నాడు. నేను ఇండియాలో ఉన్నాను. అక్కడి నుంచి వచ్చాక ఇంట్లో మా ప్రేమ గురించి చెప్పాలనుకున్నాము. అయితే నాలుగేళ్ల క్రితమే మేము మా ఇంట్లో చెప్పడం జరిగింది. మా ప్రేమ గురించి చెప్పగానే మా నాన్న వెంటనే అంగీకరించారు. అయితే మా ఇంట్లో మా నాన్నకు చెప్పడం కంటే ముందే నా ప్రేమ గురించి మీకు చెప్పాను" అంటూ కీర్తి సురేష్ తెలిపింది. దీన్ని బట్టి చూస్తే తన ప్రేమ విషయాన్ని చెప్పడంలో తన తండ్రి కంటే జగపతిబాబుకే ఎక్కువ ప్రయారిటీ ఇచ్చింది కీర్తి సురేష్ అనే కామెంట్లు వ్యక్తం అవుతున్నాయిఇదే ఇంటర్వ్యూలో జగపతిబాబుకి క్షమాపణలు కూడా చెప్పింది కీర్తి సురేష్. ఇండస్ట్రీలో చాలా తక్కువ మందికి మాత్రమే నా ప్రేమ గురించి తెలుసు. అలాంటి వారిలో మీరు కూడా ఒకరు అంటూ జగపతిబాబుతో చెప్పిన కీర్తి సురేష్ మాట్లాడుతూ.." పెళ్లి అయ్యేవరకు నా ప్రేమ గురించి ఎవరికీ చెప్పకూడదు అనుకున్నాను. అందుకే చాలా తక్కువ మందికి మాత్రమే చెప్పాను. ఇక నేను బాగా నమ్మిన వ్యక్తులలో మీరు కూడా ఒకరు కాబట్టే నా వ్యక్తిగత విషయాలను మీతో పంచుకున్నాను. కానీ పెళ్లికి పిలవలేకపోయాను.. నన్ను క్షమించండి" అంటూ కీర్తి సురేష్ తెలిపింది. ప్రస్తుతానికి కీర్తి సురేష్ చేసిన ఈ కామెంట్ లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.ఇకపోతే సినీ ఇండస్ట్రీలో సూపర్ స్టార్ రజినీకాంత్ అంటే తనకు చాలా ఇష్టం అని.. ఆయన సినిమాలు వస్తే కాలేజ్ డుమ్మా కొట్టి మరీ సినిమా చూడడానికి వెళ్ళిపోయేదాన్ని అంటూ చెప్పుకొచ్చింది.



## సెకండ్ హాఫ్ చాలా స్పెషల్..!

నందమూరి బాలకృష్ణ, బోయపాటి కాంబోలో ఇప్పటి వరకు వచ్చిన సింహా, లెజెండ్, అఖండ సినిమాలు బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో ప్రస్తుతం రూపొందుతున్న అఖండ 2 సినిమాపై అంచనాలు అంతకు మించి అన్నట్లుగా ఉన్నాయి. ముఖ్యంగా అఖండకు సీక్వెల్‌గా అఖండ 2 సినిమా రూపొందుతున్న నేపథ్యంలో నందమూరి అభిమానుల్లో మాత్రమే కాకుండా యావత్ తెలుగు ప్రేక్షకుల్లోనూ అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి. అఖండ 2 సినిమాకు సంబంధించిన షూటింగ్ కార్యక్రమాలు దాదాపు పూర్తి అయినట్లు తెలుస్తోంది. దర్శకుడు బోయపాటి శ్రీను ప్రస్తుతం తుది దశ పనుల్లో బిజీగా ఉన్నారని సమాచారం. అంతే కాకుండా అఖండ 2 సినిమా కోసం తమన్ చాలా ప్రత్యేకమైన మ్యూజిక్ ను రెడీ చేస్తున్నాడు. అఖండ రికార్డులు బ్రేక్ అయ్యేలా అఖండ 2 ఉండబోతుందనే విశ్వాసం వ్యక్తం అవుతోందిఅఖండ 2 సెకండ్ హాఫ్ సీన్‌తాజాగా ఇండస్ట్రీలో వినిపిస్తున్న టాక్ అనుసారం అఖండ 2 సినిమా సనాతన ధర్మంను గురించి వివరిస్తూనే, ఒక మంచి కమర్షియల్ మూవీగా నిలువనుంది అంటున్నారు. ముఖ్యంగా అఖండ 2 సినిమాలో వచ్చే సెకండ్ హాఫ్ సీన్స్ నెవ్వర్ బిఫోర్ అన్నట్లుగా ఉంటాయట. ఇండియన్ సిల్వర్ స్క్రీన్ పై ఇప్పటి వరకు అలాంటి సీన్స్ వచ్చి ఉండవు అని చిత్ర యూనిట్ సభ్యులు ఆఫ్ ది రికార్డ్ బల్ల గుద్ది మరీ చెబుతున్నారు. ఈ మధ్య కాలంలో ఒక సినిమాకు అది కూడా సీనియర్ హీరో సినిమాకు ఈ స్థాయిలో బజ్ క్రియేట్ కావడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. బాలకృష్ణ సాదారణంగానే ఇలాంటి సినిమాలకు ది బెస్ట్ ఇస్తాడు. అలాంటిది బోయపాటి సినిమా, అది కూడా యాక్షన్ ప్రధానంగా సాగే సినిమాకు ఆయన నుంచి సహకారం ఏ స్థాయిలో అంది ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అఖండ 2 కోసం ఆయన నూటికి నూరు ఇచ్చి ఉంటాడునందమూరి బాలకృష్ణ హీరోగా..అఖండ 2 సినిమా సెకండ్ హాఫ్ గురించి మొదటి నుంచి ఆసక్తికర చర్చ జరుగుతోంది. విజువల్ వండర్‌గా ఉండటం మాత్రమే కాకుండా సరికొత్త ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకు వెళ్లడం, ప్రతి ఒక్కరి హృదయాలను తాకే విధంగా సెకండ్ హాఫ్ సీన్స్‌ను దర్శకుడు బోయపాటి డిజైన్ చేశాడని, అందుకే నెవ్వర్ బిఫోర్ అంటూ యూనిట్ సభ్యులు చాలా బలంగా వాదిస్తున్నారు అని బాలకృష్ణ అభిమానులు అంటున్నారు. అఖండ 2 సినిమా కోసం తమన్ ఇచ్చే సంగీతం సైతం సినిమా స్థాయిని పెంచడం ఖాయం అని అంటున్నారు. బాలకృష్ణ సినిమా అంటే



### స్టైలిష్ అవుట్ ఫిట్ లో

## హుందాగా కనిపిస్తున్న సోనమ్ కపూర్!

తరచూ అందరిలో స్పెషల్ గా ఉండాలి అనుకునే సోనమ్ కపూర్ మరొక్కసారి తన స్టైల్ ఐకానిక్ ఎలాంటిదో కర్వాచౌత్ రోజు నిరూపించుకుంది..%బాలీవుడ్ నటి సోనమ్ కపూర్ తన స్టైలిష్ లుక్ తో మరోసారి నెట్టింట హాట్ టాపిక్ గా నిలిచింది. తరచూ అందరిలో స్పెషల్ గా ఉండాలి అనుకునే సోనమ్ కపూర్ మరొక్కసారి తన స్టైల్ ఐకానిక్ ఎలాంటిదో కర్వాచౌత్ రోజు నిరూపించుకుంది.. బాలీవుడ్ లో ఫ్యాషన్ ని ఎప్పటికప్పుడు ఫాలో అయ్యే నటిగా ఇండస్ట్రీలో రాణిస్తున్న ఈ ముద్దుగుమ్మ.. తాజాగా కర్వాచౌత్ రోజు ఒక స్టైలిష్ బనారసీ శారీలో మెరిసింది.. రెడ్ కలర్ బనారసీ శారీలో ఉన్న సోనమ్ కపూర్ అందాలు ఎంతోమందిని ఆశ్చర్యపరుస్తున్నాయి.. కర్వాచౌత్ రోజు క్లాసిక్, మోడ్రన్ రెండు కలగలిపి ఉన్న శారీని సోనమ్ కపూర్ ధరించిందికర్వాచౌత్ రోజు సోనమ్ కపూర్ బనారసీ చీరను ఎంచుకోవడంతో చాలామంది ఆమెకి సంస్కృతి సాంప్రదాయాలపై, ఇండియన్ వస్త్రాలపై ఎలాంటి గౌరవం ఉందో తెలుసుకోవచ్చు అంటూ మాట్లాడుకుంటున్నారు.. సోనమ్ కపూర్ కట్టుకున్న ఈ బనారసీ శారీలో జరీవర్క్ తో పాటు అనేక రంగులు కలగలిపి ఉండడంతో ఈ చీర అద్భుతంగా కనిపిస్తోంది. అలాగే కర్వాచౌత్ కి ఈ చీర మరింత ఆకర్షణీయంగా మారింది. అయితే సోనమ్ కపూర్ సాంప్రదాయమైనటువంటి బనారసీ శారీని ఎంచుకున్నప్పటికీ మాదిరిగా సోనమ్ కపూర్ చాలా హుందాగా కనిపిస్తోందని ఈ ఫోటోలు చూసిన చాలామంది ఆమె అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.అయితే సోనమ్ కపూర్ ధరించిన ఈ మోడ్రన్ బెనారసీ డ్రెస్ ను రియా కపూర్ తన దుస్తుల బ్రాండ్ నుంచి ప్రత్యేకంగా పంపించినట్లు సోనం కపూర్ వెల్లడించింది. ముఖ్యంగా ఫెస్టివల్ లో భాగంగా లాంచ్ చేసిన కొత్త డిజైనర్ దుస్తులను సోనమ్ కపూర్ కోసం రియా కపూర్ పంపించడంతో ఆ దుస్తులను ఈమె ధరించి.. ఆ ఫోటోలను ఇన్స్టాగ్రామ్ లో పంచుకుంటూ రియా కపూర్ కి ధన్యవాదాలు తెలియజేసిందిఈ స్టైలిష్ చీర మరింత ఆకర్షణీయంగా కనిపించడం కోసంతన చెవులకు చెవు పోగులు, చేతులకు చమ్కీ బ్యాంగిల్స్ తో స్టైల్ చేయడంతో ఇవి చీరకి మరింత అందాన్ని జత చేశాయి. స్టైలిష్ మేకప్ తో నేచురల్ గా కనిపించడంతో పాటు శారీ కి సెట్ అయ్యేలా హెయిర్ ను స్టైల్ కూడా చేసుకుంది.. అలా మొత్తంగా పండగ లుక్ ని ఫుల్ ఫిల్ చేసేసింది సోనమ్ కపూర్. ఆమె నిర్భయమైన ఫ్యాషన్ ఎంపికలు ఆమె ఆత్మ విశ్వాసాన్ని నిరూపిస్తాయిసోనమ్ కపూర్ సహజమైన గ్లామర్ కి ఇలాంటి మోడ్రన్ ఫ్యాషన్ ఎంపికలు ఆమెని ఇండస్ట్రీలో మరింత గొప్పగా నిలబెడతాయని,సాంప్రదాయ భారతీయ దుస్తులను మోడ్రన్ గా ఎలా ధరించవచ్చో సోనమ్ కపూర్ ఎప్పటికప్పుడు నిరూపిస్తుంది అంటూ చాలామంది నెటిజన్స్ సోనమ్ కపూర్ ని మెచ్చుకుంటున్నారు. అంతేకాదు సోనమ్ కపూర్ ఈ ఫోటోలను తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేయడంతో చాలామంది ఆమె లుక్ కి ఫిదా అయిపోయామని,అందర్నీ మత్తులో ముంచేశారు అంటూ కామెంట్లు పెడుతున్నారు.

Chief In Editor By KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA...D.NO. 1-96-3,LIG-239/5,SECTOR-5,MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. "RNI,Title-Code:-APTEL/25/A2169", PRINTED By CHAITANYAVARADHI PRINTERSD.NO. 3-9, BHARINIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL : kancharlamedi-apvtltd@gmail.com, CELL : 8374758811*